అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ తామరతుందునే వాడుడు
అమృతాంజన్ లిమిటెడ్ బొంబాయి మద్రాసు కలకత్తా

ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు అమృతాంజనము 60 సంవత్సరముల సేవచే పేరొందినది!
అమృతాంజన్ లిమిటెడ్ బొంబాయి మద్రాసు కలకత్తా

THE ANDHRA PATRIKA . MADRAS. సంపుటం 41. సంచిక 263 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 27-12-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఐక్యకాంగ్రెస్ సంఘటన పథకం

రైతుల పంటలకు గిట్టుబాటైన ధర, వ్యవసాయ పనులకు న్యాయమైన కూలి

పందికొండ, తుంగభద్ర మెరక కాల్వ, కుంశధార ప్రాజెక్టులపట్ల ప్రత్యేక శ్రద్ధ

కౌలుదార్ల, చేనేత పారిశ్రామికుల, హరిజనుల సంరక్షణ, సముద్ధరణ కార్యక్రమాలకు ప్రధానస్థానం

సమర్థమైన ప్రభుత్వ స్థాపనకు, అవినీతి నిర్మూలనకు, ఉద్యోగుల జీతాలు పెంచడానికి ప్రయత్నిస్తామని హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 26: వ్యవసాయ క్షేత్ర పరిమితులను నిర్ణయించడానికి తగినవిధంగా శాసనాలు చేయడము, అక్రమంగా భూమిలేని వ్యవసాయ కృషికులకు భూమి లభ్యమయ్యేటట్లు చూడటము, వంశపరంపరగా కౌలుగీటుకు బ్రతుకుతున్నవారికి సంప్రాప్తమయిన అనవసర కష్టాలను నివారించడానికి తగినచర్యలను అవలంబించడము, అదిగాగల అంశాలతో, పాద్దాలతో ఆంధ్ర ఐక్య కాంగ్రెస్ శ్రేణులవారు తమ ఎన్నికల ప్రణాళికను నేడు ప్రకటించారు.

కాంగ్రెస్, ప్రజాపార్టీ, కృషికలోక్ పార్టీ - ఈమూడు పక్షాలవారు ఈ ప్రణాళికను ఆమోదించారు. ఇందులో 25 అంశాలు వున్నాయి. ఇందులో వీరు ఇసాంగ్రామాలను రద్దుచేసి - చేసేందుకు ప్రయత్నిస్తామని, ఎస్టేటు పట్టంలో చేరని అన్ని ఈనాములను రద్దుచేస్తామని, ఈ విషయమై కోర్టువారు ఇచ్చిన తీర్పులవల్ల నష్టపడినవారికి పరిహారం చేకూరుస్తామనీ హామీ ఇచ్చారు.

ప్రస్తుతం అమలులోవున్న మద్యపాన నిషేధ విషయాన్ని పునః వ్యవస్థీకరించి, కల్లును పరిశ్రమలలోను, ఇంకా ప్రజా సమాజ భోగ్యవస్తు ఉత్పత్తిలోను వినియోగపరచి రాష్ట్రం అంతకూ మేలు కలిగేవిధంగాను, కల్లుగీతవాళ్లల్లో నిరుద్యోగం నివారితం అయ్యేట్లు చూడగలమని ఈమూడు పక్షాలవారున్నూ ఇందులో ఓటర్లకు ఒక వాగ్దానాన్ని పెట్టారు.

ఈ కార్యక్రమం ప్రణాళికను ఈ పార్టీలవారున్నూ బాగుకోరుతూ తమ పార్టీలతో చర్చించి నిర్ణయించారు.

ఇందులో వీరు పేర్కొన్న భూమి సంస్కరణలు ఈ విధంగా వున్నాయి. కౌలుదార్ల హక్కుల సంరక్షణకు చర్యలు అవలంబించడం; రద్దు చెందిన జమీందారీలకు కౌలుదార్లను తొలగించకుండా చట్టాలను లేకుండా చేయడం; కేంద్ర ప్రభుత్వంతో ఆలోచించి, రైతులకు సరియైన ధరలు గిట్టుబాటయ్యేటట్లు చూడటం; కూలీలకు నివాసగృహాలను నిర్మించడం; డబ్బు అప్పుల అమ్మకం నిమిత్తం తగిన విసులు కట్టడాలను నడుపుకోవడం.

ఈ కార్యక్రమంలో మద్యనిషేధం ముఖ్యస్థానంగా అభివర్ణితమైంది. గతంలో దీన్ని అమలుపర్చడంలో జరిగిన లోపాలను సమీక్షించి దీన్ని మరింత సమర్థవంతంగా అమలుపరిచేటట్లు చేయగలసివున్నదని, ఈ మద్యనిషేధంలో ఇంతవరకు తలెత్తిన దుష్టమైన పద్ధతులను, విపరీతాలను తొలగించవలసివున్నదని ఇందులో వీరు స్పష్టంగా పేర్కొన్నారు.

కుటీర పరిశ్రమల అభివృద్ధికిగూడా ఇందులో కొన్నిఅంశాలు చేర్చబడినాయి. ఈ పరిశ్రమలకు ప్రోత్సాహం నిరుద్యోగ నివారణకు పూనుకోవాలి. ఈ పరిశ్రమలకు అవసరమైన కడిపదార్థాలు సులభం అయ్యేటట్లు చూడాలి. చేనేత పరిశ్రమకు కొంతి [illegible] ధోవతులు ఉత్పత్తిని, చీరల [illegible] పూయించాలి. చేనేత [illegible] పరించాలి. ఇట్టి [illegible] న్నాయి.

[illegible]రు ఉచితము, ప్రాథమిక విద్యా [illegible] గలమని వాగ్దానం [illegible]జనులలో అవిద్య [illegible], టెక్నిక్ విద్యాపద్ధతి [illegible]లో కి తెస్తామని, [illegible]న్నత పాఠశాలలను [illegible]పాధ్యాయుల సామా[illegible]వసితిని ఉద్ధరిస్తామని [illegible]నారు.

[illegible]కలో గ్రామప్రయోజనా[illegible]ంగా ఇవ్వబడుతుంది. ఇటీవల కొర[illegible] పద్ధతులమీద గృహనిర్మాణములు కల్పించడం, పంచాయితీలు, సహకారసంఘాలు అదిగాగల స్వయంపాలిత వ్యవస్థల కార్యకలాపాలను క్రమబద్ధం చేయడం ద్వారా గ్రామాల్లో రాజకీయ కక్షలను, పార్టీ కక్షలను నివారించి, ఈ సంస్థల శక్తి సామర్థ్యాలను పెంపొందించడం, అదిగాగల అంశాలు ఈ కార్యక్రమంలో పొందుపరుపబడినాయి.

పందికొండ, తుంగభద్ర మెరక కాలువ, పంశధారా ప్రాజెక్టుల నిర్మాణంకోసం తగినవర్యలు అవలంబింపబడగలవని, వీటి నిర్మాణం నిమిత్తము ప్రజలు తగిన త్యాగాలు చేసేటట్లుగా వారిని ప్రోత్సహించగలమని, ఈనిర్మాణాలను త్వరితగతి నిర్వహించేటట్లు కేంద్రాన్ని ఒత్తిడి చేయగలమనిగూడా ఈమూడుపార్టీలు ఇందులో ప్రజలకు మాటఇచ్చారు.

ఇదిపోగా, ఇందులో హరిజనుల అభ్యున్నతి చెందకపడిన జాతులవారి ఉద్ధరణ, అవినీతినిర్మూలనము, ఉద్యోగావకాశాల స్థిరీకరణము, రోడ్డు మోటారు రవాణాను క్రమబద్ధం చేయడం అదిగాగల అంశాలుగూడా ప్రస్థావితాలై వున్నాయి.

భూమి సంస్కరణలు

ఈకార్యక్రమంలో భూమి సంస్కరణలను గురించి ఈవిధంగా వుంది.

(1) (ఎ) ఎస్టేట్ల రద్దు చట్టంలో కొన్ని ఈసాంగ్రామాలను చేర్చలేదు. ఇప్పుడు వాటిని ఈచట్టంక్రింద పరిధిలోకి తెచ్చేటట్లు చూస్తాం. అతిపూర్వం ఈ చట్టాన్ని గూర్చి ఇచ్చిన తీర్పులవల్ల నష్టపోవలసినవారికి న్యాయం జరిగేట్లు చూస్తాం. (బి) కౌలుదార్ల స్థితిగతులు బాగుపడేందుకు తగిన ప్రయత్నం చేస్తాం. వారి హక్కులను రక్షిస్తాం. కౌలు కౌలాన్ని 5-10 సంవత్సరాలుగా నిర్ణయించి వీరికి స్థాయి నిర్వహించేటట్లు చూస్తాం. కౌలుకు నిర్ణయించడంలో అందులోవున్న అన్ని రకాల భేదాలను పరిశీలించి, ఖర్చులు గిట్టేటట్లు చూస్తాం. (సి) పట్టాదార్ల భూములకు పరమ ప్రమాణాలను నిర్ణయించి, భూములు లేని వ్యవసాయ కూలీలకు ఆమోదించిన భూమి పంచి [illegible]

ఇచ్చేందుకు వీలుగా శాసన వ్యవహారాన్ని జరిపిస్తాం.

పంటలకు సరియైన ధర

(2) వ్యవసాయోత్పత్తిదార్లయిన, కార్మికులయిన హక్కులను పరిరక్షించడానికి (ఎ) రైతులుపండించేధాన్యాలకు సరయైన ధరలు లభ్యం అయ్యేటట్లు, అవి ఒడుదుడుకులకులోనూ గాకుండా వుండేటట్లు చూడడం నిమిత్తం కేంద్ర ప్రభుత్వంతో ఆలోచించి అవసరమైన చర్యలను తీసుకుంటాం; వ్యవసాయపు కూలీలకు కనీసపు కూలీ కనీసపు వేతనాలను, ధాన్యాధరలతో దీటుగా వుండేటట్లుగా నిర్ణయిస్తాం. ప్రభుత్వం అండతో, అని చెలుబడి అయ్యేటట్లు చూస్తాం. (బి) డబ్బుపంటలకు మార్కెట్లు లభ్యమయ్యేట్లు, నిల్వపంటను దాచుకునేందుకు సహకార పద్ధతులమీదనున్నూ, ప్రభుత్వం వారి గుజారుగానున్నూ చలవగిడ్డంగులు నిర్మించబడేటట్లు, పనికిమాలిన పోటీలు తగ్గిపోయేటట్లు చూస్తాం. (సి) పరదలు, కరువులు మొదలైన ఈతి బాధలు ప్రజలకు, రైతులకు పొరయకుండా దగిన పద్ధతులను అనుసరించిన్నీ భీమానిధులను నెలకొల్పిన్నీ, రక్షిస్తాం. ఆదిలో ఈ భీమానిధిని నెలకొల్పి, అనంతరం దీన్ని పరద, కరువు భీమాస్కీముగా అమలు జరుపుతాం.

(3) మద్యనిషేధం - జాతీయంగా మద్యనిషేధం సమగ్రవిధానంగా అనే పేము

(4 వ పేజీ చూడండి)

'ప్రస్తుతానికి సమితిలో కాశ్మీర్ ప్రస్తావనరాదు'

నెహ్రూతో చర్చల ఫలితం చూచి కార్యక్రమం నిర్ణయిస్తామని పాక్ ప్రధాని ప్రకటన

కలకత్తా, డిసెంబరు 26: నెహ్రూ, మహమ్మదలీల సమావేశంలో చర్చింపబడనున్న విషయం కాశ్మీరు సమస్య ఒక్కటేనట. ఈ విషయాన్ని పాకిస్థాన్ ప్రధానమంత్రి మహమ్మదలీ ఇజాజ్ వెల్లడిస్తూ ప్రధాని నెహ్రూతో తాను జరుపనున్న చర్చల ఫలితం ఏమిటో తేలే పర్యంతం కాశ్మీరు గురించి సమితి భద్రతామండలిలో ప్రస్తావించే ప్రయత్నం విరమించదలచామని తెలియచేశారు.

ఈ సమావేశం వీలైనంత త్వరలో ఏర్పాటు చేయవలసిందని కోరుతూ తాను ప్రాసినలేఖ నిన్న కలకత్తాలో ప్రధాని నెహ్రూకు అందచేయ బడినదని కూడా మహమ్మదలీ చెప్పారు.

ప్రధాని మహమ్మదలీ నిన్న రాత్రి కరాచీనుండి జకార్తాకు విమానంలో బయలుదేరారు. ఈ ఉదయం ఇక్కడి, ఆయన కొంతసేపు ఆగారు. విమానం ఇంజను చెడిపోయినందువల్ల, ఆ కాస్సేపటిలోనూ మహమ్మదలీ కలకత్తా నగరంలోకి వెళ్లి తమ బంధుమిత్రులను చూచి వచ్చారు.

యు. పి. ఐ. విలేఖరితో జరిపిన గోష్ఠిలో కాశ్మీరువిషయం ప్రస్తావనకు రాగా, కాశ్మీరు సమస్య పరిష్కృతమైతే ఇక్కడిదేశాల సంబంధ బాంధవ్యాలూ మరింత సన్నిహితం కావడానికి గొప్పదోహదం జరుగగలదనీ ఇరుదేశాల ప్రజలకు అది అత్యంతానందం కలుగచేస్తుందనీ మహమ్మదలీ అన్నారు.

కాశ్మీరు సమస్య పరిష్కారానికి అవసరమైనంతవరకూ తాను పండితె నెహ్రూతో జాతిపంథాలో ప్రయత్నించేస్తానని వెంటనే నెహ్రూతానికి ఇరుపక్షాలు పరస్పరం సహకరించుకుంటే ఈ ముఖాముఖి చర్చలద్వారానే సమస్య పరిష్కరించబడగలదనీ మహమ్మదలీ అన్నారు.

ఇతర సమస్యలు

కాందిశీకుల ఆస్తి, సరిహద్దుల నిర్ణయం మొదలైన ఇతర సమస్యలను పరిశీలించడానికి ఇరుదేశాలకూ ప్రాతినిధ్యం ఉండే ఒక సారధ్యసంఘం నెలకొల్పి ప్రయత్నాలు చేసుకోవాలని తాను ప్రధాని నెహ్రూకు ప్రాసిన లేఖలో సూచించినట్లు ఆయన చెప్పారు.

ఇరుదేశాల మధ్య రాకపోకల సౌకర్యాల పునరుద్ధరణ విషయం తాత్కాలికంగా ఆలోచించవచ్చునని ఆయన అన్నారు.

మంత్రివర్గ విస్తరణ

పాకిస్థాన్ మంత్రివర్గం గురించిన ప్రశ్నకు జవాబిస్తూ ఈ మంత్రివర్గం వివిధ పార్టీల మిశ్రమ మండలి కాదనీ ఇది జాతీయ ప్రభుత్వమనీ మహమ్మదలీ అన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో మరికొందరిని కూడా చేర్చుకోవడం జరుగవచ్చునని ఆయన సూచించారు. మనిలా సంధిని త్వరలోనే తన మంత్రివర్గానికి సమర్పించగలమని ఈ సందర్భంలో ఆయన చెప్పారు.

ఆఫ్రికా ఆసియా సభ

ఆఫ్రికా ఆసియారాజ్యాల సభకు జపాన్ దేశాలను ఆహ్వానించే విషయమై తమ అభిప్రాయాలు వ్యక్తపరుస్తూ, జపాన్ విషయంలో అభ్యంతరాలు ఏవీ వుండవుకాని, చైనాను ఈ సభకు పిచ్చే అన్నిదేశాలూ గురించి సందువల్ల చైనాను ఆహ్వానించడంలో ఇబ్బంది ఉండవచ్చునని మహమ్మదలీ అన్నారు.

పరోలానాబషానీ

మాలాబారిబషానీని కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకుంటారా అన్న ప్రశ్నకు "మాకందరికీ మతులు పోయాయనుకోకండి. మేము బాధ్యత విస్మరించి వ్యవహరించటం లేదు" అని మహమ్మదలీ జవాబిచ్చారు.

పశ్చిమ పాకిస్థాన్

పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ కార్యక్రమం పూర్తికావడానికి మరి మూడు మాసాలు పట్టగలదన్నారు. తూర్పు బెంగాల్ లో పరిస్థితులు చక్కబడగానే ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడగలదనీ ఇప్పటి పరిస్థితులు ఇంకా బాగా దారిన పడలేదనీ ఆయన అన్నారు.

నెహ్రూ - అలీ సమావేశం తేదీ జకార్తాలో నిర్ణయం కావచ్చునట

కలకత్తా, డిసెంబరు 26: "పండిత్ నెహ్రూతో, తాను సమావేశం కావలసిన తేదీ ఇంకా నిర్ణయం కాలేదనీ, వీలైనంత త్వరలో, ఇద్దరికీ వీలుగాఉండే తేదీ నిర్ణయించవలసిందని నెహ్రూనే తాముకోరారనీ, బహుశా రేపు జకార్తాలో కలుసుకున్న పుడు తేదీ నిర్ణయించబడవచ్చునని ప్రధాని మహమ్మదలీ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు. (యు. పి. ఐ)

కాకతాలీయ సమావేశం

కలకత్తా, డిశం 24: ఇండియా, పాకిస్తాన్ల ప్రధానమంత్రులు శ్రీ నెహ్రూ మహమ్మదాలీలు, విచిత్రంగా కలకత్తాలో డెండం విమానాశ్రయంలో కలుసుకున్నారు నేటి ఉదయం 7.40 లకు ఈ సమావేశం తటస్థపడింది.

పాక్ ప్రధాని అలీ అతని భార్యా, జకార్తాకుపోతూ ఇక్కడ ఆగారు వారి విమానం పాడైపోయింది. దాన్ని బాగు చేస్తూవుండగా వారివిమానాశ్రయంలో ఆగారు. ఇంతలో జకార్తాకు పోయేందుకు శ్రీ నెహ్రూ, శ్రీ కృష్ణమేనన్, డా॥ సయ్యద్ మహమ్మద్ లతో విమానం

(4 వ పేజీ చూడండి)

"ఐక్యసంఘటన అవతరణ కమ్యూనిస్టుపార్టీ అంతానికి నాంది"

ఎన్నికలలో బ్రహ్మాండమైన మెజారిటీ వస్తుందని శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 26: "కాంగ్రెసు, కృషికలోక్, ప్రజాపార్టీల మధ్య మైత్రి యేర్పడినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను ఇది కమ్యూనిస్టుపార్టీ అంతానికి నాంది ప్రాయం. ఐక్యకాంగ్రెసు ఐక్యానికి, కొత్త శాసనసభలో బ్రహ్మాండమైన మెజారిటీ వస్తుందని, శాసనమ్మకం" అని శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, యీరా ఉదయం ఢిల్లీనుంచి తిరిగి రాగానే మా విలేఖరితో చెప్పారు.

మిగతా 60 మంది అభ్యర్థుల పేర్లుగూడా ఒకటి రెండు రోజుల్లో వెల్లడి అవుతాయని ఆయన చెప్పారు.

ఎన్నికలప్రణాళిక విషయం ప్రస్తావించగా, బహుశః నిన్న ప్రణాళిక ప్రకటింపబడే ఉంటుంది. అప్రణాళికలో ప్రభుత్వాన్నెదుర్కొంటున్న సమస్యలన్నీ ఉన్నవి. ఏమైనా విపార్టీకి ఆపార్టీకి ఎన్నికలప్రణాళికలు ఉన్నవి. అయితే ఉమ్మడి ప్రణాళికలో శాసనసభలోని కార్యక్రమం చేర్చబడింది" అని ఆయన చెప్పుకొచ్చారు.

ప్రస్తుతం, ఐక్యకాంగ్రెసు శాసనసభాపార్టీ అని వ్యవహరిస్తున్నా చివరికి, అన్నిపక్షాల సద్భావంతో 'ఐక్య' అనే పదంపోయి, యీవివిధ పక్షాలు ఒకనాయకుడి అధ్యక్షతన, ఒకకార్యక్రమంతో, ఒకపార్టీగా వ్యవహరించగలవని భావిస్తాం" అని సంజీవరెడ్డి గారు అన్నారు.

ప్రస్తుతం, ఐక్యకాంగ్రెసు శాసనసభాపార్టీ అని వ్యవహరిస్తున్నా చివరికి, అన్నిపక్షాల సద్భావంతో 'ఐక్య' అనే పదంపోయి, యీవివిధ పక్షాలు ఒకనాయకుడి అధ్యక్షతన, ఒకకార్యక్రమంతో, ఒకపార్టీగా వ్యవహరించగలవని భావిస్తాం" అని సంజీవరెడ్డి గారు అన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయకార్యవర్గ తీర్మానంగురించి అడుగగా, నేను చెప్పేదేమీలేదని అన్నారు. అయినా అదివరకు కృషికార్లోక్ పార్టీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయడంతో, అంతా అయిపోయినట్లే.

ఐక్యసంఘటన విషయం గురించి మాటాడుతూ "అంతా పూరిఅయింది. మిగతా అభ్యర్థులపేర్లు ఒకటి రెండు రోజుల్లో ప్రకటింపబడతవి. ఆయా నియోజకవర్గాలలోని కాంగ్రెసు సంఘాలు, కాంగ్రెసు కార్యకర్తలు, కాంగ్రెసుతో చేరిన మిగతా పార్టీల కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు" అని రెడ్డి గారు చెప్పారు.

ఆంధ్రప్రజాకాంగ్రెసు అధ్యక్షుడు పదవి ఎన్నిక గురించి సంజీవరెడ్డిగారిని అడుగగా ఎన్నిక ఏకగ్రీవంగానే జరుగుతుందని చెప్పారు.

అభ్యర్థులపేర్లు ప్రకటింపబడిన వెంటనే కాంగ్రెసువారు, ఎన్నికల ప్రచార రంగంలోకి దిగారు.

శ్రీ సంజీవరెడ్డిగారు, శ్రీ డి. సంజీవయ్యగారితో కలిసి ఎన్నికల ప్రచారానికి బండికొట్టారు వెళ్లారు. ఆనియోజకవర్గంలో ఐక్యప్రజాసంఘటన అభ్యర్థులుగా, శ్రీ అయ్యపరెడ్డి, శ్రీ లింగంగారలు పోటీ చేస్తున్నారు.

సిక్కులకు వేరే విశ్వవిద్యాలయం

విద్యా మహాసభలో కోరిక

బొంబాయి, డిశంబరు 25: సిక్కులకు వేరే ఒక విశ్వవిద్యాలయం కావాలన్న కోరికను అఖిల భారత సిక్కు విద్యా మహాసభ విషయ నిర్ణయసంఘం చేసిన పునరుద్ధాటించింది.

ఈ మహాసభ 3రి వ సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. మొన్న మొన్న టివరకూ ప్రాంతాలలో భారతీయులకు పౌరసత్వం విషయమైన కష్టనష్టాలను తెలియచేయాలని ఇక్కడి భారతీయులు తమ బాధలను కోరారు. ఇక్కడ చైనావారుకూడా ఆయనను కలుసుకొని, తమ పౌరసత్వం విషయమై నవచైనా ప్రభుత్వం ఉద్దేశిస్తే మేమిటో స్వయంగా తెలుసుకోవాలని తలుస్తున్నారు.

గఫార్‌ఖాన్‌పై నిర్బంధాలు రద్దు

పాకిస్తాన్ ప్రధాన మంత్రి ప్రకటన

కలకత్తా, డిశంబరు 26: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌మీద విధింపబడివున్న అన్ని నిర్బంధాలన్నీ త్వరలోనే పాకిస్తాన్ ప్రభుత్వం ఉపసంహరించ ఆలోచిస్తున్నది. ఈ నిర్బంధాలు త్వరలోనే తొలగిపోతాయి. ఈ విషయాన్ని పాక్ ప్రధాని మహమ్మదాలీ నేడిచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

ఇండోనీషియాకు ప్రధాన మంత్రి ప్రయాణం

కలకత్తాలో పండిట్ నెహ్రూ కార్యక్రమం

కలకత్తా, డిసెంబరు 26: ప్రధానమంత్రి నెహ్రూ ఈ ఉదయం బాంకాక్ బయలుదేరి వెళ్లారు. అక్కణ్ణించి జకార్తా వెడతారు.

ప్రధాని, కృష్ణమేనన్, షయ్యద్ మహమ్మద్ ప్రయాణిస్తున్న విమానం సరిగా 8 గంటలకు బయలుదేరింది. గవర్నరు హౌచ్. సి. ముఖర్జీ ప్రభృతులు వారికి వీడ్కోలు ఇచ్చారు.

నెహ్రూ నిన్న నిక్కడి జీటా ఫుడ్‌లో నిరాశ్రయుల శిక్షణకేంద్రం విక్షించారు. అక్కడి వివిధ చేపట్టులలో శిక్షణ పొందుతున్న 262 మంది యువకుల సుదేహించి మీకు హిందీ వచ్చా, రాకపోతే వెంటనే నేర్చుకోండి అని హితవుచెప్పారు. పనులు బాగా నేర్చుకొని నిపుణత గడించాలన్నారు.

అక్కణ్ణించి బారక్‌పూర్ లో పూర్వం గుర్రపుపందేలు జరుగుతూండిన హోటళ్లిల్లు చూచారు. అక్కడ రక్షణశాఖ కార్యాలయాలూ, కలకత్తా విశ్వవిద్యాలయ కార్యాలయాలూ కట్టబోతున్నారు.

అక్కడినుంచి తిరిగి వచ్చేటప్పుడు ఇండియన్ కాటన్‌సీడ్ ఇన్‌స్టిట్యూట్ వీక్షించారు. ఆ సంస్థడైరెక్టరు డాక్టర్ పి. సి. మహలనూబిస్‌తోనూ, ప్రభుత్వాహ్వానంపైవచ్చి పనిచేసున్న విదేశ శాస్త్రజ్ఞులతోనూ ఒక గంటసేపు దేశాభివృద్ధి పథకాలకూ, ఇక్కడ జరిగే కృషికీ సంబంధించిన సంగతులుమాట్లాడారు. అక్కడి తోటలో మామిడి చెట్టుక్కింద కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు.

సాయంత్రం మళ్ళీ, మళ్ళీగానున్న ముఖ్యమంత్రి బి. సి. రాయ్ ఇంటికి వెళ్ళి ఆయనను చూశారు.

సింగపూర్ లోని భారతీయుల ప్రయత్నం

సింగపూర్, డిసెంబరు 25: నెహ్రూ జకార్తా ప్రయాణంలో ఇక్కడి విమానాశ్రయంలో ఆగినప్పుడు ఆయనను కలుసుకొని మలయాలోని భారతీయులకు పౌరసత్వం విషయమైన కష్టనష్టాలను తెలియచేయాలని ఇక్కడి భారతీయులు తమ బాధలను కోరారు. ఇక్కడ చైనావారుకూడా ఆయనను కలుసుకొని, తమ పౌరసత్వం విషయమై నవచైనా ప్రభుత్వ ఉద్దేశేమిటో స్వయంగా తెలుసుకోవాలని తలుస్తున్నారు.

ఫ్రాన్సుపై బ్రిటన్ అమెరికాల ఒత్తిడి

సోవియట్‌వర్గాల వ్యాఖ్య

లండన్, డిసెంబరు 26: పారిస్ ఒప్పందాల విషయమై ఫ్రాన్సుమీద బ్రిటన్ అమెరికాలు తెస్తున్న ఒత్తిడి అసహ్యంగా వున్నట్లు సోవియట్ ప్రభుత్వ వర్గాలవారు భావిస్తున్నట్లు టాస్ వార్తాసంస్థ వార్తలను నేడు మాస్కో రేడియో ప్రసారం చేసింది.

డిశంబరు 24 వ తేదీనాడు ఫ్రాన్సు పశ్చిమజర్మనీ పునరాయుధీకరణం విషయమైఒక్కప్పందాన్ని ఆమోదించే అధికారాన్ని దేశాధ్యక్షులకి దత్తం చెయ్యడానికి నిరాకరించింది. ఆ అవసరంనుంచి అమెరికా బ్రిటన్‌ల ఈ ఒత్తిడి ఫ్రాన్సుమీద ఎక్కువైంది. ఫ్రెంచి పార్లమెంటు నిర్ణయాన్ని మార్చివేసాయంటూ ఐజన్‌హోవర్, ఈడెన్‌లు ప్రకటనలు చేశారు. ఫ్రాన్సుతో నిమిత్తం లేకుండానే జర్మన్ సైన్యాన్ని నిర్మిస్తామంటున్నారు. ఈ అన్నింటివల్ల ఐరోపా రక్షణకు ఫ్రాన్సు, రష్యాలమధ్య సహకారం అత్యావసరం అని తేలుతోంది అని అవార్తలో వుంది.

చైనా రాజకీయ సంస్థ

తంపుల మహాసభ

హాంకాంగ్, డిశంబరు 25: నవచైనా రాజకీయ సంప్రతింపుల మహాసభ జిక్రియ సంఘానికి చైనా అధ్యక్షుడు మావో సేటుంగ్ గౌరవాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పెకింగ్‌లో ఐదురోజుల పాటు జరిగి నేడు సమాప్తమైన ఈసభ వివరాలను పెకింగ్ రేడియో ప్రకటించింది. ప్రధాని చౌఎన్‌లే అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారనీ, జిచెజ్ వాయకుడు సంచెన్‌లూను ఒక ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారనీకూడా పెకింగ్ రేడియో తెలియచేసింది. ఈఎన్నికలో ఏకగ్రీవ రహస్యంగా జరిగింది.

(రాయిటర్)

కాశ్మీర్ సదరీ రియాసత్

మధుర, డిసెంబరు 26: కాశ్మీర్ సదరీ రియాసత్ యువరాజా కరణ్ సింగ్ సతీ సమేతంగా జనవరి 18 వ ఇక్కడికి రానున్నారు. రెండురోజులుండి తిరువనంతపురం వెళతారు.

ఆంధ్రపత్రిక

చందా వివరములు

దినపత్రిక

(ఆదివారపు సంచికతో సహా)

	రు. అ. పై.
సంవత్సర చందా ...	26- 0-0
అర్ధసంవత్సర చందా ...	13- 8-0
మూడుమాసములచందా...	6-12-0
నెలచందా ...	2- 4-0

విడిప్రతి ఆదివారం 2 అణాలు, ఇతర దినములు 1 అణా.

సచిత్ర వారపత్రిక

సంవత్సర చందా ...	12-0-0
అర్ధ సంవత్సర చందా ...	6-8-0

విడిప్రతి 4 అణాలు.

భారతి (సచిత్ర మాసపత్రిక)

సంవత్సర చందా ...	12-0-0
అర్ధ సంవత్సర చందా ...	6-0-0
విడిప్రతి ...	1-0-0

ప్రకటన

కృష్ణాజిల్లా కూచిపూడిలో శ్రీయేలేశ్వరుల సూర్యప్రకాశకర్మగారు 26-12-1954 నుండి మా ప్రచురణలకు 'ఆంధ్రపత్రిక' దినపత్రిక, సచిత్ర వారపత్రిక, 'భారతి' లను విక్రయించుటకు మా అధికారమునొందిన స్టాల్ కండక్టరుగ లేరు. ఈ తేది నుండి మేము వేరు ఏర్పాటు చేయువరకును మా పత్రికలను తెప్పించుకొనగోరువారు మాకు గాని విజయవాడలోని మా బ్రాంచి ఆఫీసుకు గాని వ్రాయగోరెదము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

సవరణ

తి 21-12-54 వ తేదీగల ఆంధ్రపత్రిక 7 వ పేజీలోని 4 వ కాలంలో ప్రకటింపబడిన మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గమునకు సంబంధించిన నోటీసులో 8 వ పారాలో 4-1-55 బదులు 8-1-55 అని చదువవలెను.

ప్రకటన

1955 జనవరి 8-వ తేదీ నుండి 1955 జనవరి 11-వ తేదీవరకు విశాఖపట్టణములో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో సముద్రమ పైపు పిరంగుల ప్రయోగం అభ్యాసం చేయుటానికి ఆంధ్ర ప్రభుత్వం అనుమతించింది.

మె డ్యూ లు

1. సముద్రం పైపు పిరంగి కాల్పుల అభ్యాసం అనుమతింపబడిన సముద్ర ప్రాంతపు, సమీపతీరపుభాగం.

(అ) భూమి ప్రాంతం.

మహారాణిపేట (విశాఖపట్నం-2) వద్ద కోస్టా బ్యాటరీ హద్దుల్లోని యూపర్ మూవ్రదేశమూ.

(ఆ) సముద్ర ప్రాంతం.

దక్షిణ

దీర్ఘాంశరేఖ 83° 18' 24''; అక్షరేఖ 17° 42' 08'' దక్షిణముఖంగా ఒకపాయింటుకు దీర్ఘాంశరేఖ 83° 18' 07''; అక్షరేఖ 17° 27' 54'' వద్ద విశాఖపట్నం బాటరీ నుంచి గీయబడిన సరళరేఖచే అవరింపబడినట్టిది.

తూర్పున

దీర్ఘాంశరేఖ 83° 18' 07'' అక్షరేఖ 17° 27' 54'' తూర్పుముఖంగా ఒకపాయింటుకు దీర్ఘాంశరేఖ 83° 30' 18''; అక్షరేఖ 17° 34' 04'', నుంచి గీయబడిన సరళరేఖచే అవరింపబడినట్టిది.

ఉత్తరాన

దీర్ఘాంశరేఖ 83° 30' 18'', అక్షరేఖ 17°34'04'' ఉత్తరముఖంగా ఒక పాయింటుకు దీర్ఘాంశరేఖ 83°32'04'',అక్షరేఖ17°27'54'' నుంచి గీయబడిన సరళరేఖచే అవరింపబడినట్టిది.

పశ్చిమాన

విశాఖపట్నం బాటరీలోని వడమట ఎరిమితిచే అవరింపబడినట్టిది.

23-12-54.

చిట్ కండిరు నోటీసు

కర్నూలు "బి" క్యాంపువద్ద గవర్నమెంటు నౌకర్లకు క్రింద వివరించిన పనూలలో నివాస గృహములు కట్టుటకు ఎగిక్యూటివు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., స్పెషల్ డివిజన్ నెం. 2, కర్నూలువారు, కర్నూలు పందలితము ఆఫీసువందు సీలువేసిన కెండర్లను 1954 డిసెంబరు 30-వ తేది సాయంత్రం 4 గంటలవరకు దాఖలుచేసికొందురు.

పని పేరు.	పనిలిలువ సమారుగా లక్షలలో	బయానా మొత్తము
1. "బి" క్యాంపులో 32 "బి" టైపు బిన్నీ 6 "బి" టైపు బిన్నీ యిండ్లు కట్టుటకు.	2.33	5,800/-
2. "బి" క్యాంపులో 28 "బి" టైపు బిన్నీ 12 "ఎ" టైపు బిన్నీ యిండ్లు కట్టుటకు.	2.10	5,300/-

21-12-1954 తేదీనుండి పైపనులకు సంబంధించిన కెండరు షెడ్యూలు వగైరా డాక్యుమెంట్లు గల పెట్టె ఒక్కొక్క పనికి పెట్టు ఒకటికి రు. 12-8-0 లు (అమ్మకపు పన్నుతోసహా చేరి) చంతున చెల్లించి ఎగిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డివిజన్ నెం.2. కర్నూలు ఆఫీసునుండి ఆఫీసు పనిచేయుచోటలలో పొందవచ్చును. ఈసొమ్ము తిరుగురాదు.

3. ఒక్కొక్క పనికి వేరు వేరుగా కెండర్లు వేయవలెను.

4. కంట్రాక్టు ఫారము లంప్‌సమ్ పి. డబ్ల్యు. డి. వి.

5. స్థలము స్వాధీనపర్చిన తేదీ నొందలు 3 మాసముల లోగా పూర్తి చేయవలెను.

6. పైవివిధనమూనాల ఇండ్లకు తయారుచేయబడిన ప్రణాళికలు లభించుతాత్కాలికములైనవి. పని ప్రారంభించుటకు ముందుగా నేవాస్థానమంటువారిచే యిండ్లి ప్లానులలో చేయబడు మార్పులకు బద్ధులై యుండవలెను.

టి. సి. కృష్ణారావు,

ఎక్జిక్యూటివ్ ఇంజనీరు స్పెషల్ 2. కర్నూలు.

వైద్యవిద్యాన్ పరీక్షలు

విజయవాడ, డిశెంబరు 21: వైద్యవిద్యాన్ పరీక్షలు 1955 మార్చి 16 నుంచి 21 వ తేదీ వరకూ పాలకొండ, బొబ్బిలి, జలమూరు, విజయవాడ, జగ్గయ్యపేట, కొవ్వూరు, ఒంగోలు, నెల్లూరు, అత్మకూరు, గుంతకల్లు, పండ్యాల, కర్నూలు, హైదరాబాదు, వరంగల్లు, కంభం మెట్టు కేంద్రములలో జరుగుతవి. పరీక్ష నిమిత్తం దరఖాస్తులు ఫిబ్రవరి 15 వ తేదీలోగా ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ పరీక్షశాఖ కార్యదర్శికి పంపించాలి. వివరాలు తమకు వ్రాసి తెలుసుకోవాలని సదరు పరిషత్ పరీక్షశాఖ కార్యదర్శి కం. విన్నువర్దన రావుగారు వ్రాస్తున్నారు.

కడప కౌన్సిల్ పాలన

యువజన లీగు విజ్ఞప్తి

కడప, డిసెంబరు 22: కడప పురపాలకసంఘ పరిపాలనను సరిదిద్దే ప్రయత్నంలో తమకు పౌరులు సహకారం ఇవ్వాలని కడప యువజన లీగు వక్తలు విజ్ఞప్తిచేశారు. కడప యువజన లీగు ఆధ్వర్యంలో నిన్న పోస్టాఫీసు సైదాహెబ్ వీధిలో ఎస్. మస్తాన్ అలీ సాహెబ్ గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

పురపాలక సంఘంలోని లోపాలను పెక్కుమంది వక్తలు ఎత్తిచూపుతూ, తమ సంస్థకు ఏ రాజకీయ పక్షంతో సంబంధం లేదనీ, సేవచేయటమే ఉద్దేశంతో ఏర్పడిందనీ వివరించారు.

వి. ఆర్. ఎస్. కుమార్ గారు ప్రసంగిస్తూ కౌన్సిలర్లు రేటుపేయర్ల క్షేమం దృష్ట్యా వ్యవహరించటానికి సంసిద్ధం కాని పక్షంలో, తామే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా చేయటానికి పూనుకోవటం జరుగగలదన్నారు.

నిరంజన్ గారు కౌన్సిల్ వారు విధులను దుర్వినియోగపరుస్తున్నారని ఆరోపించారు. పరిగా అజాయాన్ని వినియోగించేపక్షంలో, కొత్తవన్నుల అవసరం ఉండదన్నారు.

బాలయ్యగారు ప్రజలు ప్రజాస్వామ్యాన్ని చూడగోరినవారినే కౌన్సిలరులుగా ఎన్నుకోవాలన్నారు. స్వ. వి.

దూబచెర్ల యువజన కేంద్ర ప్రారంభం

దూబచెర్ల, డిసెంబరు 21: పెంటపాడు ప్రభుత్వ చేనిక్ టయినింగు స్కూలు విద్యార్థులచే దూబచెర్లలో యువజన కేంద్రాన్ని ఈనెల 19 వ తేదీన రాష్ట్ర విద్యాశాఖా డిప్యూటి డైరెక్టర్ సి. రఘునాథన్ గారు ప్రారంభించారు. పసల సూర్యచంద్రరావు గారు అధ్యక్షత వహించారు. ఈ కేంద్రం వాల్లువారాలు నడపబడుతుంది. ఈ కేంద్రానికయే ఖర్చును కేంద్రప్రభుత్వం భరిస్తుంది.

జిల్లా మున్సబు బదిలీ

గుంటూరు, డిసెంబరు 24: జిల్లా మున్సబుల బదిలీ గురించి ఆంధ్ర హైకోర్టు యీ దినమ ఉత్తర్వు చేసింది.

తిరుపతిలో అడిషనల్ జిల్లా మున్సబు పదవి రద్దు చేసినందున, అక్కడ యింతవరకు అడిషనల్ జిల్లా మున్సబుగా ఉన్న ఆర్. సుందర రాజారావు గారిని విజయనగరం, అడిషనల్ జిల్లా మున్సబుగా బదిలీ చేయడమైనది. [ఈ పదవి 13-12-54 న మంజూరు చేయబడింది.]

పెనుమోలు పంచాయతీ ద్రవ్యాపహరణ

గుంటూరు, డిశెంబరు 24: గుంటూరు తాలూకా పెనుమోలు గ్రామ పంచాయతీ బోర్డు తాలూకా లెఖ్ఖలను ఆడిట్ చేయగా, పంచాయతీ బోర్డు సొమ్ము 9 వేల రూ. ల లెఖ్ఖ తేలనందుకు, లోకల్ బోర్డు ఇన్‌స్పెక్టరుగారు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారికి పిర్యాదు చేశారు. పోలీసు సూపరింటెండెంటు గారి వద్దనుండి వచ్చిన ఒక ఆదేశాలపై మంగళగిరి టవున్ పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారని తెలియవచ్చినది. (స్వ. వి.)

రేడియో

మంగళవారం, డిసెంబరు 28

విజయవాడ

ఉ॥ 6-55 సుప్రభాతం 7.0 తెలుగు వా. 7-15 భక్తిరాగ (క) వల 7-30 భక్తిరాగ వల 8.0 ఆంగ్ల వార్తలు.

మ॥ 1-0 (ఎ) వల 1-40 హిందీ వా. 1.50 తెలుగు వా. 4-0 వాద్య సంగీతం (క) తి. ఆర్. మహాలింగం పంతులు, రాజమాణిక్యం పిళ్లై వయులిన్ కొమరవల్లి శివానంద్ వయులిన్.

సా. 5-30 శకుంతలా ఆనందరావు 6-0 సంగీత శిక్షణ 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7-0 తెలుగు వా. 7-15 పురాణ కాలక్షేపం 7-30 ఉల్‌ఘ్ నయే (హిందీ నాటిక) వి. ఆర్. వాగర్ 7-45 పాటే ఆటల పదారూ. ఎం. జానకిరామయ్య 8-0 సంగీతోత్సవం 9-0 ఆంగ్లవా. 9-15 అభివృద్ధి విస్తరణ (వాణిజ్యం) అనుబంధ జరుగుతుంది (ఆంగ్ల ప్రసంగం) 9-30 సంగీతోత్సవం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 ఎ. సుందరేశన్ 8.0 ఆంగ్ల వార్తలు.

మ॥ 12-30 తిరువారూర్ గోపాల కృష్ణ అయ్యర్ 1-0 మహిళా సమాజ జగదీక సుందరులు మస్తాన్ (ప్రసంగం) కె. సుందమ్మ 1-30(క) 1-40 హిందీ వా. 1.50 ఎం. ఎం. దండపాణి దేశికర్ 2-0 తమిళ వా. 2-10 (బి) వల 4-0 (బి) వల 4-30 పాశ్చాత్య సంగీతం (క).

సా॥ 5-30 లక్ష్మీసుందరం వీణ 6-0 ఆంగ్ల వా. 6-15 ప్రాంతీయ వా. 6-25 గోపాలకృష్ణ భారతి కృతులు 7-15 తమిళ వా॥ 7-30 సంగీతోత్సవము 9 ఆంగ్ల వా॥ 9-15 హిందీ పాఠం 9-30 బి వల 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగు వా॥ 7-15 ఉదయ గానము (సూ. క) 7-30 ఎ వల.

మ॥ 12 0 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వల 1 గీతమాలిక (సూ. క.) 1-30 ఆంగ్ల వా॥ 1-40 గీత (క) 1-30 తెలుగు వా॥ 2 సారంగి 2-15 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యఅయ్యర్-వయొలిన్ 5. 4 కాంతిమతి శంకరనారాయణ్ 4-30 ఎ వల.

సా॥ 5-30 ఎ వల 6-15 ప్రాంతీయ వా॥ 6-25 లలితగీతము-టి. సూర్యకుమారి 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15 పురాణకాలక్షేపం 7-30 ఎ వల 9-15 గానలహరి (సూ. క.) 9-30 సంగీతోత్సవము 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగు వా॥ 7-15 శారదాశ్యామ అయ్యంగారు-వీణ 7-15 మహమూద్ బేగ్-గీత్ 8-0 ఆంగ్ల వా॥ 8-15 హిందీ వా॥ 8-30 ఘులామ్‌మహమ్మద్ ఖాన్-దేవ్ గాంధార్.

మ॥ 12-30 మధుర్ వాణి (క) 12.50 మరాటీ వా॥ 1 మహిళాసమాజం 1.45 నాదస్వరం (క) 1-50 తెలుగు వా॥

సా॥ 5-30 ఘులాంమహమ్మద్ ఖాన్-వీణ, తుమ్రీ 5-45 మహమూద్ ఖాన్-గీత్ 6-0 మరాటీలో కార్యక్రమం 6-30 దాదా (క) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ-పురాణ పఠనము 7 తెలుగు వా॥ 7-15 గ్రామసీమ-వాస్యరచనలు (గోష్ఠి) 7-45 కన్నడ వా॥ 8 వార్తా సమీక్ష-కె. ఎస్. సుబ్రహ్మణ్యం 8-15 మీ ఉత్తరం అందింది. 8-25 గీతావళి-కె. వరలక్ష్మి 8-30 శారదాశ్యామ అయ్యంగార్-వీణ 9 ఆంగ్ల వా॥ 9-15 ఉర్దూ వా॥ 9-30 చేపథ్ (నాటిక-హిందీ) విష్ణుప్రభాకర్ 10 రాగ్ ఛైరవ్-రూపకం 10-50 ప్రసారసమాప్తి.

జిల్లా ప్లానింగు కమిటీలో పంచాయితీలకు స్థానం

అమలాపురం, డిసెంబరు 21: అమలాపురంతాలూకా పంచాయితీ అధ్యక్షుల సంఘ సమావేశం 19 వ తేదీన శ్రీ పోలిశెట్టి గంగన్న అధ్యక్షతనఅమలాపురంలో జరిగింది. ఆ సమావేశమునకు సుమారు 50 మంది పంచాయితీ అధ్యక్షులు హాజరైనారు. శ్రీ వరప్రసాదరావు, స్థానిక డిప్యూటీ పంచాయితీ ఉద్యోగి హాజరై, 'పంచవర్షప్రణాళిక స్థానిక అభివృద్ధిపనులు, పంచాయితీల బాధ్యత, పంచాయితీలు నిర్వహించవలసిన పాత్రి'ను విపులంగా వివరించారు. పంచాయితీ అధ్యక్షులు ఈ పదకొకాన్ని జారవిడువక గ్రామాభ్యుదయమునకు పాటుపడవలసిందిగా కోరారు. పోలిశెట్టి గంగన్న, గరిమెళ్ల జానకిరామయ్య, గంటి రామగోపాలగారలు పంచవర్షప్రణాళికలోని పంచాయితీల ప్రాముఖ్యతగురించి మాట్లాడారు. జిల్లా ప్లానింగుకమిటీలో, పంచాయితీలు నిర్వహించవలసిన పాత్రకు లగిలట్లుగా, పంచాయితీ అధ్యక్షులను సభ్యులుగా చేర్చుకోవలసిందిగా ఈ సమావేశంలో ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించడమైనది. కార్యదర్శి శ్రీ దొంగ వంకట్రావు వందన సమర్పణతో సభ ముగిసింది. (స్వ. వి.)

స్థానికసంస్థల ఇన్స్పెక్టర్

మద్రాసు, డిసెంబరు 26: ఆంధ్ర రాష్ట్ర స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ అయిదాభ్యాళ్ళరం రాఘవరెడ్డి గారినిన్న రాత్రి నెల్లూరు నుంచి మద్రాసు వచ్చారు.

క్రీడారంగం

నెపనల్ వాలిబాల్ టూర్నమెంటు

తిరుకొచ్చిరాజప్రముఖ్ చే ప్రారంభోత్సవం

తిరువేంద్రం, డిశెం 25: ఐదవ నేపనల్ వాలీబాల్ ఛాంపియనషిప్ టూర్నమెంటుకు తిరువాన్‌కూర్-కొచ్చిన రాజప్రముఖ్ నేడు ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తానుపిళ్లై, ప్రభృతులు హాజరయ్యారు.

తొలివాటి ఆటలో తిరుకొచ్చి జట్టు 15-13, 15-6 తో హైదరాబాద్ పై గెలుపొందింది.

మొదట హైదరాబాద్ హుషారుగా ఆడి 4-2 తేడాలో స్కోరు నడిపింది. 5-5 లో రెండుజట్లు కలుసుకున్నాక తిరుకొచ్చి 13 పాయింట్లదాకా ఎక్కి విశ్రమించింది. అప్పటికి హైదరాబాద్ కిస్కోరు 8. ఆతరువాతి హైదరాబాద్ పూనుకుని తిరుకొచ్చిని 13 దగ్గరే నిలవేసి 12 పాయింట్లు సంపాదించింది. తరువాతి రెండు పాయింట్లూ తిరుకొచ్చి రావడంతో గేము పోయింది రెండవ గేము 25 నిముషాలు సాగింది. ఇందులో తిరుకొచ్చి బాగా పుంజుకుని 15-6 తో గెలుపు సంపాదించుకుంది.

హైదరాబాద్ జట్టులో రాజులరావు, కడారి, తిరుకొచ్చి జట్టులో కురూప్ వాయిర్ రాజ్, సులైమాన్‌లు ప్రతిభావంతంగా ఆడారు.

ఆసియా క్వాడ్రాంగ్యులర్ ఫుట్ బాల్

బర్మాపై సింహళం గెలుపు

కలకత్తా, డిశెం 25: ఇవాళ మధ్యాహ్నం జరిగిన మూడవ ఆసియా క్వాడ్రాంగ్యులర్ ఫుట్‌బాల్ టూర్నమెంటు పోటీలో సింహళం 2-1 గోలులతో బర్మాను ఓడించింది.

ఆట ప్రథమార్థంలోనే సింహళం రెండు గోలులూ కొట్టింది. బర్మా ఉత్తరార్థంలో ఒక్కగోలు చేయగలిగింది.

అంతర్రాష్ట్ర బాడ్మింటన్

పూనా, డిసెంబరు 25: ఇవాళ జరిగిన పోటీలలో బొంబై, బెంగాల్, ఢిల్లీ, పంజాబ్ జట్టులు కలుసుకున్నాక తిరుకొచ్చి 18 పాయింట్లదాకా ఎక్కి విశ్రమించింది. అప్పటికి హైదరాబాద్ కిస్కోరు 8. ఆతరువాతి హైదరాబాద్ పూనుకుని తిరుకొచ్చిని 13 దగ్గరే నిలవేసి 12 పాయింట్లు సంపాదించింది. తరువాతి రెండు పాయింట్లూ తిరుకొచ్చి రావడంతో గేము పోయింది రెండవ గేము 25 నిముషాలు సాగింది. ఇందులో తిరుకొచ్చి బాగా పుంజుకుని 15-6 తో గెలుపు సంపాదించుకుంది.

హైదరాబాద్ జట్టులో రాజులరావు, కడారి, తిరుకొచ్చి జట్టులో కురూప్ వాయిర్ రాజ్, సులైమాన్‌లు ప్రతిభావంతంగా ఆడారు.

ఆసియా క్వాడ్రాంగ్యులర్ ఫుట్ బాల్

బర్మాపై సింహళం గెలుపు

కలకత్తా, డిశెం 25: ఇవాళ మధ్యాహ్నం జరిగిన మూడవ ఆసియా క్వాడ్రాంగ్యులర్ ఫుట్‌బాల్ టూర్నమెంటు పోటీలో సింహళం 2-1 గోలులతో బర్మాను ఓడించింది.

ఆట ప్రథమార్థంలోనే సింహళం రెండు గోలులూ కొట్టింది. బర్మా ఉత్తరార్థంలో ఒక్కగోలు చేయగలిగింది.

అంతర్రాష్ట్ర బాడ్మింటన్

పూనా, డిసెంబరు 25: ఇవాళ జరిగిన పోటీలలో బొంబై, బెంగాల్, ఢిల్లీ, పంజాబ్ జట్టులు అస్సాం, హైదరాబాద్, బీహార్, మహారాష్ట్రలను ఓడించి క్వార్టర్ ఫైనల్సు వచ్చాయి.

బెంగాల్ 8.1 తో హైదరాబాద్ పై గెలుపొందింది. ఎం. గుహ 15-5, 15-5 తో హమీద్ హుసేన్‌నీ, పి. బోస్ 15.4, 15-9 తో రషీద్‌నీ ఓడించారు. ఫరీదాబేగ్ 1-11, 5.11 తో మిస్ పాల్‌ను ఓడించింది. తిరిగి డబుల్స్‌లో ఎం. గుహ, జి. హెమ్మాడీలు 15-8, 15.4 తో హమీద్ హుసేన్ అహమద్ హుసేన్‌లను ఓడించారు.

బొంబై 8-0 తో అస్సాంను ఓడించింది. సదేకర్ 15-1, 15-2 తో జేలియానీ, ధాంగ్ జే 15-6, 15-0 తో భట్టాచార్ జీనీ, ప్రసార్ 11.0, 10-0 తో విమలాలామహంత్‌నీ ఓడించారు.

ఢిల్లీ 8-0 తో బీహార్ పై గెలుపొందింది. పి. ఎస్. భాటాలా 15-9, 15-4 తో ఉపేంద్రవర్మనీ, ఎ. ఎల్. దివాన్ 15-1, 15-5 తో ఎస్. బాగ్‌బీనీ ఓడించారు.

పంజాబ్ 8-1 తో మహారాష్ట్రను ఓడించింది. రాజేంద్రా ఆర్. ఎస్. లాంబ్రేనీ, గురుప్రసాద్ గొండాల్కర్‌నీ, గురుప్రసాద్, ఓంప్రకాశ్‌లు కలిసి వి.వి.నటు, ఎం. ఎస్. జకాయ్‌లను ఓడించారు. సుమన్ దేవాధర్ మిస్ కార్‌ను ఓడించింది.

కాఫీ బోర్డు జట్టుపై అనంతపూర్ గెలుపు

బెంగుళూరు, డిశెంబరు 25: అనంతపూర్ కంబైన్డ్ జట్టు ఇవాళ ఆడిన తమ మొదటి మ్యాచిలో ఇండియన్ కాఫీబోర్డు జట్టుపై 38 పరుగుల తేడాతో గెలుపొందింది.

స్కోరు: అనంతపూర్ - 157 పరుగులు. (భాస్కరరెడ్డి, 28, వెంకటరెడ్డి 28, చంద్రశేఖరరెడ్డి 35 (నాట్ ఔట్) పరమశివ 24 పరుగులకు 5 వికెట్లు.)

కాఫీబోర్డుజట్టు: 124 పరుగులకు (పరమశివ 55, శ్రీధరమూర్తి 24, ప్రభాకరరెడ్డి 11 పరుగులకు 4 వికెట్లు, వెంకటస్వామి 36 పరుగులకు 4 వికెట్లు పడగొట్టారు.)

ఆసియా న్యాయవాదుల మహాసభ

కలకత్తా, డిసెంబరు 25: ఆసియా న్యాయవాదుల మహాసభ జనవరి 25 నుంచి 30 వరకు ఇక్కడ జరగబోతోంది. చైనా, జపాన్, సీలాన్, కొరియా, రష్యా, ఈజిప్టు, సూడాన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లనుంచి ప్రతినిధులు రాగలరనుకొంటున్నారు. భారత చైనా ప్రధానులు మాత్రీకరించి 'పంచశీల'కు న్యాయవాదుల ఆమోదం ప్రకటించేందుకు ఈ మహాసభ అఖిలభారత ప్రజాతంత్రి న్యాయవాదుల సంఘంచే ఏర్పాటు చేయబడింది.

కథానిక

కొలతబద్ధ

శ్రీ ఇనుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

సెకండ్లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాల తీవ్రతలో కాలవిభాగాలు. ఇనుకపల్లి మూసేలోగా యెన్ని సంవత్సరాల తీవ్ర అసమర్థతను ఎక్కిరిస్తాయో తోయదు. ఎక్కిరించిన సంవత్సరాలన్నీ లెక్కిస్తూ కూర్చున్న ప్రయోజనం యేమీ వుండదు. ఎక్కిరించబోతాయి అనుకున్న సంవత్సరాల సంఖ్య అసలు తెలీదు. అందువలనే తన అసమర్థత యెంత తక్కువగా బైట పడిందో చూసుకుంటూవుంటే, రాబోతాయి అనుకుంటున్న కాలం ముక్కల్లో అసమర్థత యింకో కప్పి పుచ్చటానికి ప్రయత్నం చెయ్యనున్ను. ఆ ప్రయత్నంలో కృతకృత్యుడవుతే లోకరక్షకుడని ప్రశంసించచ్చు, తన జీవితం నిరర్థకం కావటం తేలని సంతృప్తి పడచ్చు. దీంట్లో సఫలం పొందాలంటే కాలవిభాగాలు అన్నీ విడిగా చూసుకుంటూ, తాను అనుకుంటున్న పనులు, చెయ్యాలనిన ఘనకార్యాలు, ఆ పరిమితమైన ముక్కల్లో యిమిడ్చెయ్యాలి.

మధు, గడియారం కొనటానికి తోడ్పడ్డ వకరకపు తిర్కం. ఇక రెండోరకం.

పదిగంటలకు ఆఫీసుకు వెళ్లాలి. అది తెలుసూనేవుంది. పది గంటలు యెప్పుడైనది తెలియటం లేదు. ఒక రోజవుతే యెవరైనా సరి పుచ్చుకుంటారు గాని, రోజూ ఆఫీసుకు లేటుగా వెళుతూ, మా యింట్లో గడియారం లేదంటే యేమన్నుతారు, మధుకు రోజూ బాధగానే వుంటోంది. వసంతకు మరింత బాధ. మధుకు టైము కావాలంటే యీమె బజార్లు వెంబడి వెళ్ళాలి. తనకు నామోషి యింకోళ్ళ యింటికి వెళ్లి టైముఅడిగటం. తనకున్న నామోషి, ఆమెకు మాత్రం వుండదు. అది మధుకు తెలియకనా. తనకు అధికారం వుందని ఆమెను టైము చూసి రమ్మనటానికి. అదిలేదని ఆమె అన్నప్పుడుగదా ఆయన అధికారాల పరిమితేమిటో తెలుసుకోవటం. రోజుకు యెన్నిసార్లని బెదురుతుంది కదక. చెప్పేవాళ్లకు మాత్రం వినుగువుట్టదు. తప్పనిసరిగా గడియారం కొనటంలో వక నిర్ణయానికి రావాలసి వచ్చింది.

టైము తెలుసుకోవటం ప్రధానం కాని, పోకులు యెవరికి కావాలి అంటూ తన ఆర్థిక దుస్థితిని, వకవాదంలో కిందేసి, ఒక అలారం గడియారం కొన్నాడు మధు, అప్పటికే ఒక మూలవసంతి, మీదెత్తి రిస్టువాచి కూడుంటుందంటున్నాడూడ.

అవుతే యిప్పుడు గుసగుస యేమిటంటే, కొన్నాన్ని మానవుడు ఎంతసుఖాయాసంగా దుర్వినియోగం చెయ్యగలుగుతాడో మధుకు బాగాఅర్థం అవుతోంది.

ఆటవసంతకు, మధురోజూ ఆఫీసుకు యింత లేటుగా వెళుతున్నాడో తెలుస్తోంది.

నేను అయిదింటికి లేచాను. పిల్లల్ని సమదాయించి వాళ్లకు నీళ్లు పోసేటప్పటికి ఎనిమిదయింది. గబగబ వంట చెయ్యటం మొదలు పెట్టాను. నేనే మన్నా వూరికే కూర్చున్నానా. అయినా మీరు యిరవై నిమిషాలసేపు భోజనం చెయ్యటమేమిటి. త్వరలో ముగిందరాదు. అమ్మాయి నిన్న సాయంత్రం తొమ్మిది నిమిషాల్లోనే అన్నం తినేసింది. నా వరకు నేను సాధారణంగా పదినిమిషాలకంటె యెక్కువ తీసుకోను అన్నం తినటానికి వసంతకు కనిపించిన కారణాలు.

మధు యెందుకనో బాధపడుతూనే వుంటున్నాడు. తాను యెందుకనో కాలంతోపాటు వెళ్లలేకపోతున్నాడు. ఎప్పటికప్పుడు తాను. పనుకే పడిపోతున్నాడు. కాలం యొక్క వేగం యింత తీవ్రం అని మధు అదివరకు యెన్నడూ వూహించలేకపోయాడు. ఆ పరుగుతో తాను యెన్నడూ పోటీ చెయ్యలేనేమో అని భయపడిపోతున్నాడు. చూస్తూచూస్తుండగానే, పెద్దముల్లు, చిన్నముల్లు పోటీగా పరుగెత్తుకుంటూ పోతున్నాయి. తాను వున్నచోటనుంచి, వున్నస్థితినుంచి కదల లేకపోతున్నాడు. అవుతే యిప్పుడిప్పుడే కొంచెం పట్టదల యేర్పడుతోంది. మధుకు. పొరుపుంబోదపనులు చెయ్యడ్డమనుకుంటున్నాడు. ఆవేశం అలాంటిది. రెంటికీ భేదం సుస్పష్టంగా తెలియటంలేదు మధుకు. అయితే కాలాన్ని వినియోగించటంలో గడియారంయొక్క తోడ్పాటు మధుకు బాగా అర్థం కావటంలేదు. గదిలో కూర్చుని వున్నాడు మధు.

'పిన్నిగారు టైమెంతెయిందో మా అమ్మ అడిగి రమ్మన్నదండీ.'

'పదిన్నరని చెప్పమ్మ' వసంత వంటింట్లోంచి అరిచింది.

'అప్పుడే పదిన్నరఅయింది. ఇంకా వంట కాలేదు' గదిలోంచి మధు.

'కలవకదా అని ఆలస్యం చేశాను.'

'కలవ ఆఫీసుకు కాని, మన ఆకలి కేమంటు...'

'మా నాన్నగారు రైలుకు పోతున్నారు. టైమెంతెయిందో కనుక్కు రమన్నారండి'

'పదకొండుంబావు...'

'ఏమండీ ఏమండీ టైమెంతెయిందండి మేమిద్దరం పందిరి పనుకున్నామండి...ఆ...పన్నెండు చేసి చెప్పలా...' ఒక పిల్లవాడికి సంతృప్తి కలిగించింది.

'అబ్బబ్బ...ఏమిటీ ఆకలికేకలూనూ'

'ఇంకా పంటకి అయిదారు ఇబ్బందులు పడుతున్నాను, కొద్దిసేపు వెయిటుచేస్తే'

'వసంతమ్మ నాలుగుకొట్టారా...'

ఆ.....'

'తలకి చెవులు'...మధు చిరాకుగా అనుకుంటూ లేచాడు.

'అనుకునేవాళ్లు ఎప్పుడూ అనుకుంటూనే వుంటారు...'

'ఏమయింది ఖాళీగానే వచ్చేశావు'

'ఈ సారి యెవరుఅడిగినా వకటే యారం మాత్రం యెవ్వరికీ యివ్వకూడదు తెలిసిందా...'

'మరి గడియారం తెచ్చావుకదా.'

'ఎంట్లో ఎవరైనా వుంటేనా...'

'కొక్కరికో అంటూ కోడికూసింది

మధు గాఢంగా నిద్రపోతూ ఉంటాడు. వసంత ముందంపోవు పెసులుతూ వుంటుంది. పిల్లలకు యింకా మెళుకువ రానేలేదు.

గడియారంతో సహా మధు ఇంట్లోకి వచ్చేశాడు.

'మీకోసమాట చెప్పాలనుకొంటున్నాను. మీరయితే ఆఫీసుకు వెళ్ళి పూర్తుంటారు. నా ప్రాణం మీద కన్నా ప్రాణాలు తీసేస్తున్నారు', వసంత యేదో చెప్పబోతోంది.

'అవుతే నన్నేం చెయ్యమంటావు. గడియారం లేదని నువ్వుగోలపెడితేనే గా నేనుకొన్నది...'మధు సమాధానం కోసం చూశాడు.

'అదికాదండీ నేను అనటం...ఈ గడియారం అమ్మేసి రిస్టువాచి కొంటే బాగుంటుందేమో అని ...' ఒకసలహా యిచ్చింది వసంత.

'అయితే నీపీడ వదిలిపోతుందంటావు అంతేగా. రేపటినుంచి ఆ ఆడిగే వాళ్లందరూ నన్నే అడుగుతారు. అదే కదా నీ వుద్దేశం...'

'మీ ఆఫీసుకు వచ్చి యెవరైనా అడుగుతారా లేమిటి...?'

గడియారం కొన్న తర్వాత కాలం ముందుకు చాలా రోజులు నడిచింది. మధు జీవితం మాత్రం ముందుకు నడవక తేకపోయింది. మధు గడియారం కొనటంలో వున్న రెండు వుద్దేశాలు నెరవేరలేదు. గడియారం మంచుబండ తడక దీపంతో చూస్తూ కూర్చున్నాడు. గడియారం మళ్లు అట్లాగే ఆగిపోయినట్లు కనిపించింది. మధుమనస్సు పని చెయ్యటం మానేసింది. అంతా యేదో స్తంభించిన ట్లనిపించింది. వెంటనే తన కొక వూహకూడా కూతట్టింది. కాలాన్ని మనం చేసే పనులు ఆపలేవు. మనం చేసే పనులు, చెయ్యగల పనులు కాలం నిర్ణయించగలదు. ఇదొక సూత్రం అనేశాడు మధుకు. అయితే యీ ప్రాత్తి విషయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకోలేక పోతున్నాడు. దీని పూర్తిభావము తెలుసుకోవటానికి మధు యెన్ని గంటలో అర్థంచేసి చెయ్యాలనే బయల్దేరాడు. ఈ అర్థంచెయ్

గ్రామీణుల అభివృద్ధికి కృషి చేయాలి

కాలవబుగ్గ యువజన కేంద్రం ప్రారంభిస్తూ వివేకానందమూర్తిగారి హితవు

కర్నూలు, డిశంబరు 26: అమాయకులైన గ్రామస్థులకు సత్యమయిన ప్రత్యేక విద్య గరపటంద్వారా, వారిలో ఆత్మవిశ్వాసం, సమష్టిజీవన ఆసక్తి పెంపొందించి, వారి అభివృద్ధికి నేటి విద్యార్థులు విధిగా శ్రమింపవలసినదని, వారి సహాయ, సహకారాలను లభ్యమైనంతమేరకు పొంది కార్యక్రమ విజయానికి ప్రయత్నించాలని ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ అధ్యక్షులు వి. వివేకానంద మూర్తిగారు నిన్న కాలవబుగ్గలో 'యువజన సహకారం' ప్రారంభోత్సవం చేస్తూ పుర్వోద్బోధించారు.

కర్నూలుకు ఇరవైమైళ్లు దూరంలో కాలవబుగ్గలో, ఉస్మానియా కళాశాల సంఘసేవా శిబిర అధ్యక్షురాలైన నిన్న సాయంత్రం 'యువజన సహకారం'ను వివేకానందమూర్తిగారు ప్రారంభించారు. ఈ సహకారంలో కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు ఉన్నారు. భారతప్రభుత్వ విద్యాశాఖవారు ఆర్థిక సహాయం చేశారు. విద్యార్థులు మూడు వారాలపాటు ఉండి, కొన్ని పరిసర గ్రామాలకు రోడ్లు నిర్మించి, కాలువ భుగ్గను రాజధానిలోని అధికారులకూ అతిథులకూ విశ్రాంతి కేంద్రంగా మార్చాలని తీర్చారు. కాలవబుగ్గలోని సహజ సిద్ధమయిన పరిసరాలు, నీటి ఊటలు, తోటలు విశ్రాంతి కేంద్రంగా మార్చటానికి దోహదమిస్తుంది.

ఈ ప్రారంభోత్సవానికి ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యులు జి. రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సంఘసేవాలీన ఉపాధ్యాయులు ఏ. ఎస్. నగరాజన్, సంయుక్తి కార్యదర్శి ఉపుసక్‌చంద్, కళాశాల అధ్యాపకులు కె. ఎస్. ఆర్. శర్మ, పి. నాగేశ్వరరావు, జి. వి. రాఘవయ్య, భూమిజేవాలయం తిరుపతి కె. నాగేశ్వరరావుగారలు వివేకానందమూర్తిగారికి స్వాగతమిచ్చారు. జాతీయ జెండాను ప్రతిష్ఠించిన తర్వాత, గౌరవ వందనాన్ని స్వీకరించారు.

వివేకానందమూర్తిగారు ప్రారంభోపన్యాసంలో దేశానికి సేవచెయ్యాలనే ఆసక్తితో విద్యార్థులు ఇట్టి స్వాచ్ఛంద సేవాశిబిరంలో పాల్గొన్నందుకు అభినందించారు.

ఉస్మానియా కళాశాల అధ్యాపకులు జి. వి. సుబ్బారెడ్డిగారు కూడా మాట్లాడారు.

సముద్రంలో యువకుని దుర్మరణం

ఒంగోలు, డిసెంబరు 26: కుకుట్ల వెంకటసుబ్రహ్మణ్యం అనే 25 యేండ్ల యువకుడు నిన్న యిక్కడికి 10 మైళ్ళలో యీ కొత్తపట్నం సముద్రం తీరంలో స్నానానికెళ్లి సముద్రంలో కొట్టుకొనిపోయాడు. ఇంతవరకు జాడ తెలియలేదు.

అతను మరో పదిమంది స్నానానికి వెళ్లారని వారిలోనలుగురిని పెద్దకెరటం ఒకటి పరిటేలాగివేసింది. ముగ్గురు ఎలాగో తప్పించుకొని రాగలిగారని, వెంకటసుబ్రహ్మణ్యం సముద్రంపాలైనాడని చెప్పబడుతున్నది. అతనికి భార్య ముగ్గురుపిల్లలు ఉన్నారు.

మైసూరుజిల్లాలో కలరా విజృంభణ

మైసూరు, డిసెంబరు 26: మైసూరు జిల్లాలో అనేకగ్రామాలలోనూ, పట్టణాలలోనూ కలరావ్యాధి ముమ్మరంగా వ్యాపించియున్నట్లు తెలిసింది. కడచిన ఏడువారాలలో ఈ వ్యాధి 200 మందికి తగిలింది. అందులో 80 మంది చనిపోయారు. పరిమార్పులకుగాను వచ్చే కూలీలచూలంగా ఈ వ్యాధి వ్యాపిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఎన్నికలలో కమ్యూనిస్టుల వైఖరి

శ్రీ సి. వి. కె. రావుగారి విమర్శ

కాకినాడ, డిసెంబరు 26: ఎన్నికలలో కమ్యూనిస్టులు అనుసరిస్తున్న వైఖరి కాంగ్రెసును, తదనుకూల శక్తులను బలపరచగలదని, పరాపరి అధికారం హస్తగతం చేసుకుంటామని ప్రచారంచేయడం కేవలం "పిచ్చి భ్రమ" యనీ, యీవైఖరి మూలంగా కాంగ్రెసు వ్యతిరేక అభ్యుదయశక్తులు తిరిగి కాంగ్రెసు కూటమి చేరిపోతున్నవనీ, కమ్యూనిస్టు పక్షమైన సంఘ అర్థవైజరు శ్రీ సి. వి. కె. రావుగారు ప్రకటిస్తున్నారు.

కాంగ్రెసు ప్రజాస్వామ్య సంఘటన కేవలం అభ్యుదయ ప్రతిపక్షాలను చీలదీసే ప్రయత్నమేనని విమర్శించారు. కమ్యూనిస్టులు తమ సంకుచిత దృక్పథంమూలంగా యీప్రమాదాన్ని గుర్తించలేకపోయారనికూడా పేర్కొన్నారు.

కాంగ్రెసు వ్యతిరేక అభ్యుదయ పక్షాలన్నీ అటు కాంగ్రెసు ఇటు కమ్యూనిస్టు దుష్ప్రచారానికి లోనుగాక సమైక్యకృషి సాగించాలని నిష్కల్మషమైన హృదయాలుగల కమ్యూనిస్టులు తమనాయకుల విచ్ఛిన్నకర పంథాలను బయటపెట్టి కాంగ్రెసు పాలకవర్గాల నెదిరించుటకు సమైక్య కృషి సాగించాలనికూడ విజ్ఞప్తిచేశారు.

మార్షల్ టిటో క్రిస్టమస్ వేడుకలు

బెల్గ్రేడ్, డిసెంబరు 25: హిమావృతమైన పర్వతసానువులలో, కన్నుచెదరే రంగురంగుల వస్త్రాభరణాలు ధరించి, హృద్యంగా పాడుతూ జయధ్వానాలు చేస్తూ స్వాగతమిచ్చిన మూడువేలమంది కొండజాతి జనుల మధ్య మార్షల్ టిటో ఈ సంవత్సరం క్రిస్టమస్ వేడుకలు మహోత్సాహంతో జరుపుకున్నారు. సమీపాన 18 మైళ్ళ దూరాన 8 వేల అడుగుల యెత్తున వున్న డెవోడ్ గ్రామంలో ఆయన కొండజాతి వారితో కలసి 15 నిముషాలసేపు నృత్యం చేశారు. ఆరు బయట జరిగిన ఈ వేడుకలలో కొండజాతి స్త్రీ పురుషులు దీపావళి నృత్యం చేసినపుడు మార్షల్ టిటో ఫోటోలు తీశారు.

కొంతసేపు వేడుకలు చూచాక మార్షల్ టిటో, ఆయన సహచరులు కొందరు హిమాలయప్రకాశ్ లెఫ్టినెంట్ గవర్నరు పేజర్ జనరల్ హిమ్మత్ సింహాజీ (పశ్చిమబెంగాలు) రంగురంగు పాగాలు ధరించి అక్కడి జవంతోలిసి నృత్యం చేశారు. కొండజాతివారు తయారుచేసినఉన్నీ టోపీలూ, కంబళీలూ టిటోకూ ఆయన సహచరులకూ బహూకరించబడ్డాయి.

సిమ్లా ఉత్సవాలు

నిన్న సాయంకాలం సిమ్లాలో జరిగిన విచిత్ర వేషధారణ, స్కేటింగ్ (మంచుసేలపై జారుతూ తిరగడం) ఉత్సవాలకు మార్షల్ టిటో అధ్యక్షత వహించారు. ఇక్కడి స్కేటింగ్ క్లబ్ అత్యంతశోభాయమానంగా అలంకరించబడింది. దీపకాంతిలోనే రంగు రంగుల దీపాలూ, ఫ్లడ్ లైట్లూ వెలిగించారు.

విచిత్రవేషధారణ పోటీలలో స్త్రీ పురుషులూ పిల్లలూ సుమారు 850 మంది పాల్గొన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ హిమ్మత్ సింహాజీ బహుమతులు పంచి పెట్టారు.

తరువాత "పేస్ హాకీ" ఆటలు జరిగాయి. ఈ ఆటలను మార్షల్ టిటో ఎంతో మెచ్చుకొని, వీటిని అభివృద్ధి చేయవలసిందిగా కోరుతూ రజతపతకాలు బహుమతులు ఇచ్చారు. ఈ పుత్సవాలకు హోమ్ శాఖ ప్రకటన ముఖ్య మంత్రి, లెఫ్టినెంట్ గవర్నర్ హిమ్మత్ సింహాజీ, తదితర అధికార అనధికారులు సమీపాన లక్షలూ హాజరయ్యారు.

చైనా సాంస్కృతిక రాయబారవర్గం

కళాసుంటపములో వినోద ప్రదర్శనము

మదరాసు, డిశంబరు 26: చైనా కళాకారుల గౌరవార్థం శుక్ర 27 వ తేదీ సా॥ 6-30 గం. తిరువల్లిక్కేణి కళాసుంటపములో దాక్షిణాత్య సంగీతము నృత్యకళాశాల ప్రదర్శనము ఏర్పాటు చేయబడియున్నది. ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ నాడార్ అధ్యక్షత వహిస్తారు.

పై కార్యక్రమంలో నృత్యానికి సంబంధించిన యీ క్రింది అంశాలు ఉంటాయి. శ్రీమతి ఇందాణి రహమాన్ కుమారులు వైజయంతిమాల, రాగిణి, నిర్మల విశ్వనాథన్, గారధిరతనాట్యం. కొల్లంగోడు రాజమ్మాళు పిల్లల కథకళి నృత్యం, గోపికాత్ ఆయన నాట్యబృందం నవరంపాలు, కోతికొలాం పాటలు, కళాక్షేత్రం పిల్లల గ్రామీణ నృత్యం జరుగగలవు.

సంగీత ప్రదర్శనంలో యీ క్రింది కార్యక్రమం ఉంటుంది. శ్రీ టి. ఎన్. స్వామినాథపిళ్లై (మురలి) శ్రీ లాల్గుడి యరామయ్యర్ (ఫిడేలు) పాలఘాట్ మణిఅయ్యర్ (మృదంగం). శ్రీ త్యాగ కృష్ణభాగవతరు దేవకోట శ్రీ నారాయణ అయ్యంగారు (వీణ) శ్రీ విశ్వనాథయ్యర్ (ఘటం) శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి (గోటువాద్యం) వరాహూరు ముత్తిస్వామిఅయ్యర్ ఫిడేలు పాలఘాటు మణిఅయ్యర్ (మృదంగం) తిరువాంగాడు శ్రీ పి. సుబ్రహ్మణ్య పిళ్లై (జాగస్వరం.)

శ్రీయస్ యస్. కృష్ణన్ శ్రీమతి టి. ఏ. మధురం హాస్యం.

త్యాగరాజనాకా చరిత్రనుండి కొన్ని రంగాలు, తిరువాంకూరు పనవాటలు.

వినోద ప్రదర్శనము ఆదాయం ప్రధాని జాతీయ సహాయనిధికి యివ్వబడుతుంది.

ఈ ప్రదర్శనానికి ప్రవేశ రుసుము రూ 3, 2, 1 అణాలు 8.

చైనా కళాకారుల ప్రదర్శనాలకై యివ్వబడిన పీజను టికెట్లు యీ ప్రదర్శనమునకుకూడా చెలుతవి.

మదరాసు గవర్నరు

మదరాసు, డిశంబరు 25: మదరాసు గవర్నరు శ్రీ ప్రకాశగారు పాండిచేరి నుండి మోటారులో మదరాసుకు తిరిగి వచ్చారు.

ట్రయినింగుస్కూలు కరెస్పాండెంటు అరెస్టు

చిత్తూరు, డిసెంబరు 24: ఈజిల్లా ప్రొద్దుటూరు పేటలోని తమిళ ట్రైనింగు స్కూలు కరెస్పాండెంటుగా ఉన్న, ఇ. ఎస్. త్యాగరాజు అను వతను నమ్మకద్రోహం చేశారనే పేరముపై ఐ. పి. సి. 406, 420 సెక్షన్ల ప్రకారం రామకృష్ణరాజుపేట పోలీసులు అరెస్టుచేసి, రేపుండుకోవడమే నిన్న స్థానిక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పెట్టారు.

స్వంత పూచీకత్తుపై వెయ్యి రూపాయలకు బాండు వ్రాసి, అదే మొత్తములకు మరియిద్దరివంద హామీయిచ్చే పద్ధతిపై జామీనుమీద విడుదల చేస్తూ, మేజిస్ట్రేటుగారు ఉత్తర్వు చేశారు.

వచ్చే ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడదలచుకుంటే, నామినేషన్ పత్రం దాఖలుచేయుటకు తప్ప, మరే పనిమీద సెవాసకే చిత్తూరు విడిచి వెళ్లకూడదని మేజిస్ట్రేటుగారు ఉత్తర్వు చేశారు.

(స్వ. వి.)

రాకపోకలు

మదరాసు, డిశంబరు 26: ఆంధ్ర రిపబ్లికన్ పార్టీ సభ్యుడు శ్రీ కే.యం. ఉన్నితన ఐ. సి. యస్ కాకినాడనుండి నిన్న మదరాసుకు తిరిగి వచ్చారు.

శ్రీ యస్. కె. దేశాయి కమ్యూనిటీ ప్రాజెక్టుల కేంద్ర పరిపాలనాధికారి విమానంలో నిన్న ఉదయం ఢిల్లీ వెళ్ళారు.

ఆంధ్ర మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు మేజరు కె. యస్. రావుగారు విశాఖనుండి విమానంలో యీ మధ్యాహ్నం మదరాసు వచ్చారు.

శ్రీ వి. రామకృష్ణగారు ఇంగ్లాండు బయోపాలలో పర్యటన ముగించుకొని ఢిల్లీనుండి నిన్న మధ్యాహ్నం మదరాసుకు వచ్చారు.

బీహారు గవర్నరు శ్రీ ఆర్. ఆర్. దివాకరుగారు నిన్న హాయంత్రం మదరాసుకు తిరిగివచ్చి అదేరాత్రి కలకత్తా వెళ్ళారు.

వరంగల్లులో పన్నుల వసూళ్లు

ప్రజలలో ఆందోళన: అధ్యక్షునికి విజ్ఞప్తులు

వరంగల్లు, డిశంబరు 20: వరంగల్ మున్సిపాలిటీలోని 16, 17, 18, 19, 20 వార్డులలో పన్నులు వసూలు చేయాలనే నిర్ణయాన్ని ఈ నెలారంభమునుండి మున్సిపాలిటీ అధికారులలో నుంచి ఆ ప్రాంతీయులకు నోటీసులు పంపినందున పంచలనం బయలుదేరింది. పై వార్డులలో కాలాకాలంనుండి మున్సిపల్ పన్నులు మాఫీ చేయబడియున్నవి. ఉదాసు జాగీర్దారుగారు సంస్థానం పై పోలీసుచర్యకు పూర్వము కొన్ని పన్నులు విధించగా ఈ వార్డుల ప్రజలు ప్రభుత్వంతో విన్నవించుకొని పన్నులు మాఫీ చేయించుకొన్నారు. ఈ ప్రాంతాలు వరంగల్లు మున్సిపాలిటీలో చేర్చబడి దాదాపు 10 సంవత్సరాలైనను, ముందు కల్పించవలసిన ప్రాథమిక సౌకర్యాలూ పన్నులు వసూళ్లూ అను విషయం తేలిపోలేదు.

స్థానిక స్వపరిపాలనా పద్ధతిపై ఎన్నికలు జరిగి ఇదివరకుండి కూడా 6 గురు సభ్యులు పురపాలక సంఘమున కెన్నుకొనబడినారు. తర్వాతి పన్నులు వసూలుచేసి అవసర సౌకర్యములు కల్పించాలనే నిర్ణయంతీసుకొనబడింది. అయినా ఎప్పటి కప్పుడు వాయిదా వేస్తూ వచ్చారు. పన్నుల అసెస్‌మెంటు జరిగి అవి ఇప్పుడు ఆదరణలో నుంచబడినవి.

ఈ సందర్భంలో ప్రజల ఆర్థిక సోమతును పురస్కరించుకొని ఈ పన్నులు లేవనే అనుమానం ప్రజల్లో ఏర్పడినందున, వరంగల్ పట్టణ యువజన సంఘంవారు ఒక బహిరంగ సమావేశం ఏర్పాటు గావించి ప్రజల సందేహములు పురపాలక సంఘాధ్యక్షులకు నివేదించుకొనుటకు వీలుకల్పించారు.

పురపాలక సంఘ ఉపాధ్యక్షులు చెరుకు కొంతయ్యగారి అధ్యక్షతనున ఈ బహిరంగ సభ జరిగింది.

ప్రజల తరుపున శ్రీ మాచర్ల జారాయణగారు ఒక విజ్ఞప్తిపత్రాన్ని పురపాలక సంఘాధ్యక్షులు టి. హయగ్రీవాచారిగారికి సమర్పిస్తూ, ఈ వార్డులలోని ప్రజలు పూర్తిగా శ్రమకిక్కిపై జీవించే కమతీపులనీ, వీరిపై వ్యాపారాభివృద్ధివలన సంపదలతో తులతూగే వర్తకమయమయిన ఇతర ప్రాంతాల వారితో సమంగా పన్నులు విధించినచో భరించుటం కష్టమైపోతుందనీ వివరించారు.

అర్జీల బుచ్చయ్యగారు మాట్లాడుతూ, వెనుకబడిన జాతులవారుగా ప్రభుత్వంచేత పేర్కొనబడినవారిలో బ్రాహ్మణులు, కోమట్లు మరికొందరు తప్ప అందరూ అలాగనే ఈ వెనుకబడ్డవారికి చేస్తామన్న సౌకర్యాలు లేకపోగా చేస్తున్నచో పరిహారపటము లేదనీ, అందువలన బ్రాహ్మణులు తదితరులు ఎంతో వెనుకబడిఉన్నా వారు నుండు బడ్డ వారుగానే చిత్రీకరించటం అక్రమమనీ అన్నారు.

అందువల ఈ వెనుకబడ్డవారి నుద్ధరించు కార్యక్రమాన్ని జాతిపరమైన దృష్టితో గాక వ్యక్తిపరమైన దృష్టితో మాడాలని ఆయన అభ్యర్థించారు.

మధుసూదనరావు గారు మాట్లాడుతూ పురపాలక సంఘంయొక్క అధ్యక్షులు నున్న ప్రతి వారికీ సమానసౌకర్యాలూ, తీరుగా పన్నులు విధించాలిగాని సౌకర్యాల విషయంలో వైషమ్యం చూపటంగాని, తారతమ్యం మించి పన్నులు విధించటంగాని సమంజసం కాదన్నారు.

శ్రీయుతులు కె. రాజేశ్‌బాబు, మాదర్ల లింగయ్య, బక్కి సత్యదేవ్ మొదలగు కౌన్సిలర్లూ, మాచర్ల జారాయణ జాగీర్దార్, సంఘాలక్ష్మి జారాయణగార్లూ మాట్లాడుతూ కర్తవ్యం దృష్ట్యా పన్నులు విధించినా అవి మహాభారంగా ఉండరాదనీ, ఇంటి పన్నులు విలువపైనవనూ, వృత్తిపన్ను ఆయా వృత్తులవారి ఆదాయముపైనవనూ, తదితర పన్నులు కల్పించగలుగు సౌకర్యాలపైనవనూ ఆధారపడి ఉండతగు విచారణ జరిపిన పిమ్మటనే వసూలు చేయాలనీ ఇవి కూడా పన్నులంటే ఎరుగని తిమ్మపై క్రమంగా విధించాలనీ, భూమి పన్ను తెలిసిచుచున్న వారినుండి అట్టే భూమిలో వారికికల ఇండ్లపై పన్నులు విధించవలదనీ కోరినారు.

పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారిగారు తమకు నివేదింపబడిన విజ్ఞప్తులకు ప్రత్యుత్తరంగా అవసరములను దృష్టిలో నుంచుకొని ప్రత్యేక సౌకర్యములూ, ముఖ్యంగా ప్రాథమిక సౌకర్యములూ కల్పించబడటం క్రమంగా అన్ని వారులలోనూ సమానంగానే జరుగుతుందనీ, అలాగే పన్నులు విధించబడతాయనీ అన్నారు అట్టే పన్నులు తెలిస్తూ పూర్తి సహకారం ప్రజలు ఇవ్వాలనీ, అప్పుడే ప్రజలకు ధరకర్తృత్వాన్ని నిర్వహించి కర్తవ్యాన్ని పూర్తిచేయగల అవకాశం పురపాలక సంఘమువకు కలుగుతుందనీ, పన్నులు వసూలుచేయుటలోను, విధించటంలోను కొందరకు బాధగాఉన్నా చిత్యుత్పత్తిగాన్ని సెర జేర్చుటంలో చెనుకంజవేయటం జరుగదనీ అధారిగారు అన్నారు.

తాము దేశంఅంతటా తిరిగి జేర్చవలసిన పొలిటికల్ అభివృద్ధి కౌన్సిలరు పాలు పరిశీలించామనీ, ప్రతిచోటా ఏదోరకంలోపము ఉంటూనే ఉండనీ, తాము అధ్యక్షులుగా ఉండినాడే తరం [illegible] అభివృద్ధికి రాజాలకే అశిస్తున్నామనీ, అందుకు ప్రజల తోడ్పాటు అవసరమనీ అధారిగారు అన్నారు. పన్నుల విధింపు విషయంలోను, వసూళ్ళ విషయంలోను న్యాయమైన, సక్రమమైన తీరుకొనబడగలదని ఆయన చెప్పారు. ధన్యవాదములతో సభ ముగిసింది.

(స్వ. వి.)

సవవైనాపై దాడికి ఫార్మోజ సన్నాహాలు

సేనలను వృద్ధిచేస్తున్నట్లు ప్రధాని ప్రకటన

తైపే, డిశంబర్ 25: చైనా నడిగడ్డపై దండియాత్రికి ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని జాతీయచైనాలో పర్వతముఖంగా సన్నాహాలు సాగుతున్నవనీ, త్వరగా దాడికి బయలుదేరే నిమిత్తం సైనికబలం వృద్ధిచేయబడుతున్నదనీ జాతీయచైనా ప్రధానమంత్రి ఓ. కె. యుయ్ ఇయాత్‌చాంగ్ కె చెప్పే ప్రభుత్వ శాసనసభలో ప్రకటించారు.

కమ్యూనిస్టు ప్రతిఘటనలో యీనాటి స్వతంత్ర దేశాలన్నిటి మెడుగైదంటూ జాతీయచైనా, జపాన్, దక్షిణ కొరియాలతో కూడిన ఈశాన్య పసిఫిక్ రక్షణమండలి ఒకటి త్వరలోనే ఏర్పడ గలదని ఆ ప్రధాని ఆశాభావం ప్రకటించారు. యు. పి. ఐ, ఎ. ఎఫ్. పి.

చాంగ్ నౌకావిమాన బలాల దాడి

చాంగ్ కైషేక్ నౌకా వైమానిక బలాలు ఇవాళ సవవైనాకు చెందిన చిక్‌పాన్ దీవిపై దాడిచేశాయి. యీ దాడి ఒకగంటసేపు జరిగిందనీ చిక్‌పాన్ దీవిలోని ఆయుధ కేంద్రాలపై, ఇతర స్థావరాలపైనా తమ బలాలు బాంబులవర్షం కురిపించి ధ్వంసం చేశాయనీ జాతీయ చైనారక్షణశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

చిక్‌పాన్ దీవి తాచెనకు 8 మైళ్ళ దూరంలో ఉంది. (రాయిటర్)

సూడాన్ మంత్రి వర్గంలో మార్పులు

ఖార్తూమ్, డిసెంబరు 25: ప్రధాని ఇస్మాయిల్ ఎలాజరీ ఈ రాత్రి తమ మంత్రివర్గాన్ని మార్చి, రక్షణశాఖను తమ అధీనంలోకి తీసుకొన్నారు.

ఇదివరకు ఈ శాఖకూ, మరి రెండు శాఖలకూ మంత్రులుగావున్న ముగ్గురు మంత్రులను రెండు రోజులక్రితం బర్తరఫ్ చేసినసంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ముగ్గురూ వేరేపార్టీ పెట్టాలని ప్రయత్నిస్తున్నటు తెలుస్తోంది. వారు నూడాన్ ఈజిప్టులో కలిసిపోవటానికి వ్యతిరేకులు.

స్కాట్లండ్‌లో విమాన ప్రమాదం

28 మంది దుర్మరణం

ప్రెస్టవిక్ (స్కాట్లండ్), డిసెంబరు 25: లండన్ నుంచి న్యూయార్క్ వెళ్లే బ్రిటిషు సర్వీస్ విమానం ఒకటి నేడిక్కడ విమానాశ్రయంలో దిగుతూదిగుతూ అకస్మాత్తుగా తిలక్రిందులై పడిపోయి భగ్నం మండిపోయింది. మంటలు 40 అడుగులుఎత్తుకు లేచాయి.

అందులోవున్న 86 మందిలో 28 మంది చనిపోయారు. 25 మంది ప్రయాణీకులలో చాలామంది క్రిస్మస్‌కు స్వగృహాలకు వస్తున్న స్కాట్ జోయులు. విమానం కెనెడా, సిబ్బందిలో 6గురూ మండుతున్న విమానం ముందరి భాగంలోనుంచి తప్పించుకు బయటపడ్డారు.

శరణార్థుల పునరుద్ధరణకు సహాయం

సహకార పరపతి సంఘాల స్థాపన సంకల్పం

న్యూఢిల్లీ, డిసెంబరు 25: తూర్పు పాకిస్థాను నుండి వచ్చిన శరణార్థులు తమపునరుద్ధరణకై యేర్పరుచుకునేసహకార సంఘాలకు సహాయం చేసే నూతన పునరుద్ధరణకు ద్రవ్య సహాయం చేసే సంస్థ ఆలోచనలో మన్నదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. శరణార్థులు పునరుద్ధరణకు యిప్పుడున్న యేర్పాట్లు అవగా ఋణాలు మున్నగునవి యిచ్చే యేర్పాట్లు ముందుగూడా వుంటవి. సర్వార్థ సాధక సహకార సంస్థలకు సహాయం గూడా జరుగుతుంది. ఈ సహకార సంఘాలు వ్యాపారాలలో శరణార్థులకు శిక్షణ యివ్వడం మాత్రమే గాక వ్యాపారానికి సంబంధించిన అన్ని విషయాలను గూర్చి శ్రద్ధవహిస్తవి. ఇంతేగాక తమ బాటాధనం సోదరులపై కోఆపరేటివ్ బ్యాంకుల నుండి ద్రవ్యం తీసుకోగలుగుతవి. ఈ విషయమై పశ్చిమ బెంగాలు ప్రభుత్వ సహాయం గూడా పొందుతారు.

జాతి విద్వేషవిధానం ఆత్మహత్యాసదృశము

కాంట్రబరీ ఆర్చిబిషప్పు హెచ్చరిక

కాంట్రబరీ, డిసెంబరు 25: క్రీస్తు భావించినట్లే క్రీస్తు మానవుడు ఉపయోగిస్తున్న శక్తికి సంఘర్షణ ఆఫ్రికాలో విచిత్రమైన రూపంలో కనిపిస్తున్నదని కాంట్రబరీ ఆర్చిబిషపు యిక్కడి ప్రసిద్ధదేవాలయతినమైన కాంట్రబరీ కథీడ్రల్ లో ప్రార్థనోపన్యాసం చేస్తూ అన్నారు.

"వివిధజాతులను వివిధ ప్రదేశాలలో ప్రత్యేకించే విధానము బలోపేతమవుతుంది, ఆఫ్రికన్లకూ గూడా ఆత్మహత్యా సదృశమైన ఒక్క డుపరిఫారమ్ చర్చి తప్ప తక్కిన అన్ని క్రైస్తవమత పీఠాలు భావిస్తున్నవి. ఓర్పు వున్నట్లయితే తూర్పుఆఫ్రికాలోనూ, మధ్య ఆఫ్రికాలోనూ విధానాలకు, శకలకు సరిఅయిన సమన్వయభావం కనుగొనే అనేక జాతులతో కూడిన సంఘంలో వివిధవర్గాలకు నిజమైన, స్థిరమైన భాగస్వామ్యము పుంజేయాత్రమును కనుగొనేఅవకాశం యిప్పటికీ ఉన్నది" అని ఆర్చిబిషపు ప్రకటించారు.

అంతకుపూర్వము హార్ బిజ్ జేను చర్చినుండి కేడియో ఉపన్యాసంచేస్తూ కమ్యూనిజము స్వతంత్ర ప్రపంచంపై విజయం పొందగలిగి నట్లయితే అది కమ్యూనిజము శక్తివల్ల అయివుండదని స్వతంత్ర ప్రపంచము యొక్క లోపాలవల్ల అయివుంటుందని ఆర్చిబిషపు అన్నారు.

మతాలకు తల్లి అయిన శైవమతం

సర్ కాంతియా వైద్యనాథన్ ప్రస్తుతి

విరుదునగర్, డిసెంబరు 25: 'శైవము భారతీయతాలకు తల్లి. భారతదేశంలో అన్నియుగాల్లో పుట్టిన, ముందుయుగాల్లో పుట్టబోయే ఋషులపట్ల, భక్తులపట్ల పూర్వాచార పరాయణులైన శైవ సిద్ధాంతులు ఉదారభావం చూపాలి' అని సింహళమంత్రి సర్ కాంతియా వైద్యనాథన్ ఈవేళ యిక్కడ ప్రచంచించారు.

శైవసిద్ధాంతి సమాజ 49 వ వార్షిక సమావేశంలో అధ్యక్షతవహిస్తూ శ్రీ కాంతియా ఇలా అన్నారు: కొంతమంది పండితులు 17 వ శతాబ్ద శైవ భక్తుడైన తాయుమానవర్ అద్వైతమును నిరసిస్తూవుండడం శోచనీయము. ఈ విషయంలో శ్రీ రమణమహర్షి నిర్ణయం, శైవవిజ్ఞానంలో పెరిగిన మహర్షి నిర్ణయం సునిశ్చితంగా లేదు. శ్రీ శంకర భగవత్పాదులు చేసిన పాపం ఆయన ఆ వాడు వాడు కభావ అయిన సంస్కృతిలో గ్రంథాలు, భాష్యాలు వ్రాయడమే. ఆయన చేరదేశస్థుడైన తిమళుడు. ఆ ప్రాంతం మళయాలమును అవలంబించకపూర్వం ఆయన జీవించాడు. ఆయన వ్రాసిన శైవగ్రంథాలను, శైవదేవాలయాలకు ఆయన చేసిన సేవను శైవపండితులు పరిశీలించదగుదురు. శ్రీ శంకరుని కీర్తిప్రతిష్ఠలు సాధారణ వివాదాలకు అతీతమైనవి. ఆయన ప్రచ్ఛన్నబౌద్ధుడని, మాయావాదియని, శూన్యవాది అని కొందరు చేస్తున్న ఆరోపణలు మహాప్రకోపకరమైన అయనమూర్తి మత్వానికి యెట్టి భంగమూ కలిగించజాలక పోయినవి.

శైవసిద్ధాంతమును గూర్చి ప్రపంచానికి తెలియజేయడానికి తమిళ పండితులు యెక్కువగా కృషి చేయవలసి వున్నది.

తమిళనాడులోని శైవదేవాలయంలో పూజాపునస్కారాలు తమిళంలో జరపాలని సర్ కాంతియా ఉద్బోధించారు.

భారతదేశంలోను, ముఖ్యంగా దక్షిణాదిని మతిద్వేషం కలుగుతున్నందుకు కొంతవరకు శైవపూర్వాచారపరాయణత్వమును, కొంతవరకు వారు పరిణామ మతిబోధ చేయకపోవడమును, నిమ్న జాతులను అంగీకరించకపోవడమని అన్నారు. ఈ మతిద్వేషాన్ని అరికట్టడానికి తీవ్రకృషి జరగాలని ఉద్బోధించారు.

సింహళము బందలి తమిళపండితులు శైవసిద్ధాంతిమునకు చేసిన సేవనుగూర్చి ఆయన ప్రస్తావించారు. రామాయణంలో రావణుడు శివునినుండి వరాలు పుచ్చుకొనుటకు తపస్సుచేశాడని వున్నది. ఇంకా అనేక యితర గ్రంథాలలోను, పురాణ వస్తువులలోనూ శైవ సిద్ధాంతి ప్రస్తావన వున్నదని అందరికీ తెలిసిందే.

మతపరమితమైనది కాదు

శైవం సంకుచితమతం కాదని ఉదారమైన మతమనీ, ప్రేమపైనను, సమానభావంపైనను అది ఆధారపడివున్నదనీ, ఇతర మతాలను రద్దుచేయడం అది నిరసించలేదనీ, ఐక్యమునకు కృషి చేసేందనీ పట్టిను ప్రారంభించిన శాసనసభ్యుడు [illegible] అన్నారు.

శాసనసభలలో న్యాయవాదుల పాత్ర

శ్రీ అనంతశయనం ఉద్బోధ

కాకినాడ (మధ్యభారత), డిశంబరు 26: శాసనసభలలోనూ, పార్లమెంటులలోనూ శాసనాలను న్యాయవాదులు ఆక్రమించాలని శ్రీ అభిప్రాయము. న్యాయవాదులకు స్వార్థంలేదు. కనుక సుపరిపాలనకు వారు తగిన శాసనాలు ప్రతిపాదించవచ్చు" అని లోక్ సభ డిప్యూటీస్పీకరు ఈవేళ ఇక్కడ ప్రకటించారు.

మధ్యభారత న్యాయవాదసంఘ షష్ఠమ వార్షిక సమావేశమును శ్రీయస్ అయ్యంగారు ప్రారంభిస్తూ ఇలా అన్నారు: న్యాయవాదులు స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖపాత్ర వహించారు. ఇప్పుడు సుదీర్ఘ కాలంగా స్వాతంత్ర్యాన్ని వారు రక్షించదగి వున్నారు.

వ్యక్తుల హక్కులను రక్షించాల్సిందే. కాని దేశభద్రతకు భంగం కలుగనివ్వరాదు. దేశక్షేమముకన్న భంగం కలిగించేవారిపట్ల న్యాయవాదులు సానుభూతి చూపరాదు.

న్యాయసంబంధమైన విషయాల్లో ప్రజలకు ఉచితంగా సహాయం చేయడానికి న్యాయవాదులు ఒకసంఘాన్ని యేర్పరచాలి. శాసనాలను పరిశీలించి, వాటిలోని లోపాలను ప్రభుత్వదృష్టికి తెచ్చి, అలోపాలను సవరించేటట్లు చేయడానికి వివిధ న్యాయవాద సంఘాలు (బార్ అసోసియేషన్లు) చిన్న కమిటీలను యేర్పరచాలి."

యాదవద్భారతి న్యాయమూర్తిదళము యాదవద్భారతి న్యాయవాద సంఘం ఏర్పరచాలనే నూతన తీర్మానకు సమ్మతి తమేనని ఆయన చెప్పారు. చిన్న పెద్ద హైకోర్టులను ఏకంచేసి హైకోర్టులకు జిల్లాకోర్టులకు న్యాయమూర్తులను పరాపరి న్యాయవాదులు నుండి రిక్రూట్ చేయాలనికూడా అయ్యంగారు సూచించారు.

ఈసభకు శ్రీ కృష్ణదీక్షిత్ అధ్యక్షత వహిస్తున్నారు.

ప్రజాభిప్రాయం తెలుసుకుంటాను

ముందు కార్యక్రమంపై శ్రీ శంకరరెడ్డి ప్రకటన

కర్నూలు, డిసెంబర్ 26: "సబబో, లేసబబో, సంజీవరెడ్డిగారికి నే నుండడం ఇష్టంలేదు. కాని, ప్రజల కిష్టమున్నదో లేదో నిర్ణయించవలసి యున్నది" అంటూ వాయకంటి శంకరరెడ్డిగారు నేడొక ప్రతికాప్రకటనలో ఉద్ఘాటించారు.

అందులో ఆయన ఇంకా ఇలా తెలియజేశారు: "కాంగ్రెసునుంచి విడిపోయిన వర్గాలన్నీ యిప్పుడు ఐక్య కాంగ్ర

రాష్ట్ర అభివృద్ధికి ప్రజా స్వామ్యపద్ధతుల పథకం

(1 వ పేజీ తరువాయి)

భావిస్తున్నాం. అయితే గత అనుభవం వల్ల దీన్ని పునః వ్యవస్థీకరించడం యోగ్యం అని అనిపించింది. దీన్ని ఇట్లు తీరిగి వ్యవస్థీకరణం చేసేటప్పుడు పూర్వం దీన్ని అమలు జరుపుతున్నప్పుడు కన్పించిన లోపములను, తల ఎత్తిన విపరిణామాలను నివారించవలసి వుంది.

ఈ మహాసంస్కరణలను సాధించాలని జాతియంతా ఉవ్విళ్లూరుతున్నది. ఈ మహా కార్యక్రమాన్ని చైతన్యస్ఫూర్తితో కొనసాగించవలసిన అవసరం అందువల్ల ఏర్పడుతోంది. అయితే దీన్ని ఇట్లా అమలు జరపడంలో కల్లు గీత పనివారికి కొన్ని సమస్యలు, కొన్ని కష్టాలు సంప్రాప్తం అవుతున్నాయి. ఇప్పుడు వాటిని నివారించడానికి తగిన చర్యలు అవలంబించాలి. అందువల్ల దీన్ని ఇట్లా పునః వ్యవస్థీకరిస్తున్నప్పుడు కల్లును పరిశ్రమలకుగాను వినియోగించి, సమాజానికి ఉపయోగపడే వస్తూత్పత్తిలో వినియోగించి, రాష్ట్రం అంతటా అటికృషులు తలెత్తకుండా చూచి, కల్లు గీతలో నిర్వ్యాపారత్వం అన్నది లేకుండా చూడాలని పథకాలు వేస్తున్నాం.

ఈ లోపల పనిలేని కల్లుగీతపని వారికి వెంటనే ఏదో ఉద్యోగాలు చూడవలసిన అవసరం వుంది. అవి కుటీరపరిశ్రమలు కూడ నన్నవి లో మొగులుతూనే వుంటాయి.

కుటీరపరిశ్రమల అభివృద్ధి

(4) కుటీర పరిశ్రమల అభివృద్ధి, పరిణామము : (ఎ) సంపూర్ణంగా వ్యావసాయికమైవున్న మన రాష్ట్రంలో కుటీర పరిశ్రమలకు ఎంతైనా ప్రాముఖ్యం వుంది. ఇది ఈపరిశ్రమలు వ్యవసాయం తర్వాత ఉద్యోగాన్ని కల్పించేందుకు అవకాశమైవున్నాయి. అందువల్ల వీటిని గూర్చి శ్రద్ధవహించి, ఇవి అభివృద్ధి చెందేటట్లు చూడాలని అనుకుంటున్నాం. అంతేగాక వీటికి సహాయం లభించేటట్లు, వాటి పరిరక్షణకు వీల్పాట్లు జరిగేటట్లు చూడటంగూడా మన కర్తవ్యంగా భావిస్తున్నాం. (బి) ఖాదీ, చేతిపనులు, చేనేతసంఘాల సహకారంతోను, ఇండియా ప్రభుత్వం వారి అండతోను, సిల్కు బోర్డు, నూనెగింజల కమిటీల వారి సలహా సంప్రదింపులతోను, ఈ పరిశ్రమలలో ఉద్యోగం ఎక్కువ అయ్యేటట్లు, వీటికి ముడిపదార్థాలు సులభం అయ్యేటట్లు, ఈ పరిశ్రమల వల్ల తయారైన వస్తువులకు మార్కెట్లు లభించేటట్లు, చూస్తాం. ఇందుకుగాను సహకారపద్ధతులమీదనే గాక, ప్రభుత్వపరంగా గూడా వ్యాపారం జరిగేటట్లు చూస్తాం. (సి) మన రాష్ట్రంలో లక్షలకొద్దీ జనానికి చేనేత పరిశ్రమజీవనాధారంగా వుంది. కాని మిల్లుల పోటీని తట్టుకోలేక బాధపడుతోంది. కాబట్టి కేంద్రం ప్రభుత్వంతో ఆలోచించి ఈ పరిశ్రమకు రోవతులు చీరలు ఉత్పత్తిలో కొంతభాగం కేటాయింపయ్యేటట్లు చూస్తాం. అంతేగాక, ఈ మగ్గాలకు సరపైన ధరలకు అన్ని నెంబర్ల నూలు సరఫరా అయ్యేటట్లు, చేనేత పనివారు సహకార సంఘాలుగా ఏర్పడేటట్లు, ఈ సంఘాల్లో చేరేవారికి ఉద్యోగం స్థిరంగా వుండేటట్లు చూడ్డంకోసం తగిన పనులు చేస్తాం. (డి) ప్రభుత్వం అవసరాలకు కావలసిన వస్త్రాలకు ఖాదీని చేనేత వస్త్రాన్ని కొనేందుకు ఏర్పాటు చేస్తాం. రాట్నంమీద నూలుతీయడం, చేతిమీద నేయడం, (ఖాదీ) మొదలైన పనులు సహకార పద్ధతుల మీద గ్రామంలో సహాయంతో కొనసాగేటట్లు చూస్తాం. కేంద్రం ఇట్టి గ్రామంలో ఇస్తోంది. ఇంతేగాక లక్షువుగా నూలు పడుకు కర్మాగారాలను పనివాళ్ళే వాటిని స్వంతంగా పడుపుకోవటట్లు ప్రారంభం చేయించి, నిరుద్యోగాన్ని నివారించి, వారు తీసే నూలును చేనేత వారికి సప్లయి అయ్యేట్లు గూడా చూస్తాం.

విద్య

(5) విద్యా విషయక సంస్కరణలు:-(ఎ) ప్రాథమిక విద్యావ్యాప్తి నిర్బంధంగాను, ఉచితంగాను కొనసాగేటట్లును, యువజనంలో అవిద్య తొలగేటట్లున్నూ, ఇండియా ప్రభుత్వ సహాయంతోను, ప్రజల సహకారంతోను పనిచేస్తాం. ఇదిగాక బేసిక్ విద్యావ్యాప్తి విషయమైగూడా మాకు శ్రద్ధవుంది. సర్వార్థసాధకోన్నత పాఠశాలలను కొనసాగించాలనికూడా ఆలోచనవుంది. ఈ ఉన్నత పాఠశాలల్లో శాస్త్రీయ వ్యవసాయం, దానికి సంబంధించిన విషయాలు బోధింపబడతాయి. (బి) పోతే ఈ పాఠ్యాంశాలు వున్నాయి. సామాజికంగాను, ఆర్థికంగాను వారి స్థితి బాగుపడేటట్లు చేస్తాం.

(6) జానపదాభివృద్ధి:-(ఎ) గృహవసతులు-మన జనపదాల్లో గృహవసతులు యింత హీనంగా వున్నదీ మాకు తెలిసిన విషయమే. అందువల్ల మేము గ్రామ నిర్మాణయోచనలకు ప్రాధాన్యం యిస్తున్నాం. సహకార పద్ధతుల మీద గృహనిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆశిస్తున్నాం. ముఖ్యంగా వ్యవసాయ కూలీలకు, గ్రామాల్లో పనిపాటలు చేసుకొనే వారికి తమకుగా ఇళ్ళ స్థలాలు లభ్యమై, యిళ్లు కట్టుకోడానికి వీలులేక బాట్లు కట్టేటట్లు చూడాలని ఆకాంక్షిస్తున్నాం. (బి) గ్రామపంచాయతీలు: గ్రామాలల్లో పారిశుద్ధ్యం సుఖప్రదం కావలందుకు అన్ని పద్ధతులను గురించిన్నీ విచారించి, అందుకు అయిన స్కీములను అమలుపరచాలని ఆతురతను వహించి పనిచేస్తున్నాం. అయితే ఇందుకు అస్కీములన్నీ ఆచరణదశకు లైవుంటేటట్లు చూచుకోవలసి గూడా వుంది. మన గ్రామాలనుచూస్తే అద్భుతమంచినీటి వనరులు కొరవడివున్నాయి, మురుగునీటి పారుదల సౌకర్యాలులేవు. వైద్యసహాయం లేదు. గ్రామ పారిశుద్ధ్యం అంతకన్నా నున్న. మరి జీవితానికి ఉల్లాసము, ఆనందము ఇచ్చే ఆటలు మొదలైన సమాజోల్లాస ప్రక్రియలు అసలేకన్పించవు. ఇప్పుడు వీటిని అన్నింటిని గ్రామాలలో అవతరింపచేయవలసి వుంది. ఇందుకుగాను మేము కృషి చేయదలచుకున్నాం.

గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి

గ్రామపంచాయతీలను, సహకార సంఘాలను, ఇంకా ఇతరమైన సంఘ వ్యవస్థలను ప్రోత్సహించి, ప్రభుత్వం వారు చేసేపనులకు ఆసమంగికంగా తగిన కార్యపద్ధతులను అవలంబించగల శక్తి జానపదులలో అభివృద్ధిఅయ్యేటట్లు చూడగలందుకు వీలుగా గ్రామాలను గురించిన్నీ విచారించి, అందుకు అయిన స్కీములను అమలుపరచాలని ఆతురతను వహించి పనిచేస్తున్నాం. అయితే ఇందుకు అస్కీములన్నీ ఆచరణదశకు లైవుంటేటట్లు చూచుకోవలసి గూడా వుంది. మన గ్రామాలనుచూస్తే అద్భుతమంచినీటి వనరులు కొరవడివున్నాయి, మురుగునీటి పారుదల సౌకర్యాలులేవు. వైద్యసహాయం లేదు. గ్రామ పారిశుద్ధ్యం అంతకన్నా నున్న. మరి జీవితానికి ఉల్లాసము, ఆనందము ఇచ్చే ఆటలు మొదలైన సమాజోల్లాస ప్రక్రియలు అసలేకన్పించవు. ఇప్పుడు వీటిని అన్నింటిని గ్రామాలలో అవతరింపచేయవలసి వుంది. ఇందుకుగాను మేము కృషి చేయదలచుకున్నాం.

గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి

గ్రామపంచాయతీలను, సహకార సంఘాలను, ఇంకా ఇతరమైన సంఘ వ్యవస్థలను ప్రోత్సహించి, ప్రభుత్వం వారు చేసేపనులకు ఆసమంగికంగా తగిన కార్యపద్ధతులను అవలంబించగల శక్తి జానపదులలో అభివృద్ధిఅయ్యేటట్లు చూడగలందుకు వీలుగా గ్రామాలను గురించిన్నీ విచారించి, అందుకు అయిన స్కీములను అమలుపరచాలని ఆతురతను వహించి పనిచేస్తున్నాం. అయితే ఇందుకు అస్కీములన్నీ ఆచరణదశకు లైవుంటేటట్లు చూచుకోవలసి గూడా వుంది. మన గ్రామాలనుచూస్తే అద్భుతమంచినీటి వనరులు కొరవడివున్నాయి, మురుగునీటి పారుదల సౌకర్యాలులేవు. వైద్యసహాయం లేదు. గ్రామ పారిశుద్ధ్యం అంతకన్నా నున్న. మరి జీవితానికి ఉల్లాసము, ఆనందము ఇచ్చే ఆటలు మొదలైన సమాజోల్లాస ప్రక్రియలు అసలేకన్పించవు. ఇప్పుడు వీటిని అన్నింటిని గ్రామాలలో అవతరింపచేయవలసి వుంది. ఇందుకుగాను మేము కృషి చేయదలచుకున్నాం. (బి) ఇంకా ఇట్లాగే కిడింపే ఇతరుల యొక్క భారమండి విముక్తిని కల్పించదలచుకున్నాం. (సి) వెనకబడిన జాతుల వారికి విద్యా సౌకర్యాలు, సమాజ సౌకర్యాలు, వృత్తి సౌకర్యాలు, అర్థ సౌకర్యాలు అభివృద్ధి అయ్యేటట్లు చూచి వారికి ఈ అన్నిరంగాల్లోను మంచి అవకాశాలు లభించేటట్లు పనిచేయ దలచుకున్నాం.

(10) అవినీతి నిరోధకలాపం:-పరిపాలనలో అన్నిశాఖలలోను అవినీతి నిర్మూలనకు దక్కుమైనట్టివన్నీ, క్రమమైనట్టి చర్యలు తీసుకుంటాం.

జలమార్గాలలో రవాణా సౌకర్యాలు

(11) జలమార్గాలలో రవాణా సౌకర్యాలు:- మేము ఈ దిగువ అంశాలను గురించి శ్రద్ధవహిస్తాను (ఎ) కాలువగట్టులను విస్తరించి, బలపరిచి రోడ్లు వేస్తాం; వీటిని గూడా రోడ్డు రవాణా క్రింద ఉపయోగిస్తూ, కాలువలు, రోడ్డు, మీద కొనసాగే రవాణా అంతా ఒక క్రమంలో జరిగేటట్లు అనుసంధానాన్ని కుదురుస్తాము (బి) చిన్న రేవుల అభివృద్ధి, ప్రభుత్వపు గిడ్డంగులు, రవాణా, అదిగాగల అంశాలు గూడా ఈ కార్యక్రమంలో వున్నాయి. (సి) చేపలు పట్టే వృత్తిని అవలంబించిన వారి జీవితి మార్గం బాగుపడేటట్లు చూడటం, అటవులలో ఉత్పత్తి అయ్యే సరుకును సంరక్షిస్తూ, ఈ అడువులను అతితాయి జనం పాడు చేయకుండా చూడటం, మొదలైనవి గూడా ఈ కార్యక్రమంలో వున్నాయి.

(12) మంద పరిశ్రమల అభివృద్ధి:- ఈ పరిశ్రమలను గురించి మేము చేయదలచుకున్న పని ఇది. (ఎ) గడ్డి గ్రాసములను పెంచడం, పండడం సౌకర్యాలను అభివృద్ధి చేసి, ఈ మంద పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తూ సహకారసంఘాలు, పశువైద్య సౌకర్యాలు సమకూరేటట్లు చూస్తూ, కార్యాలు నెరవేరుస్తాం (బి) కూరలు, కాయలు పళ్లు, పేసి పెంచేవారికి వాటికి అమ్మేవారికి సహాయం చేకూరుస్తాం.

(13) అమ్మకాల పన్నును క్రమబద్ధంచేసి, వరకులకు అనవసరమైన కష్టాలను తొలగించుతాయి.

ఉద్యోగస్థుల విషయమై శ్రద్ధ

(14) ఉద్యోగాలు, ఉద్యోగ పరిస్థితులు బాగుపడేందుకు గాను మేము ఈ పద్ధతులను అనుసరించ పోతున్నాం (ఎ) సంఘంలో అన్నివర్గాల వారికిన్నీ, ముఖ్యంగా వెనకబడివున్న వారికి ఉన్నతస్థానాలకు విద్యను గడించేందుకు, ప్రభుత్వంలో ఉద్యోగాలు సంపాయించుకునేందుకు సమాన అవకాశాలను కల్పిస్తాం. (బి) మంచిపరంపరయా ఉద్యోగం చేస్తున్న సేవ కావలి యొక్క ప్రీతికరతలను బాగుపరచదలచుకున్నాం. (సి) వ్యవసాయం, గోడౌన్ నిర్మాణం, కాల్వల త్రవ్వకం, ఇంకా ఇట్టివే ఇతర కృషులలో వున్న కూలీలకు గూడా పనివారల పరిహారచట్టం వేతనాల చెల్లింపు చట్టం, మొదలైన వాటిని పట్టించదలచుకున్నాం. అవసరమైతే, ఇందుకు గాను వీటిని సవరించడానికి గూడా మేము సిద్ధపడివున్నాము, (డి) సాక్ గజెటెడ్ ఉద్యోగులు, గ్రామోద్యోగుల సీతిగతులను బాగు చేయడం గూడా మా కార్యక్రమంలో ఒక భాగం.

(15) భూమి అపహారం :-ఈ అపహారంవల్ల పడిపోయిన మట్టిని త్రవ్వి ఎత్తడానికి, ఈ అపహారం సంప్రాప్తం కాకుండా రైతులు చేసే కృషికి సహాయం చెయ్యడానికి మేము పూనుకోదలచుకున్నాం.

(16) రోడ్డు మోటారు రవాణాను క్రమబద్ధం చెయ్యడానికి మేము ప్రయత్నం చేస్తాము. ఇందుకుగాను ప్రభుత్వము తానై పూనుకోవచ్చు! లేదా సహకార పద్ధతులను అనుసరించవచ్చు. ఇంకో మార్గం ఏమటంటే లైసెన్సులు ఇవ్వడం; ఈ ఇవ్వడంబంధు ప్రీతి, పక్షపాతం, అనీతి లేకుండా చూచుకోవాలి. పోతే మోటారు రవాణా పనివారలకు ప్రావిడెంటుఫండు సౌకర్యాన్ని ఏర్పాటు చెయిస్తాం.

రాష్ట్ర వ్యవసాయబోర్డు

(17) రాష్ట్ర వ్యవసాయ బోర్డు ఒకటి రైతుల ప్రతినిధులతో ఏర్పాటై రైతుల విషయమై ఏమున్నా పనులు చేయబోతుంటే, వారితో ప్రభుత్వం సంప్రదించేందుకు వీలుగా వుంటేటట్లు రైతుల సహాయంతో కృషి చేయదలచుకున్నాము. ఇట్లా కార్మికుల విషయంలో ఇటువంటి సంఘం ఏర్పడ్డం మంచిదని మేము భావిస్తున్నాం. ఈ పనులు రైతులకు, కార్మికులకు సహాయం చేయడం నిమిత్తం చేయదలచుకున్నాం.

(18) (ఎ) కార్మిక తగాదా పరిష్కార యంత్రాంగాన్ని స్థాపించి, సామాజిక శాంతిసయోధ్యలను సురక్షితంగా వుంటేటట్లు చూస్తాం. (బి) సమాజ శాంతిని రక్షించేందుకు గ్రామరక్షకులను, పౌరరక్షకులను ఏర్పాటు చేస్తాం.

(19) కార్మికులయం, రైతులయం, చైతన్యములవారియం, కార్మికులను సంరక్షించేందుకు, వారికి సలహాలు చేయదలచుకున్నాం. (ఎ) పరిశ్రమలలో పనిచేసే కార్మికుల యొక్క సమస్యలను గురించేందుకు, వారి స్థితిగతులు బాగుపడేందుకు మేము తగిన చర్యలు అవలంబిస్తాం. వారికి మంచి గృహవసతి ఇంకా ఇతరమైన సౌకర్యాలు లభ్యమయ్యేందుకు గాను పనిచేస్తాం. (బి) భూమిలేని రైతులకు, పనివారలకు తగినట్లు బాధానివారణ పాయాలను అమలుపరుస్తాము.

(20) భూములులేని పనివారలకు బంజరు భూములను గ్రాంటుచేయిస్తాము. ఈ బంజరుభూముల మంజూరు పద్ధతిని, ప్రాజెక్టులక్రిందవుండే ప్రభుత్వం భూములు ఆక్రమించడంతిని క్రమబద్ధం చేస్తాము.

నీటివసతుల అభివృద్ధి

(21) నీటివసతులు బాగా లభ్యమయ్యేందుకు ఇరిగేషను, పంపులు, మురుగుపారుదల మొదలైన పనులలోను, చేపలుపటడం, మందపరిశ్రమలకు దిగడం మొదలైన పనులలోను, వరులు, మురుగుకాల్వలు గొట్టంబావులు మొదలైనవాటినుండి నీటిని ఉపయోగానికి తెచ్చుకొనే విషయంలోను రైతులు సహకారపద్ధతులను అనుసరించి పని చేసేందుకు ప్రోత్సాహాన్ని ఇస్తాం.

(22) మనుష్యులకు, పశువులకు అన్నిరకాల వైద్యపద్ధతులను అనుసరించిన్నీ వైద్యసహాయం లభ్యమయ్యేటట్లు చూడడానికి డిస్పెన్సరీలను రాష్ట్రం అంతటా సెలకొల్పుతాం. కుటుంబనియోజనం, శిశుసంరక్షణం మొదలైనవాటికి గూడా ప్రోత్సాహాన్ని ఇస్తాం.

(23) గ్రామీణులలో చేతి పనుల వారికి శిక్షణ యేర్పాటు చేయడమే గాక, లేబర్ ఎక్స్ఛేంజ్‌లను నెలకొల్పుతాము.

సంస్కృతి విషయమై శ్రద్ధ

(24) విద్యార్థులు కల్చరల్ క్లబ్బులు, లైబ్రరీలు, డిబేటింగ్ సొసైటీలు, పెట్టుకొని సాంస్కృతికోత్సవాలు, యాత్రలు చేసే ఏర్పాట్లు చేస్తూ వారికి సమధికోత్సాహాన్ని చేకూరుస్తాం. రైతు యువకులకు శాస్త్రీయ వ్యవసాయంలో శిక్షణ తరగతులను నడిపిస్తాం.

(25) పాఠ్యక్రమాల ప్రచురణము, సరఫరాలను క్రమబద్ధంచేసి, వాటి ఖరీదులు తగ్గేటట్లు చూస్తాము.

ఆవడి కాంగ్రెస్‌లో ప్రతినిధుల ఏర్పాట్లు

మదరాసు, డిశెంబర్ 26 : ఆవడి కాంగ్రెసుకు భారతదేశ నుంతటనుండి విచ్చేసే ప్రతినిధులకు ఆహ్వానసంఘము వారు మనఃపూర్వక స్వాగతం తెలుపుతూ మహాసభ ఏర్పాట్లకు సంబంధించిన యీ క్రింది వివరాలను తెలియజేస్తున్నారు.

ఆవడి మదరాసునుండి 12 మైళ్లి దూరంలో ఉంది. మదరాసు సెంట్రలు నుండి రైళ్లలో అక్కడికి పోవచ్చును. ఆవడికి మరి మూడు రోడు మార్గాలు కూడా యున్నవి. రైలు బండి ప్రతినిధుల మకాము ముఖద్వారం వరకు పోతుంది.

ప్రతి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల వారికి నీటివసతులు, నిత్యకృత్యాల వసతులతో అనుకూలమైన బసలు అమర్చబడియున్నవి. ఇందులో బసచేయటానికిమనిషి ఒకటికి రూ॥ 5 చొప్పున చెల్లించవలసి ఉంటుంది.

పటుంబాలకు ప్రత్యేక బసలు కూడా కొన్నియున్నవి. వీటియందు వలుగురు బసచేయవచ్చును. దీనికి రూ 100 ఛార్జి పుచ్చుకోబడుతుంది. మందుగా దరఖాస్తులు పెట్టుకొనే వారికి ప్రధానంగా యితర రాష్ట్రాల నుండి వచ్చేవారికి యివ్వబడుతుంది. ఈ బసలను తీసుకోదలచేవారు వందరూపాయల అడ్వాన్సుతో 1955 జనవరి 7 వ తేదీలోగా ఆహ్వాన సంఘానికి దరఖాస్తు అందజేయాలి.

ఈ బసలలోనుండేవారికై ప్రత్యేక భోజనవసతి కలుగజేయటానికి ఏర్పాటు జరుగగలదు.

ఆవడి కాంగ్రెసు మకాములో ఉత్తర హిందూస్థానం దాక్షిణాత్య భోజనాల ఏర్పాట్లు ఉండగలవు. ఇవేగాక అనేక హోటళ్లుకూడా సమీపంలోనే ఉన్నాయి.

జనవరి మాసమున మదరాసు వాతావరణము సమశీతోష్ణముగ నుండగలదు. ఎండవేడిమి 85-86 డిగ్రీలకు మించదను అల్పోష్ణము 67-68 డిగ్రీలు అయిఉంటుంది. మహాసభకు వచ్చేవారు పగటి వేళలో ఉపయోగానికి కావలసిన నూలుబట్టలనే ఎక్కువగా వెంట తీసుకొని రావచ్చును.

రైల్వేస్టేషనువద్దను విమానాశ్రయం వద్దను వాలంటీర్లు హాజరై ప్రతినిధులు కాంగ్రెసుమకాము చేరుటకు సహాయపడగలరు.

ఆవడి కాంగ్రెసుకు వచ్చేవారు తమరాక మేదీ ముందుగా ఆహ్వాన సంఘంవారికి తెలియజేయడం మంచిది.

ఆవడికి ప్రయాణ సౌకర్యాలు

మదరాసు, డిశెంబరు 26 : ఆవడిలో రాబోవు జనవరి మాసమున జరిగే అఖిల భారత కాంగ్రెసు మహాసభ స్థలానికి ప్రయాణీకులను చేరవేసేందుకు బస్సులకు తాత్కాలిక లైసెన్సులను 7 రోజులకుపైగాను 30 రోజులకు మించని కాలానికి యిచ్చేందుకు మదరాసు ప్రభుత్వం ఉత్తరవు చేసియున్నది. యీ తాత్కాలిక లైసెన్సు పన్ను (డ్రైవరు కండక్టరు మినహా) బస్సులందు కూర్చొని ప్రయాణంచేసే ప్రయాణీకుల ప్రతి స్థానానికి రూ. 5 చొప్పున చెల్లించవలసియుండును.

ఇండియన్ స్టైరిలైజర్స్ సంఘం

మైసూరు యూనివర్శిటీ రేవు 27 వ తేదీ మా. 8.30 గం. శ్రీమనుకల్ రంగరాజన్ ఆధ్వర్యంలో జరుగుతుంది.

తిరుపతి - బెంగుళూరు బస్సు సర్వీసు

జనవరి 1 నుంచి ప్రారంభం

తిరుపతి, డిసెంబరు 24 : తిరుమల తిరుపతి దేవస్థానము మైసూరు ప్రభుత్వముకలసి, యాత్రికుల సౌకర్యార్థం బెంగుళూరు తిరుపతి పట్టణాలమధ్య బస్సుసర్వీసు నిర్వహించడానికి సంబంధించిన యేర్పాటు నిన్న పూర్తిచేయబడినది. జనవరి 1 వ తేదీనుంచి సర్వీసు ప్రారంభమౌతుందని తెలియవచ్చింది.

తిరుపతిలో విపరీత వర్షం

తిరుపతి, డిసెంబరు 24: వాంగోజులబట్టీ, యిక్కడ వర్షం బాగా కురుస్తున్నది. ఈ ఋతువులో వర్షం కురవడం అరుదు. ఈ వర్షంయూలంగా, యిదివరకే నిండిఉన్న చెరువులు తెగిపోతే పేమోనని భయపడుతున్నారు. క్రితం రాత్రినుంచీ వర్షం విపరీతమైంది.

మదరాసు సంగీత పరిషత్సమావేశం

మదరాసు, డిసెంబరు 26 : పైనమూ వేళం యాజమాన్యమున రేపు 27 వ తేదీ పా. 3 నుండి 4 30 గం. పి. యస్. హైస్కూలులో శ్రీ కే. ఆర్. గణపతి (వేణుగానం). టి. యల్. గణపతి (ఫిడేలు) వి. వాగరాజన్ (మృదంగం) కచ్చేరి జరుగుతుంది. సా. 5-30 గ. నుండి రాత్రి 8-30 గం. వరకు సుందరేశ్వరరావు హాలులో శ్రీ కె. మృదంగపాణి శ్రీనివాసఅయ్యర్ (గాత్రం) కే. యస్. పాపా వెంకటరామయ్య (ఫిడేలు) పళని సుబ్రహ్మణ్యంపిళ్లై (మృదంగం) కోదండరామయ్యర్ (ఘటం) రాత్రి 9-30 నుండి 11-30 గం. వరకు శ్రీ యస్. బాలసుందర్ (వీణ) లాల్గుడి జయరామయ్యర్ (ఫిడేలు) వేలూరు రామభద్రన్ (మృదంగం.)

ఆంధ్ర బాలానందసంఘం సంగీతపోటీ

మదరాసు, డిసెంబరు 26 : ఆంధ్ర బాలానందసంఘం సంగీతపోటీలు రేపు 27 వ తేదీ ఉ. 8-30 గం. రాయపేట శ్రీపురంవీధి నెం. 16 గృహంలో జరుగగలవు.

ఆంధ్రప్రభుత్వ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ బి. ఆర్. సోమయాజులు గారు యీ దినం ఉదయం కర్నూలు నుండి మదరాసు వచ్చారు.

శాంతిసభ

మదరాసు, డిశెంబరు 26 : ఆసియా వైశ్యత శాంతిస్థాపనకై అఖిల భారత కాంగ్రెసు సమావేశం డిశెంబరు 30 వ తేదీ ఉదయం 10 గం. ఆర్మీనియన్ వీధియందలి సెంట్ మేరీస్ హాలులో ప్రారంభింపబడుతుంది. ఈ మహాసభ డిశెంబరు 31 జనవరి ఒకటి రెండు తేదీలకూడా సాగుతుంది. సెహూల్ - చాపందసూత్రములు బలపరుచబడును.

డా॥ కిచ్‌లూ గారు యీ మహాసభాధ్యక్షుడు రేపు 27 వ తేదీ ఉదయం 8 గం. సెంట్రలుస్టేషనులో దిగుతారు. వారికి స్వాగతం ఇవ్వబడుతుంది. మదరాసు శాంతి కమిటీవారు రేపు 27 వ తేదీ 10 గం. సెంట్రల్ స్టేషనులో చైనా సాంస్కృతిక రాయబారానికి కూడా స్వాగతి మిస్తారు.

శాంతి మహాసభకు డా॥ కిచ్‌లూ, జనరల్ సోకే, పండిత ఓంకార్ నాథ్ తాకూర్, పండిత సుందరలాల్, డా॥ ముల్కరాజ్ ఆనంద్, ఎ. కే. గోపాలన్, డా॥ జే. సి. కుమారప్ప, ప్రొ. డి. డిశోపాంబిగార్లు గాక విదేశాలనుండి సౌహార్ద ప్రతినిధులుగా ప్రొ, జే. డి. బెర్నాల్ (బ్రిటన్) డా॥ ఆండ్రీ అండ్రియన్ (స్వీడెన్) మిసిస్ జెస్సీ స్ట్రీట్ (ఆస్ట్రేలియా) గార్లుకూడా హాజరౌతారు.

ప్రతిరోజు సాయంత్రము కళాప్రదర్శనాలుకూడా జరుగుతవి.

కాశ్మీర్‌పై పాక్ ప్రధాని ప్రకటన

[1 వ పేజి తరువాయి]

నాశ్రేయానికి వచ్చారు. అప్పుడు యీ సమావేశం జరిగింది.

ప్రధాని సెహూల్ టాపులేని సెడాన్ కారులో విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయం గేటుదగ్గర ఆ కారును ఆపి పళ్ళను బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రధాన మంత్రికి ఆలీ దంపతులు అక్కడనేవున్న వృత్తాంతాన్ని తెలియజేశారు. అప్పుడు శ్రీ సెహూల్ తాను అక్కడికే పోతున్నాను అని కారుదిగి పాక్ ప్రధాని నిలబడివున్న చోటికి బయలుదేరారు. మరువిమానంలో వాళ్లిద్దరు ఒకరి ఎదురుగా ఒకరు పలుకరించుకుంటు నిలబడ్డారు. ప్రధాని సెహూల్ ఆలీ దంపతులను చిరునవ్వు నవ్వుతూ పల్కరించారు. విమానం ఎందుకు ఆగిపోయిందని అడిగారు. ఆలీ తన విమానంసంతి చెప్పారు. ఆ అనంతరం ఆ యిద్దరు తమ సామానులను పరిశీలించుకున్నారు. ఆ పిమ్మట ఫోటోగ్రాఫర్లు ఇద్దరిని ఫోటోలు తీశారు.

ఆలీ, ఆయనభార్య శ్రీమతి మీనాక్షి, డా॥ సుహ్రావర్దీ మున్నగువారు పల్కరించారు.

8 గంటలకు ప్రధాని సెహూల్ విమానం బయలుదేరింది. అనంతరం ఆలీ ఎయిర్‌కండిషనింగ్ లో మాట్లాడుతూ సెహూల్ కలుసుకున్నప్పుడు ఎప్పుడూలాగానే వుంటుందని అన్నారు.

తెలంగాణా గ్రామోద్యోగుల కోర్కెలు

ప్రభుత్వం చెవినివేసుకోకపోతే సమ్మెసాగించే సూచన

హైదరాబాదు, డిసెంబరు 26 : తమ కోరికలను తీర్చుకొనే విషయంలో ప్రజాస్వామిక పద్ధతులన్నీ విఫలమైపోతే సమ్మెసాగించడానికి తమ సంఘం నిశ్చయించుకొన్నట్లు తెలంగాణా గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు కందిబండ రంగారావుగారు సూచించారు. ఇకముందు తీసుకోవలసిన చర్యనుగురించి నిర్ణయించడానికి సంఘ కార్యవర్గం త్వరలోనే హైదరాబాదులో సమావేశం కానున్నది. గ్రామోద్యోగులు పరిపాలన పాలిటికి వెన్నెముకవంటివారనీ, వారి గనక సమ్మెసాగిస్తే ప్రభుత్వమంతా స్తంభించిపోతుందనీ రంగారావుగారు చెప్పారు. ప్రభుత్వం ఈ విషయంలో వ్యాయాన్ని పరిశీలించి కర్తవ్యం నెరవేర్చగలదని ఆశించారు. (స్వ. వి.)

పెన్నాడధాన్యం లూటీకేసు

12 మందిపై చార్జిషీటు

భీమవరం, డిసెంబరు 25 : ఈ తాలూకా పెన్నాడ అగ్రహారంలో నవంబరు 19 వ తేదీ రాత్రి శ్రీమాన్ ఎన్. ఎన్. పి. సింగరాచార్యులు అయ్యవార్లంగారి గోదాములలోని ధాన్యం లూటీచేయబడిన సందర్భంలో పోలీసువారు, ఎన్. ఎన్. పి. శ్రీనివాసాచార్యులు, యం. పరశురాముడు, వి. హరిలింగం, టి. సత్యనారాయణ, వి. సత్యనారాయణ వి. కృష్ణమ్మ అనువారలను, మరో ఆరుగురిని అరెస్టుచేసి, వి. పి. సి 395 సెక్షన్ క్రింద, స్థానిక సబ్ డివిజనల్ మేజస్ట్రీటు కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేశారు.

కేసు 29 తేదీకి వాయిదా వేయబడింది. లూటీ అయిన ధాన్యం పట్టుబడినట్లు తెలుస్తున్నది. స్వ. వి.

విశ్వబ్రాహ్మణ సభ వాయిదా

విజయవాడ, డిశెంబరు 24 : ఈ నెల 26,27, తేదీలలో జరుగునని లోగడ ప్రకటించిన, ఆంధ్రరాష్ట్ర విశ్వబ్రాహ్మణ మహాసభలు జనవరి 19 తేదీకి వాయిదా వేయబడినవని ప్రధాన కార్యదర్శి శ్రీ సర్వసిద్ధి సూర్యనారాయణగారు తెలుపుతున్నారు.

తగరపు వలసలో కమ్యూనిస్టు ప్రచారం

భీమునిపట్నం, డిశెంబరు 21 : భీమునిపట్నం తాలూకా కమ్యూనిస్టు పార్టీ అధ్యర్యాన జె. వి. కె. వల్లభరావుగారి అధ్యక్షతన తగరపువలస సంతి మైదానంలో ప్రచారసభ 18 వ తేదీన జరిగింది.

బసవ పున్నయ్యగారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు గెలిస్తే, వారిని అధికారంలోని రానివ్వమని కొందరు కాంగ్రెసు ప్రముఖులు చెబుతున్నారని, సెహూల్ అంతా తెలివితక్కువ పనికి పూనుకోరనీ వివరించారు.

మేము అధికారంలోకి వచ్చే పక్షంలో కేంద్రం ఆంధ్రకు సహాయపడకపోతే, దాదాపు మన రాష్ట్రంలో వసూలయే 30 కోట్ల ఎక్సైజుపన్ను రాష్ట్రంలోనే వినియోగిస్తామనీ, కేంద్రానికి వెళ్ళదనీ చెప్పారు.

తాము అధికారంలోకివస్తే, పోలీసు సిబ్బందిని తగ్గించమనీ అన్నారు. కమ్యూనిస్టు అభ్యర్థులకు ఓట్లిమ్మని అభ్యర్థించారు.

గుజ్జు రామునాయుడుగారు మాట్లాడారు. వల్లభరావుగారు ఎన్నికలకై కార్మికులు రెండురోజుల జీతం విరాళంగా ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. (స్వ. వి.)

గడేకల్లులో కాంగ్రెసు ప్రచారం

గుంతకల్లు, డిసెంబరు 23: గడేకలులో కాంగ్రెసు బహిరంగసభ వారిపి రెడ్డిగారి అధ్యక్షతన నిన్న జరిగింది. వాల్మీకులు, హరిజనులు తదితరులు సుమారు 1500 మంది వచ్చారు. ఆర్. భీమిరెడ్డి, మేటి భీమనగౌడు, శివరామరెడ్డిగారలు వేదికపై ఉన్నారు. రామాంజనేయులుగారు కూడా వచ్చారు. సందా నారాయణప్ప, రాజారాంగార్లను, తదితరులను పూలమాలలతో అలంకరించారు.

టి. ఎస్. ముద్దిలేటయ్య, జి. గురప్ప, జి. ఆర్. లింగంగారులు కమ్యూనిస్టులను ఓడించవలసిన అవసరాన్ని వివరించారు.

సందా నారాయణప్పగారు కాంగ్రెసు చేసిన పనిని వివరించారు. రాజారాంగారు హరిజనులకు కాంగ్రెసు చేసిన పనిని వివరించి, కాంగ్రెసునే బలపర్చమని కోరారు.

కడపజిల్లాలో కలరా

కడప, డిసెంబరు 25: కలర

రాష్ట్రవార్తలు

బందరు

స్థానిక హిందూ హైస్కూలు విద్యార్థులకు పాటి ఆటలజట్టుల తేదీనంతరం క్రైస్తవమిషనరీ సంస్థ జి. ఎ. స్థలంగా అన్యాక్రమ జర్గిన పథిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచి పెటబడ్డాయి. అన్యాక్రమం ఆటలలో హెచ్చుమంది పాల్గొన్నారనీ, భావిపౌరులు కావున్న యీ బాలబాలికలు శరీరసౌష్ఠవమును వృద్ధిచేసుకోవలసిన ఆవశ్యకతని హెచ్చు గాయున్నదనీ, హెచ్చరించారు. శ్రీ పి. వెంకటలక్ష్మంగారి కృతజ్ఞతావందనములతో సభ ముగిసింది.

"తెలుగు మోహితీ సమితి" వారి యాజమాన్యమున స్థానిక పురమందిరంలో 12 వ తేదీ నాటకాలు సాహిత్యసభ జరిగింది. సభకు "త్రివేణి" సహాయ సంపాదకులైన శ్రీ మొ. వి. శివరామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ తుల్లపాటి వంశీయ కుటుంబ రావుగారు "పత్రికా సందేశ" అను శీర్షికపై ఉపన్యసించారు.

మంచాల్ల

డిశంబరు 16 వ తేదీ శ్రీ పాటి శ్రీరాములు వర్ధంతోత్సవము పురస్కరించుకుని ఈ గ్రామములోని శ్రీ ఎ. కె. పి. హైస్కూల్. ఇ. స్కూలువారు శ్రీ పాటి శ్రీరాములుగారి పటమును బండిపై అలంకరించి ఊరేగింపు జరిపారు. కాత్రి శ్రీ బాపనపల్లి వెంకట సుబ్బయ్యగారిచే రచించబడిన "శ్రీ పాటి శ్రీరాములు జీవితచరిత్ర" బుర్రకథ శ్రీ కూరాకుల పాపారావు దళమువారి గ్రామ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శేషా నవ స్వామిగారి అధ్యక్షతన జరిగిన సభలో చదివబడెను.

నరసరావుపేట

స్థానిక డైమెండుజ్యూబిలీ పౌర మందిర కార్యనిర్వాహకవర్గ ఎన్నికలలో శ్రీ పాటిమల్లి కృష్ణదాసు, మక్కొల కనకయ్య సహాయగార్లు అధ్యక్షు, కార్యదర్శులుగా మరి 7 గురు సభ్యులుగ ఎన్నుకోబడినారు.

ఒంగోలు

ప్రతి ప్రాంతంలోనూ బాలానందసంఘాలను నెలకొల్పి వారం వారం వినోద కార్యక్రమాలనూ, గ్రంథాలనూ ఏర్పాటు చేయవలసినదిగా ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగసభలో న్యాయపతి రాఘవరావుగారు యువకులకు విజ్ఞప్తిచేశారు. పరామర్శకానికి శ్రీమతి ఎ. చిన్నగంటమ్మ అధ్యక్షత వహించారు. భారత ప్రభుత్వానికి చెందిన పంచవర్ష ప్రణాళికా ప్రచారశాఖ (సమాచారం) తీసుకొచ్చిన రావుగారు "పంచవర్ష ప్రణాళిక"ను వివరించే ఒక ఫిల్మును ప్రదర్శించారు. విజయవాడ హైపేటర్ వారుకోప్పరపు సుబ్బారావుగారు వ్రాసిన 'మనవారు' అనే బాలకథ ప్రదర్శించారు.

ఒంగోలు తాలూకా బసవన్న పాలెములో 90 మంది పథ్యులతో బహుభార్య నిషేధక పరామర్శ సంఘమును రిజిస్టరు చేయించారు. పరామర్శకానికి కార్యక్రమాలాధికారి ఆర్. సీతాపతిరావుగారు ఆ సంఘానికి ప్రారంభోత్సవము జరిపారు. ఇటువంటి సంఘాల ఉపయోగములను ఆయన ఆ సందర్భములో వివరించారు.

గుడివాడ

కందివాడ, జవార్దనపురం, సిద్ధాంతం, కొజ, గ్రామాల ప్రజాసోషలిస్టు కార్యకర్తలు, అభిమానులు పరిణతిలో పాల్గొని పార్టీవిధిని పరామర్శించారు.

కావలి

కావలి బోర్డు హైస్కూలులో సాహిత్యపరిషత్ వారి యాజమాన్యమున శ్రీ మునిసూర్యం పరమేశ్వరరావుగారు యీ నెల 12 వ 'వాస్తవ రచన' అను విషయమును గురించి రెండుగంటలపేపు ఉపన్యసించి సభ్యులను కడుపుబ్బ నవ్వించారు. శ్రీ నరసింహారావుగారి ప్రతిభావిశేషమును గూర్చి శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారును, శ్రీ పిడాడ రామస్వామిగారును కొనియాడారు. కార్యదర్శి శ్రీ కేసరి సుందరరామశర్మగారి వందన సమర్పణముతో సభ ముగిసింది.

జంషెడ్‌పురము

ఆంధ్రభక్త, శ్రీరామ మందిరములో ఉదయం రుద్రాభిషేకము, భజన, శ్రద్ధాంజలి, జరిగినవి.

సాయంకాలం ఆంధ్రనాటక సాహిత్యసంఘ భవనమున జరిగిన స్మృతి సభకు పురప్రముఖులందరు విచ్చేశారు. శ్రీ తాళ్లూరి భాస్కరనారాయణమూర్తిగారు అధ్యక్షులవహించారు. శ్రీయుతులు ఓరుగంటి గోపాలం, భాగవతుల శేర్మ, కొరిపి వెంకటరామమూర్తి, అబ్బూరి సుబ్రహ్మణ్యం చిందాడ నారాయణరావు, బిజల కోటిదాసు ప్రభృతులు శేషువిషయము, ఈ సభ్యవములు గావించారు. అమరజీవి శ్రీరాములు ఆత్మశాంతికై నిండుసమిషములు మౌనము పాటింపబడినది.

పంకాయలపాడు

పంతిరావూరుఫింక్రా, పంకాయలపాడు గ్రామములో యీ నెల 11 వ తాష్టమితిలో కాంగ్రెసుకార్యదర్శి శ్రీ జె. వి. రెడ్డిగారి అధ్యక్షతన కాంగ్రెసు ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రప్రథమంగా ప్రారంభించబడినది. కాంగ్రెసుజండా పూరేగింపు, ప్రతిష్ఠాపనలు జరుపబడినవి. గ్రామ ప్రజలందరు కాంగ్రెసు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించెదరని ఏకగ్రీవముగా జయ జయ నినాదముల మధ్య ప్రకటించారు.

భీమవరం

ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ దర్శి కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంలో శ్రీ గొల్ల కృపాదానం గారికి యీ నెల 13 వ మిషన్ హైస్కూల్లో శ్రీ పోదూరి జోగయ్యగారి అధ్యక్షతన సన్మానం జరిగెను. శ్రీ వి. దత్తిరాజుగారు స్వాగతి మిచ్చారు. శ్రీ ఎ. డానియేల్ ప్రారంభోపన్యాసం గావించారు. శ్రీ ఆర్. మూర్తి నారాయణమూర్తి పి. మోషే, పి. నరసింహస్వామి, కంటికట్ల శేషాచలి, పి. సుందరరావు, శ్రీమతి దీనమ్మగారు ప్రసంగించారు. శ్రీ పానుదానం గారు వందనము లర్పించారు.

చింతలపాలెం

బ్రాంచి పోస్టాఫీసు యీ నెల 6 వ జనాబ్ మహమ్మద్ హుసేనుసాహెబ్ గారు తెరిచారు. పోస్టుమాస్టరుగ శ్రీ నాగిశెట్టి కృష్ణమూర్తిగారిని నియమించారు.

తిమ్మాపురం

పర్గారి బలభాయిపటేల్ స్మారక సభ గ్రామ పెద్దమందిరి అధ్వర్యమున జరుపబడింది. శ్రీ ఆర్. రామచంద్రనాథగారు అధ్యక్షతన వహించారు. శ్రీ టి. సీతారప్ప, వి. హనుమప్ప, కె. సుబ్బరామరావు, కె. పెద్దన్నగార్లు మాటలాడారు.

పామర్రు

ఈ నెల 10 వ బోర్డు హైస్కూలులో శ్రీ యం. పిచ్చయ్యగారు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ యస్. కె. వంకటేశ్వర్లు, రామచంద్రరావు యం. వి. కృష్ణారావుగార్లు ఐక్యరాజ్యసమితి గురించి ప్రసంగించారు.

మున్సిపల్ బిల్లు కలెక్టర్లకు శిక్ష

చిత్తూరు సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు తీర్పు

చిత్తూరు, డిశంబరు 24: ఈ మున్సిపాలిటీలో బిల్లు కలెక్టరుగా పని చేసిన చంద్ర శేఖర్, మునిరత్నం, మునికృష్ణ అను నారాయణ, మున్సిపలిటీకు బకాయి చేసుకొని స్వప్రయోజనానికి వినియోగించారనే నేరమునకు స్థానిక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు జనాబ్ మహమ్మద్ గారు, తలా ఆరు నెలలు శిక్ష విధిస్తూ యివాళ తీర్పు చెప్పారు.

చంద్రశేఖరం, మునిరత్నంలకు 409 ఇష్టర్ క్రింద శిక్ష విధించారు. మునికృష్ణ అను వదినికి 409, 477 ఎ ఇష్టర్ల క్రింద, ఆరేసి నెలలు ఒక్కొక్క సెక్షన్ క్రింద ఆరు నెలలు శిక్ష విధించి, రెండు శిక్షలు ఏక కాలంలో అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

కమీషనర్ ఫిర్యాదుపై చిత్తూరు పోలీసు వారు పై ముగ్గురిని అరెస్టు చేసి కేసు పెట్టారు. కొన్ని నెలలుగా విచారణ జరిగింది. యివాళ తీర్పు చెప్పారు. (స్వ. వి.)

సెకండరీ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశం

విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశం

తిరుపతి, డిసెంబరు 23: సెకండరీ పాఠశాలల నిర్వాహకులు, ఆయా తరగతులకు విద్యార్థులను చేర్చుకునే గరిష్ఠసంఖ్య విషయంలో తరగతి గదుల సౌకర్యాన్నే కొలుకుండా, లభ్యమయే పర్నిచర్‌ను పరిగణించి సంఖ్యను నిర్ణయించటం జరుగుతుందనీ, గదుల సౌకర్యాన్ని, పర్నిచర్‌ను ప్రాతిపదికగా తీసుకుని చేసే నిర్ణీతవిద్యార్థుల సంఖ్యకు మించి చేర్చుకోవటం జరుగుతేపనాదీ విధించటం జరుగుతుందనీ రాష్ట్రవిద్యాశాఖా డైరెక్టర్ ఒక ఉత్తర్వు జారీ చేశారు.

ఇటీవల తమ పర్యటనలో స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మేనేజమెంట్లు నిర్వహిస్తున్న చాలా హైస్కూళ్లలో చాలినంత ఫర్నిచర్ లేకపోవటాన్ని తాము చూచామనీ, ఈ పరిస్థితి చాలా అసంతృప్తికరమైనదనీ ఈ ఉత్తర్వులో వివరించారు. (స్వ. వి.)

బాల మందిరాలు విద్యాలయాలు

కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ

నూతనపథకాలు

కర్నూలు, డిశంబరు 25: సంక్షేమ సంస్థవారు రాష్ట్రప్రభుత్వానికి కొన్ని క్రొత్త కార్యక్రమాలు సూచించారు. ఇందులో ముఖ్యమైనవి, పనిచేసే తలుల పిల్లలకు పాఠశాలలు, ప్రత్యేకశోధన అవసరమైన పిల్లలకు తగిన పదుపాయాలు ముఖ్యమైనవి.

సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిపే సంస్థలకు, స్వచ్ఛందంగా పని చేసే వ్యక్తుల సంఘాలకు, బుణాలు మంజూరు చేయాలని కూడా కేంద్ర సంస్థవారు నిర్ణయించారు.

ఆయా సంస్థలు, వ్యక్తులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాసంఘానికి ఈ నెల 31 లోగా దరఖాస్తులు పెట్టుకోవాలి. వార్షిక నివేదికలు, ఆడిట్ చేయబడిన జమాఖర్చుల జాబితాలు, జతపరిచి పంపాలి. వాటి ప్రతులను కేంద్ర సంఘానికూడా పంపాలి. 1955 జనవరి 1 నుంచి 1956 మార్చి 31 వరకు గ్రాంటులు వినియోగించుకోవాలి. స్వ వి

ఆంధ్ర సర్కిల్ తంతి తపాలా సిబ్బందిసభ

కర్నూలులో ప్రారంభం

కర్నూలు, డిశంబరు 25: ఆంధ్ర సర్కిలులోని పోస్టుమాస్టర్, వార్తల తరగతి, హెడ్ పోస్టుమాస్టర్, పోస్టు మాస్టర్, ప్రధాన పోస్టుమాస్టర్ యీ మహాసభకు యీ ఉదయం యిక్కడ మున్సిపల్ హైస్కూలులో ప్రారంభమైంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలనుంచి సుమారు 100 మంది ప్రతినిధులు హాజరైనారు.

మచిలీపట్ట నిర్వాహకులు, ఉదయం, ఆంధ్ర సర్కిలు పెన్షనర్ల సమావేశంలో, ఒక ఉప సంఘాన్ని ఎన్నుకొన్నారు. ఉదయం సమావేశానికి, అధ్యక్షత సంఘాధ్యక్షులు శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షతన వహించారు.

రాష్ట్రంలో మశూచి వ్యాధి

కర్నూలు తాలూకాలో 12 మంది మరణం

కర్నూలు, డిశంబరు 25: గుంటూరు పత్తేపల్లి, పొన్నూరు, కర్నూలు, పత్తికొండ, తిరుత్తిని తాలూకాల్లో మశూచి వ్యాధి ప్రబలంగా ఉన్నది. డిశంబరు 11 వ తేదీతో అంతమైన వారంలో కర్నూలు తాలూకాలో 19 మందికి వ్యాధి సోకింది. అందులో 12 మంది మరణించారు. పత్తికొండ తాలూకాలో యీ వ్యాధికి ఒకడు మరణించాడు. తిరుపతి కొవ్వూరు తాలూకాలో రెండు గ్రామాలలో గూడా మశూచి తిరిగిలేచినట్లు వార్తలు వచ్చాయి. వ్యాధి వ్యాపకాన్ని అరికట్టటకు ఆరోగ్యశాఖవారు తగు జాగ్రత్తలు తీసుకొంటున్నారు.

పప్పూరు గ్రామంలోనూ, తిరుత్తిని, రాయదుర్గం తాలూకాలలో మలేరియా ఇంకా అలాగే ఉన్నది.

అనంతపురంజిల్లా రాయదుర్గం తాలూకాలో ఇంకా కలరావ్యాధి ఉన్నట్లు తెలిసింది.

విశాఖ ట్రిబ్యునల్ తీర్పు అమలుజరపరాదని ఆదేశం

కర్నూలు, డిశంబరు 24: గార్డన్ పుడ్రాఫ్ అండ్ కంపెనీ వారికీ, శ్రీ యం. అప్పారావుకీ వచ్చిన తగాయిదా విషయమై విశాఖపట్నంలోని పారిశ్రామిక ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పు కార్మికుని తిరిగి పనిలో చేర్చుకోవాలన్న అంశానికి సంబంధించినంతవరకు అమలుజరపడాన్ని ఆపివేస్తూ భారత ప్రభుత్వ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఆదేశించింది.

కంపెనీవారి దరఖాస్తుపై యీ నిర్ణయం జరిగింది.

అయితే, పనివారికి ప్రతినెల సరిగా జీతాలివ్వాలనీ, అతని ప్రతినిధికి ఖర్చులక్రింద రు. 25/- యివ్వాలనీ తీర్పు యిచ్చింది.

ఆంధ్ర వ్యవసాయ మత్స్యశాఖ డైరెక్టరు

కర్నూలు, డిశంబరు 24: 1953 అక్టోబరుకు మునుపు శ్రీ యస్. వి. రామమూర్తి బహుమతుల నిధికి సంబంధించి పంతివరకు మద్రాసు ధర్మాదాయశాఖ కోశాధికారి నిర్వహించుతున్న ధర్మాలను ఆంధ్ర లోకల్ పండు అకౌంట్లు ఎగ్జామినరు నిర్వహించాలనీ, మద్రాసు వ్యవసాయశాఖ డైరక్టరు నిర్వహిస్తున్న పరిపాలనకక్ష బాధ్యతలను ఆంధ్ర వ్యవసాయ మత్స్యశాఖ డైరెక్టరు నిర్వహించాలనీ ఆంధ్ర ప్రభుత్వం ఆదేశించింది.

1953 అక్టోబరు 1 నుంచి యీ ప్రకటన అమలులోకి వచ్చినట్లు భావించబడవలెను.

స్కాలర్‌షిప్ ఏర్పాటు

కర్నూలు, డిశంబరు 24 శ్రీమతి వేపా లక్ష్మీనరసమ్మ స్కాలర్‌షిప్ నిధి నిర్వహణ విషయమై ఆంధ్రప్రభుత్వం ఒక ఏర్పాటు చేసింది. శ్రీ వేపా గోపాల్ గారు ఈ మొత్తాన్ని విరాళంగా యిచ్చారు.

ఈ నిధికి నిర్వహణ అధికారిగా ఎ. వి. ఎస్. కళాశాల ప్రిన్సిపాలు (విశాఖపట్నం) వుంటారు. ఏటా ఈ మొత్తంపై వచ్చే వడ్డీ బి. యస్. సి. (గ్రాడ్యుబి. యస్. సి.) పరీక్షలో పుత్తిమ్రశేణిలో వచ్చిన బీసువిద్యార్థికి స్కాలర్‌షిప్‌గా యిస్తారు.

ఈ మొత్తం విలువ రెండు వేల రూపాయలు.

భీమవరంలో ధాన్యం బియ్యం ధరలు

భీమవరం, డిసెంబరు 24

ఇక్కడి ధాన్యం, బియ్యం ధరలిలా ఉన్నవి:

తెలిపిన నాణాలు ధాన్యం కొత్తది 17-8-0 పాతది 21.0 0, బియ్యం కొత్తది సిరాకోడు పాతది 35 రూ.లు.

కృష్ణకోటికలు ధాన్యం కొత్తది 16-8-0 పాతది 19-0-0 బియ్యం: కొత్తది సిరాకోడు పాతది 33 రూ.లు.

అక్కడ్డిలు: ధాన్యం కొత్తది: 15-8-0 పాతది 18 8-0 బియ్యం. కొత్తది 26 8 0, పాతది 29 0 0.

బసంగి: ధాన్యం 15.8-0 బియ్యం 26-8 0.

వంకసన్నాలు ధాన్యం 30-0-0 బియ్యం 44-0-0.

ఆంధ్రలో దంపుడు బియ్యం పరిశ్రమ

10 కేంద్రాలు స్థాపించే ఉద్దేశం

కర్నూలు, డిశంబరు 23: ఆంధ్రలో 10 దంపుడు బియ్యం పరిశ్రమ కేంద్రాలు నెలకొల్పబడగలవని అధికారి ప్రాథమికంగా తెలిసినది.

ఈ పథకం మంజూరు చేసిన అభివృద్ధి శాఖాధికారి గ్రామపరిశ్రమల సంస్థవారు ఈ పథకానికయ్యే నికర ఖర్చుతో రు. 108000/-లు ధరిస్తారు. పాలు పరి ఖర్చు రు. 18200/-లు కూడా యిస్తారు. రాష్ట్రప్రభుత్వం నికర ఖర్చులలో రు 4 వేలు, పాలుపరి ఖర్చులో రు. 6 వేలకూడా ధరిస్తుంది. నికర ఖర్చులో ప్రతి కేంద్రంలోనూ వాటా రు. 4 వేలు, పాలుపరి ఖర్చులో రు. 9 వేలు వుంటుంది.

ఇచ్ఛాపురం, వాయిల్పాడు పరూజాబిక్కవోలు బ్లాకులలో ఒక్కొక్క కేంద్రంచొప్పున నెలకొల్పబడుతుంది. తిలమూరు, రాజమండ్రి, గోపన్నపాలెం, భీమవరం, మచిలీపట్నం, విజయవాడ, పామర్రు, పైడుకూరులలో తతిమా కేంద్రాలు నెలకొల్పబడుతవి.

బళ్లారిజిల్లా ఆంధ్ర మహాసభ

బళ్లారి మున్సిపల్ ఛైర్మన్ విజ్ఞప్తి

బళ్లారి, డిశంబరు 22: జనవరి 9 వ పరమదేవపల్లిలో జిల్లా ఆంధ్రమహాసభ జరపాలన్న యీ మహాసభలలో జిల్లాలోని ఆంధ్రులందరూ పాల్గొనాలనీ, ఆంధ్రరాష్ట్రంలోని నాయకులు, ప్రజలు హృదయపూర్వక సహకారమివ్వాలనీ కోరుతూ బళ్లారి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ముల్లంగి దొడ్డబసప్పగారు ఒక ప్రకటన చేశారు.

బళ్లారి సమస్యను ఇతర రాష్ట్రనిర్మాణ సమస్యలతో ముడిపెట్టక, ప్రత్యేకంగా గుర్తించి, అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించి మామూలు జీవన పరిస్థితు లేర్పరచాలని ఫజలాలీ కమిషనువారికి విజ్ఞప్తిచేశారు.

పశ్చిమగోదావరిజిల్లా శాంతి సంఘం

భీమవరం, డిశంబరు 23: పశ్చిమగోదావరిజిల్లా శాంతి సంఘప్రతినిధుల సమావేశం నిన్న ఇచట జరిగింది. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ వెంకయ్యనాయుడు పాధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీమతి ఎ. సి. చెన్నఘంటమ్మ, దురాకళా మందిరమునకు శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మమ్మగారు నిన్న ప్రారంభోత్సవాలు జరిపారు. గాంధేజీ, నెహ్రూ, వాట్టి శ్రీరాములు గార్ల పటాలను శ్రీమతులు కొండా పార్వతీదేవి, జాస్తి సీతామహాలక్ష్మమ్మ పి. అన్నపూర్ణమ్మగార్లు ఆవిష్కరించారు.

ప్రార్థనానంతరం శ్రీమతి జాస్తి సమ్మగారు ఆహ్వానితులకు స్వాగతమిస్తూ శ్రీ కట్టమూరి వరదనాయుడు దంపతుల భూరివిరాళంతోనూ, పెద్దల సహకారంతోను పాఠశాల నెలకొల్పబడిన వాటనుంచీ, బడితగ్గుహా స్థాపనవరకు జరిగిన కృషిని సమీక్షించారు. బాలికలకు గృహపరిశ్రమలలో ఇచట తగిన శిక్షణ యివ్వబడుతున్న దన్నారు.

పిదప శ్రీమతి చెన్నఘంటమ్మ, మహాలక్ష్మమ్మ, శేషు నారాయణమ్మ, అన్నపూర్ణమ్మగారు ప్రసంగించారు.

శ్రీ చింతలపల్లి వీరయ్యగారు అతిథుల ప్రశంసలపాలయారు. బాలికలు వినోదప్రదర్శనలు గావించారు. స్వ. వి.

కడప మున్సిపల్ సిబ్బందికి గృహాలు

కడప, డిసెంబరు 23: తి కడప ఆదాయం గల వారికి గృహపతి కల్పించాలన్న ప్రభుత్వ పథకాన్నుసరించి పట్టణ పురపాలక సంఘ సిబ్బందికి గాను 75 ఇళ్ళు నిర్మించాలని పట్టణ పురపాలక సంఘం తీర్మానించింది. మహమ్మదు రహింతుల్లా గారు అధ్యక్షతి వహించారు. కేంద్రప్రభుత్వంవారి యీ పథకం పంచవర్ష ప్రణాళికలో భాగం. ఏడాదికి రు 6 వేలు మించని ఆదాయం కలిగివుండి, యిళ్లులేకుండా వున్న వారికి గృహవసతులు కల్పించబడుతాయి. గృహ నిర్మాణంలో 100 కి 80 వంతులు ఋణరూపేణా యివ్వబడుతుంది. అయితే రు 2800/-లకు మించకూడదు. పోతే తతిమా 20 వంతులను రాష్ట్ర ప్రభుత్వం యిస్తుంది. స్థానిక సంస్థలే యిటి గృహాలపై యాజమాన్యం వహిస్తాయి. వీటిని వారుఅమ్మవచ్చు, లేదాఅద్దెకివ్వవచ్చు.

మున్సిపల్ పాకీపని వారలకు రు 5 యిండు కట్టించి యిచ్చే నిమిత్తం రు 1లక్ష 50వేలు ఋణంగా యివ్వాలని ప్రభుత్వాన్ని కౌన్సిల్ వారు అభ్యర్థించారు. ఈ మొత్తంలో ఒక్కొక్క యింటికి రు 2000లు ఖర్చు చేస్తారు. పోతే సిబ్బందికి 25 యిండ్లు కట్టిస్తారు. ఒక్కొక్క దానికి రు 3500 లు ఖర్చు అవుతుంది.

పాకీపనివారి యిండ్ల విషయంలో రు 30వేలు గ్రాంటుగా యివ్వాలని కూడా కోరారు. సిబ్బందికి ఇండ్ల విషయంలో రు 17500 అడ్వాన్సు యిచ్చుటకు సంసిద్ధతి ప్రకటించారు. (స్వ వి.)

కడప మున్సిపల్ చైయిర్మన్‌కు కాంగ్రెసు టిక్కట్టు

కడప, డిసెంబరు 23: కడప నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేయడానికి కడప మున్సిపల్ ఛైయిర్మను జనాబ్ మహమ్మదు రహింతుల్లా సాహెబ్‌కు కాంగ్రెసు అభ్యర్థిత్వం యివ్వబడనున్నదని తెలుస్తున్నది. ఇదివరలో శ్రీ కడపకోటిరెడ్డి యీ నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు. శ్రీ కోటిరెడ్డి యీ పర్యాయం కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి అందజేసినట్లు తెలుస్తున్నది. శ్రీ కోటిరెడ్డి లక్కిరెడ్డిపలె నియోజక వర్గం కోరుతున్నట్లు కూడా తెలుస్తోంది.

గుంటూరులో టెలిఫోన్ సబ్ ఎక్స్ఛేంజి

జనవరి 15 నుంచి ఏర్పాటు

(స్వకీయ విశేషము)

గుంటూరు, డిసెంబరు 24: జనవరి 15 వ తేదీనుండి గుంటూరులో ఒక సబ్ ఎక్స్ఛేంజి ఏర్పాటు చేయబోతున్నారు. సుమారు 200 టెలిఫోను కనెక్షనులను యీ ఎక్స్ఛేంజి నిర్వహిస్తుంది.

ఇంతవరకు టెలిఫోను మంజూరు కాని దరఖాస్తుదారులకు రాబోవు మార్చిలోపుగా మంజూరు చేయబడునని, ఎన్నికల సందర్భంలో తాత్కాలికంగా కొన్ని టెలిఫోను కనెక్షనుల ఏర్పాటు చేయుటకు ప్రయత్నము జరుగుచున్నదని తెలుస్తున్నది.

తిరుపతిలో నాటక కళా పరిషత్తు

తిరుపతి, డిసెంబరు 23: తిరుపతిలో రెండవ నాటక కళాపరిషత్తును నిజ్రవరి మధ్యలో జరపాలని, చిత్తూరు జిల్లా థియేటర్లు కొనడానికు సహకార సంఘ ఏర్పాటు చేయాలనీ ఎ. కృష్ణారావుగారి అధ్యక్షతన సమావేశమైన తిరుపతి అమెచూర్ ఆర్టిస్టిక్ అసోసియేషన్ కార్యవర్గం తీర్మానించింది. (స్వ. వి.)

పిల్లలకు ప్రత్యేక చలన చిత్రాలు

ఆగస్టు నాటికి మొదటి తయారు: ఎం. సి. షా ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 25: పిల్లలకు ప్రత్యేకం చలన చిత్రాలు నిర్మించే కార్యక్రమాలపాలిట ఒక సంస్థను నెలకొల్పి, దానిద్వారా ప్రభుత్వం ఇవ్వదలచిన మంజూర్లను వ్యయ పరచడానికి నిశ్చయించబడినదనీ, ఈ పథకం క్రింద పిల్లల కొలిచిత్రం ఆగస్టు 15 నాటికి తియారై, విడుదల కొనగలదని ఆశిస్తున్నామనీ కేంద్ర సమాచార మంత్రి ఎం. సి. షా. ఇవాళ ఇక్కడ తృతీయజాతీయ చలన చిత్ర పదకొండవ ఉత్సవాలను ప్రారంభిస్తూ అభిప్రాయపడ్డారు.

ఈ ఉత్సవానికి ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ ఒక సందేశం పంపుతూ, కేవలం ధనార్జన పరమావధిగా చలనచిత్ర పరిశ్రమను పాగిస్తున్న మనం కొన్ని చిత్రాలను పెద్దలే చూడాలని నిబంధనలు పెట్టినంతమాత్రాన పిలలపట్ల విధ్యుక్త ధర్మం నిర్వహించిన వారమౌతామనీ పిల్లలకు ప్రత్యేకం చిత్రాలు నిర్మించాలనీ పేర్కొన్నారు.

ఈ నెల 25 నుండి జనవరి 3వ తేదీవరకూ జరిగే బాలదినల చిత్రోత్సవంలో అమెరికా, బ్రిటన్, రష్యా, జర్మోస్లావేకియా, హంగరీ దేశాల నుండి వచ్చిన చిత్రాలు కూడా ప్రదర్శించబడుతవి.

ఎం. సి. షా ప్రసంగిస్తూ పిల్లలకు ప్రత్యేకం పంచతంత్రము, హితోపదేశము మొదలైన నీతికథలను కార్టూన్ చిత్రాలద్వారా ప్రదర్శించే నిమిత్తం ఒక ప్రత్యేకశాఖను ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదనీ, ఈలోగా కేంద్ర ఫిల్మ్‌శాఖవారు వార్తా చిత్రాలతో పాటు పిల్లలకు అప్పుడప్పుడు ప్రత్యేక చిత్రాలు తియారు చేస్తారనీ చెప్పారు. చలన చిత్ర పరిశ్రమవారు, ప్రజలూ కూడా ఈ కార్యక్రమాలలో ప్రభుత్వానికి చేయూత నివ్వాలని ఆయన కోరారు.

రాష్ట్రపతి సందేశం

చలనచిత్ర పరిశ్రమలో ద్వితీయ స్థానం ఆక్రమించిన మనదేశంలో, పిల్లల కోసం ప్రత్యేకం చిత్రాలు లేకుండా ఉండడం శోచనీయమని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఈ ఉత్సవాన్ని పంపిన సందేశంలో పేర్కొన్నారు. ఇకనైనా ఈ లోటు భర్తీ చేయుకోవడం అవసరమనీ ప్రజలు చలనచిత్ర పరిశ్రమవారు ఈ విషయం గుర్తించి, కౌమార్యదశకు దిగే పర్యంతం, విదేశాలనుండి పిల్లల చిత్రాలు తెచ్చి ప్రదర్శించడమే ఉన్నంతలో ఉత్తమమార్గమని రాష్ట్రపతి అభిప్రాయం వెలిబుచ్చారు.

"మనదేశంలో 17 వంతుల లోపు వయసుగల బాలబాలికలు ఒక కోటి మంది ఉన్నారు. వీరికి విద్యానివాలు సమకూర్చడంలో చలనచిత్రాలు ఒక ప్రధాన పరికరం. భారతి సాంస్కృతిక చలనచిత్ర సమాజంవారు సరంగంలో పాగిస్తున్న కృషి ఫలించి ఈ లోటు తీరగలదని ఆశిస్తున్నాను" అని రాష్ట్రపతి తమ సందేశంలో పేర్కొన్నారు.

నేటి ఉత్సవసందర్భంలో ఇండియా, రష్యా, అమెరికా, ఫ్రాన్సులకు చెందిన నాలుగు ప్రాముఖ్యచిత్రాలు ప్రదర్శించబడతాయి. ఇక్కడి ప్రదర్శింపబడిన 'రంగుల రాట్నం' అనే చిత్రం మనదేశంలో తయారైన మొట్టమొదటి హాస్య చిత్రం.

ప్రభుత్వ కార్టూన్ చిత్రశాఖ ఏర్పాటు

న్యూఢిల్లీ, డిశంబరు 25: భారత ప్రభుత్వ చలన చిత్రశాఖవారు, కార్టూన్ చిత్రాలశాఖను పెట్టనున్నారు. హాలీవుడ్ చిత్రనిర్మాత వాల్టు డిస్నీ బాగా ఈ శాఖవారు, పంచతంత్రం, జాతక కథలు వగైరా చిత్రాలను పిల్లల కోసం తీస్తారు.

చలనచిత్ర గోష్ఠికి అనుసరించే పద్ధతిపై విమర్శ

సంగీత నాటక అకాడమీ వారు వచ్చే ఫిబ్రవరిలో ఢిల్లీలో ఏర్పాటు చేయనున్న చలనచిత్ర గోష్ఠిని హాస్యస్తూ, దానికి గాను అనుసరింపబడిన పద్ధతి అనుచితంగా ఉందని దక్షిణ భారతి సినీ టెక్నీషియన్‌ల సంఘంవారు విమర్శిస్తూ ఒక తీర్మానం చేశారు. గోష్ఠిలో పాల్గొనే ప్రతినిధులను నిర్ణయించడంలో, దక్షిణభారత చలనచిత్ర పరిశ్రమలోని అన్ని సృజనాత్మక శాఖలకూ, టెక్నికల్ శాఖలకూ ప్రాతినిధ్యం వహించే తమ సంఘాన్ని సంప్రదించనే లేదనీ, అందుచేత గోష్ఠిలో అన్ని శాఖలకూ తగినంత ప్రాతినిధ్యం లభించలేదనీ, అటువంటి ప్రాతినిధ్యం లేనప్పుడు గోష్ఠి విజయప్రదం కానేరదనీ, కనుక ఇకముందు గోష్ఠి విషయంలో తమ సంఘాన్ని సంప్రదించిగాని ఏ చర్య తీసుకోరాదనీ వారి తీర్మానం ఒత్తిడి చేస్తున్నది.

ఉమ్మెత్త విష ప్రయోగం

ముద్దాయిలకు 5 సం॥ రాల కఠిన శిక్ష

కాకినాడ, డిసెంబరు 24: పేరంటం కిష్టయ్య, అతనిభార్య లక్ష్మి (మామిడిగ్రామం), వరదరాజ (కన్నికొప్పురం). యీ ముగ్గురికి వి. పి. సి. 328, 374 సెక్షన్ క్రింద చిత్తూరుజిల్లా సెషన్స్‌జడ్జీగారు రెండేండ్ల కఠినశిక్ష విధించారు. వీరు 26-6-54 తి రాత్రి కాకినాడ తైతాలూకా అప్పుకుర్తి గ్రామంలో చిట్టిగాంధ్రకు ఉమ్మెత్త గింజలతో కలిపిన అన్నము పెట్టి, వారు స్మారకము తప్పినదత్యోత్తర వార్లు వంటి పెట్టిన వగలు, నీరులు దొంగిలించి తీసికొని పెట్టారని నేరారోపణ. పోలీసు సర్కిలు యిన్సపెక్టరు, సబ్ యిన్సపెక్టరు, వారివద్దనుండి తప్పక్రింపబడ్డ వస్తువుల కొన్నిటిని స్వాధీన పరచుకొన్నారు. (స్వ. వి.)

ఆంధ్రముస్లిం ధర్మసంస్థల కార్యవర్గ విజ్ఞప్తి

విజయవాడ, డిశెంబరు 20: ఆంధ్ర ముసిం ధర్మసంస్థల సంఘ కార్యవర్గం సయ్యద్ మహబూబ్ గారి అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమై ఉద్యోగాల నిర్ణయించటంలో ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ అవలంబిస్తున్న విధానాన్ని గురించి చర్చించారు. ఈ

మణిపూరు సత్యాగ్రహం

సాగించవి. ఎస్. పి. కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 24: మణిపూరులో శాసనసభను పునరుద్ధరించాలని కోరుతూ పి. ఎస్. పి. ప్రారంభించిన సత్యాగ్రహమును సాగించడానికి పార్టీ కార్యవర్గం ఈ వారి నిశ్చయించింది.

జనవరి 9 వ తేదీకి ముందే 'మణిపూరు దినం' జరపడానికి కూడా కార్యవర్గం నిశ్చయించింది.

నరేంద్ర దేవ్ ప్రకటన

మణిపూరులో నిర్బంధ విధానానికి బదులు సహకారాన్ని అవలంబించాలని పార్టీ అధ్యక్షుడు ఆచార్య నరేంద్రదేవ్ ఒక ప్రకటనలో చెప్పుతున్నారు. మణిపూరు ప్రజలకు సంతృప్తికలిగించే సూత్రమును కనుగొనడం మానవజుద్ధికి అతీతం కాదని చెప్పుతూ ఆయన ఇలా అంటున్నారు: తమ రాజ్యాంగహక్కుల పునరుద్ధరణకు ధైర్యంతో పోరాడుతున్న మణిపూరు ప్రజలు ప్రశంసార్హులు. కోపకారణమున్నప్పటికీ శాంతియుతంగా వ్యవహరించిన సత్యాగ్రహులపై పోలీసులు అత్యాచారాలు చేయడం గర్హనము. పార్లమెంటు సభ్యుడు రిక్షింగ్ కెయిషింగును అరెస్టుచేయడం అక్రమము. అతడు వ్యాయవిరుద్ధమైన పనులేవీ చేయలేదు. మణిపూరు ప్రజలలోను, ముఖ్యంగా వాగులలోను అతనికి చాలా పలుకుబడివున్నది. శాంతియుతమైన ఉద్యమానికి దోహదం చేయడానికి ఆయన తన పలుకుబడిని వినియోగిస్తున్నారు.

ప్రాణాపాయహంపలను, స్వార్థరహిత సేవవల్లను నాగులను మనపక్షానికి తిప్పుకోవాలి. మణిపూరు ప్రజలను ప్రభుత్వం సంతృప్తిపరచకుండా యిప్పటి బలవే నిర్బంధవిధానం సాగిస్తే నాగులు మనకు ప్రతికూలురవుతారు. ఇటే అసర్వమును వారించడానికి సర్వప్రయత్నం చేయాలి."

'మణిపూర్ లో మగువలదే పైచేయి'

న్యూఢిల్లీ, డిసెంబరు 24: మణిపూర్ లో మగవాళ్లకంటే మగువలదే పైచేయి అని హోంమంత్రి కటూ ఇవ్వాళ లోక్ సభలో నిర్ధారణగా చెప్పారు.

మొన్న 17 వ తేదీన మణిపూర్ శాసనసభ్యులు కృష్ణమోహన్ సింగును ఎత్తుకుపోయింది. కొందరు చదువుకోసం ఆడపిల్లలేన సేనాట నిజమేనా అనీ, అయితే ఎంతమందిని అరెస్టు చేశారనీ శ్రీమతి భాంగ్మాక్ ప్రశ్నించారు. కట్టూ సమాధానమిస్తూ ఇందులో ఆడపిల్లల ప్రమేయమున్నట్లు తమకు తెలియలేదనీ, అయితే అక్కడ మగవాళ్లకంటే ఆడవాళ్లదే పైచేయి అనేమాట మాత్రం నిజంఅనీ అన్నారు. సభ్యులు గొల్లున నవ్వారు.

అంతర్జాతీయ దొంగల ముఠా

భారతదేశ ద్రవ్యం చేరవేయడానికి కుట్ర

న్యూఢిల్లీ, డిసెంబరు 24: భారతదేశ ద్రవ్యాన్ని దొంగచాటుగా ఇతర దేశాలకు చేరవేసేందుకు ఒక పెద్ద అంతర్జాతీయ దొంగలముఠా పనిచేస్తోందనీ, ఇందుకు సంబంధించిన ఇద్దరు విదేశీయులను, మొన్న 12 వ తేదీన పటుకొని నిర్బంధంలో వుంచారనీ, వారివద్ద మూడులక్షల పైచిలుకు విలువ కరెన్సీనోట్లు వున్నాయనీఇవ్వాళ్లలోక్ సభ లో తెలియచేయబడింది. వీరి నోట్లను, వలసిన అనుమతిపత్రం లేకుండా మరో దేశానికి తీసుకుపోవటానికి విమానం ఎక్కబోతూండగా పట్టుబడారు. ఈ దేశంలో వీరు ఏమేమి చేశారో దర్యాప్తు చేయబడుతోంది. ఈ దొంగచాటు చేరవేతను నిరోధించేందుకు నిర్బంధాలు అధికం చేయబడ్డాయి.

రైల్వేలలో మంజూరు లేకుండా ఖర్చులు

న్యూఢిల్లీ, డిసెంబరు 24: రైల్వేలలో మంజూరుకాకుండా ఖర్చు పెట్టబడి, తర్వాత చాలాకాలంగా లెక్కలలో సర్దుబాటు చేయబడని మొత్తం 1953 మార్చి 31- నాటికి రూ. 84,84,289/- అని వున్నట్టు రైల్వేల జమా ఖర్చుల తనిఖీ నివేదికవల్ల తేలుతోంది. 1952-53 సంవత్సరం కాపలు జమా ఖర్చులకు సంబంధించిన ఈ నివేదిక ఇవ్వాళ్ లోక్ సభకు సమర్పించబడింది.

అనవర పరిస్థితిలో ఇట్లా మంజూరు లేకుండా ఖర్చు పెట్టటానికి నిబంధనలు అనుమతిస్తాయి. కాని ఆ ఖర్చు పెట్టటం 8 రూపాలకు మించని కాలానికే అయి వుండాలి. మంజూరుకు దరఖాస్తు చేసుకోవటమైనదని కానీ, ఒక సంవత్సరంలో లేదా చేసుకోవట మవుతుందని గానీ లిఖితపూర్వకంగా తెలిపిన మీదటనే ఈ పైకాలు బట్వాడా కావాలి. కాని పెద్ద పెద్ద మొత్తాలు నిబంధనలను పాటించకుండా ఎన్నో తరాలు బట్వాడా అయ్యాయి. అని ఆ నివేదికలో తెలిపి

దేశోన్నతికి పాటుపడండి

బొంబాయి ఆంధ్రవిద్యార్థులకు హితవు

బొంబాయి, డిసెంబరు 21. బొంబాయి ఆంధ్ర విద్యార్థి సంఘం బొంబాయి ఖాల్సా కళాశాల హాల్లో 19 వ తేదీన నాల్గవ వార్షికోత్సవం జరుపుకుంది.

రాష్ట్ర ఆరోగ్య, కార్మికశాఖా మంత్రి శ్రీ శాంతిలాల్ షా ప్రధాన అతిథిగా వచ్చారు. సంఘం అధ్యక్షులు డాక్టర్ యం. వి. మూర్తిగారు అతిథికి స్వాగతమిచ్చారు. ప్రధాన కార్యదర్శి ప్రముఖ సుదర్శనబాబు గారు వార్షిక నివేదిక చదివారు. శ్రీ శాంతిలాల్ షా మాట్లాడుతూ, సంఘాన్నతికీ, రాష్ట్రాన్నతికీ పనిచేయటంలో ఆంధ్రులది పైచేయి అనీ, అందులో విద్యార్థుల కృషి అవిరళమనీ మెచ్చుకున్నారు. యింకా, ఆయన, విద్యార్థులు అంతితో ఆగకూడదనీ, యావద్దేశక్షేమం, దేశాభిమానం పెంచుకుని, దేశోన్నతికోసం పాటుపడాలని సలహా యిచ్చారు.

బొంబాయి రాష్ట్ర యం. యల్. ఎ. శ్రీ యస్. యల్. శిలం కూడా మాట్లాడారు.

తర్వాత వివిధ వినోద ప్రదర్శనాలు జరుపబడ్డాయి. అందులో సి. యస్. రాజుగారి కుమార్తెలు కుమారి లీల, కుమారి నిర్మల, బహుదక్కగా భరతనాట్య ప్రదర్శనం చేశారు. ప్రముఖ సంగీతవిదుషీమణి శ్రీ మన్నాడే కొన్ని పాటలు పాడారు. తర్వాత "తుఘాన్" అనే తెలుగు నాటకం ప్రదర్శింపబడింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రముఖ సుదర్శనబాబు అందరికీ అభినందనములు తెలియచేశారు.

చైనాలోని అమెరికన్ ఖైదీలు

గూఢచారులని శ్రీ నెహ్రూకు పెకింగ్ జాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 25: చైనా ప్రభుత్వం శిక్షించిన 11 మంది అమెరికన్ల విషయమై మాట్లాడటానికి, సమితి కార్యదర్శి డాగ్ హామర్ షెల్డు తన పెకింగ్ ప్రయాణంలో, ముందు ఢిల్లీకి వచ్చి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొంటున్నాడు కాబట్టి, ఆ 11 మంది ఎట్లా చైనాలో గూఢచారి చర్యలను జరుపుతున్నదీ తెల్పే కొగితాలను చైనా ప్రభుత్వంవారు, శ్రీ నెహ్రూకు పంపారు.

ఇందులో ఆ ఖైదీలు తాము పంచ సూంగదళంవారమని వ్రాసిఇచ్చిన కొగితాల ఫొటోలున్నాయి.

దర్శనీయార్హమైన విషయాలపై హామర్ షెల్డుతో మాట్లాడటానికి చైనా ప్రధాని చౌఎన్ లై అంగీకరించాడని, కాని చైనా ప్రభుత్వపు వివరణకూడా వినకుండగానే సమితి ఈ ఖైదీల విషయమై నిర్ణయాలు చేయటం చైనాను క్రోధపరిచాయని, చైనాప్రభుత్వం శ్రీ నెహ్రూకు తెల్పారు. చౌఎన్ లై ప్రపంచశాంతికి సంబంధించిన సమస్యలపైనే హామర్ షెల్డుతో మాట్లాడుతారని కూడా శ్రీ నెహ్రూకు తెల్పారు.

ఈ ఖైదీల విషయమై శ్రీ నెహ్రూ జోక్యం పుచ్చుకోవాలట్చు, కానీ సమితి కార్యదర్శి ఈ విషయంలో భారత సహాయం కోరారు.

వేలకు వేల చైనావారిని కొరియన్లను, దక్షిణకొరియా ఛార్జీజాప్రభుత్వాలు అమెరికా ప్రభుత్వమూ నిర్బంధంలో ఉంచి, ఈ 11 అమెరికన్ ఖైదీలపై ఇంత రభసచేయటం జరుగుతోందని కూడా చైనా ప్రభుత్వం, శ్రీ నెహ్రూకు వ్రాశారట.

సైనిక వాహనాల డిపో అవకతవకలు

రెండులక్షలు నష్టమైనట్లు మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 23: మీరట్ ప్రాంతంలోని ఒక సైనిక వాహనాల డిపోలో 1951 లో జరిగిన అవకతవకలవల్ల 1,86,000 రూ॥ల వరకూ నష్టం వాటిల్లిందని దీన్ని గురించి ఇంకా దర్యాప్తుజరుగుతున్నదనీ రక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ సురజీత్ సింగ్ మజీఠియా ఇవ్వాళ్ లోక్ సభలో వివరించారు.

ఈడిపోలో సరుకుల దొంగతనం జరిగిందనీ అందువల్ల 15 లక్షల రూ॥ల వరకూ నష్టం కలిగిందనీ, దీంతో ప్రమేయం ఉన్నట్లు చెప్పబడిన ఒక జూనియర్ సైనికఉద్యోగి ప్రస్తుతం సెలవు పెట్టి, మూడు లంగా సైనిక పదుపాయాలు అనుభవిస్తున్నాడనీ వచ్చినవార్తలు నిజమేనా అని రాజేశ్వర ప్రసాద్ అడిగిన ప్రశ్నకు ఉపమంత్రి జవాబిస్తు ఆక్కడ దొంగతనం జరుగలేదనీకొన్ని అవకతవకలవల్ల 1,86,000 రూ॥ల నష్టం వాటిల్లిందనీ చెప్పారు. 1952 లోనే దీన్ని గురించి దర్యాప్తు జరిగి తిగినంత సాక్ష్యం లేకపోయిందనీ, తిరిగి ఇపుడు దర్యాప్తు జరుగుతున్నదనీ ఈ దృష్యాల మీదటదర్యాప్తు వివరాలు వెల్లడించడం ఉచితం కాదనీ



పశ్చిమగోదావరిజిల్లా కొంగరు రాజకీయ మహాసభలు ఈ నెల 20,21 తేదీలలో తణుకులో జరిగిన సందర్భంలో శ్రీమతి క్రోణంరాజు లక్ష్మీ బాయమ్మగారు సర్దార్ పటేల్ ప్రాంగణోత్సవం జరిపారు. ముదిగంటి జగన్నాథశాస్త్రి, పసింపల్లి తిరుపతిరాజు, దేవులపల్లి సత్యవతమ్మ, అల్లూరి అన్నపూర్ణమ్మగారలు కూడా ఉన్నారు.

చైనా సాంస్కృతిక ప్రతినిధివర్గంవారు న్యూఢిల్లీలో ఈ నెల 10 వ తేదీన 'పీకింగ్ ఒపేరా' ప్రదర్శనాన్ని చేసిన కళాకారులు.

రెసిడెన్సీ బురుజుల కూల్చివేత

ఆపివేయాలని హైదరాబాదు హైకోర్టులో దరఖాస్తు

హైదరాబాదు, డిసెంబరు 28: హైదరాబాదు రెసిడెన్సీ గేట్లు (బురుజులు) రాకపోకలకు చాలా ఆసక్తికరంగా ఉన్నాయనే కారణంగా వాటిని పడగొట్టించుటకు కార్పొరేషనువారు నిర్ణయించుకొన్నారు. ఆ నిర్ణయం ప్రకారం సుమారునాలుగు రోజుల క్రిందట పని ప్రారంభించారు.

ఈ బురుజులకు చారిత్రక ప్రాముఖ్యమున్నదికావున వాటిని కూలగొట్టుట భావ్యంకాదనీ, ఈ విధ్వంసక చర్యను నిలుపు చేయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ఉత్తరువు ఇవ్వవలసిందని కోరుతూనూ స్థానిక న్యాయవాది నటరాజక్ గారు హైకోర్టులో ఇవ్వాళ ఒక దరఖాస్తు దాఖలు చేశారు.

ఈ బురుజులు 1857 సైనిక తిరుగుబాటుకు పూర్వం నిర్మించినవి. ప్రతిభాశాలియైన సర్ సాలార్జంగ్ రానున్న తిరుగుబాటును ముందుగానే గుర్తించి ఈ కోటను నిర్మించారు. తిరుగుబాటు వచ్చినప్పుడు స్థానిక ఇంగ్లీషుసైన్యం ఈ కోటలో తలదాచుకొన్నది.

భారతి స్వాతంత్ర్య సమరానికి కూడా ఈ బురుజులు చిహ్నాలు, వీటిని ధ్వంసం చేయడం భారతీయుల జాతీయతకు అపచారం చేసినట్లవుతుంది. ఈ బురుజులు ప్రజలసొత్తు. ఇవి భారత ప్రభుత్వాధికారంలో ఉంటూ ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రప్రభుత్వాధికారులను ధిక్కరించి వ్యవహరించారని నటరాజక్ గారు తమ దరఖాస్తులో మనవిచేశారు.

ఈ విధ్వంసకర్యను నిలుపవలసిందిగా ఉత్తరువులిమ్మని, తన యీ ప్రయత్నమును పంజాయితీ కెప్పుకోవలసిందిగా ప్రధాన కార్యదర్శికి ఆదేశం జారీచేయాలని కూడ ఆయన కోరారు.

న్యాయమూర్తి శ్రీ పత్ రాజు పల్నాట్కరుగారు ఈ దరఖాస్తును డివిజన్ బెంచికి పంపారు. (స్వ. వి.)

పౌరశ్రామిక కార్మికుల గృహాలు

హైదరాబాదు, డిసెంబరు 24: పారిశ్రామిక కార్మికుల కోసం రూ. 56,29,000 ఖర్చుతో 270 ఇంటిగది ఇండ్లనూ, 1467 రెండుగదుల ఇండ్లనూ కట్టడానికి గృహనిర్మాణ సహకార సంఘం వారు నేటి సమావేశంలో నిర్ణయించారు. గోపాలరావు వికోటే గారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రెండుగదుల ఇండ్లకు ఒక్కొక్కదానికి రూ. 3640 ఖర్చు అవుతుంది. దాని అద్దె నెలకు 18 రూ. అవుతుంది.

బర్మాకు టిటో రాకజనవరి 6 న

రంగూన్, డిసెంబరు 24 యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో జనవరి 6 వ తేదీన బర్మాకు రాగలరని విదేశాంగశాఖ నేడు ప్రకటించింది. బర్మాలో టిటో 11 రోజులు ఉంటారు. (రాయిటర్)

చైనా కళాకారుల మద్రాస్ ప్రయాణం

బొంబాయిలో వీడ్కోలు సత్కారం

బొంబాయి, డిసెంబరు 25: చైనా నాట్యాలతో సంగీతంతో వారం రోజులపాటు బొంబాయి పౌరులను ముగ్ధులను చేసిన చైనా కళాకారులు ఈ రాత్రి ప్రత్యేక రైలులో మద్రాసు బయలుదేరి వెళ్ళారు.

దీనికిముందు వీరి గౌరవార్థం వలభాయ్ పటేల్ స్టేడియంలో గొప్ప వీడ్కోలు సత్కారం జరిగింది. 2 వేల క్రీడాకుల సమక్షాన 60 పైచిలుకు సంస్థలు, సంఘాలు ఆ కళాకారులను పూదండలతో ముంచి వేశారు.

మేయరు దత్తా భాయ్ పటేల్ ఆహ్వాన సంఘాధ్యక్షుని హోదాలో ఈ కళాకార ప్రతినిధి వర్గానికి కృష్ణ భగవానుడు విజయునికి గీతాబోధ చేసే దృశ్యాన్ని చూపే దంతపు బొమ్మను బహూకరించారు. తాత్కాలిక గవర్నరు మంగళదాస్ పక్వాసా రామాయణ ఘట్టాలను దంతంతో చెక్కిన పెట్టెలను బహూకరించారు. చైనా భారత దేశాల స్నేహం సుదృఢం కాగలదనే ఆశను ఉభయ వర్గాల వారూ వెల్లడించటంతో ఈ కార్యక్రమం ముగిసింది.

రైల్వే కార్మికుని సేవానిరతి

బొంబాయి, డిసెంబరు 25: కళ్యాణ్ స్టేషన్దగ్గర ఒక రైల్వే కార్మికుడు (గ్యాంగ్ మన్) పకోలంలో చేసిన హెచ్చరికవల్ల పెద్ద రైలుప్రమాదం తప్పింది. అది బొంబాయి పూనా జనతా ఎక్స్ప్రెస్ వచ్చేవేళ. రైలువార్గం సరిగా ఉందో లేదో చూస్తూ పోతుండగా, పటాలో 9 అంగుళాల ఖాళీకన పడింది. అంతట రైలును ఆపేసి మార్గం బాగుచేశారు.

తిరుపతిలో గాంధీ సేవా సంఘం

తిరుపతి, డిసెంబరు 23. తిరుపతి పట్టణంలో 19 వ తేదీన శ్రీ వేంకటేశ్వర హిందీ విద్యాలయంలో తిరుపతిలోని గాంధీ సేవకులు సమావేశమై శ్రీ గాంధీగారి సిద్ధాంతములను, సర్వోదయ సిద్ధాంతములను ఆచరణలో పెట్టుటకు శ్రీ గాంధీ సేవా సంఘం స్థాపించారు. శ్రీ గాంధీ సేవాసంఘమునకు నియమావళి, నిబంధనలను తయారు చేయుటకు శ్రీయుతులు వి. శంకరనారాయణు, టి. కన్నయ్య, యస్. యం. కందసామి గార్లను నియమించారు.

26-12-54 తేదీ రాత్రి 7 గంటలకు సెహిందీ కార్యాలయంలో సమావేశం కావలసినదనీ, సదరు సమావేశములో నియమావళిని ఆమోదించ వలయునని తీర్మానించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షునిపై ఫిర్యాదులు

విజయనగరం కాంగ్రెసు సభ్యుల సమావేశం

విజయనగరం, డిసెంబరు 22: పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు నారాయణం చలమాజీగారిపై 21 మంది సభ్యులు చేసిన ఫిర్యాదులు చర్చించటానికి ఇవ్వాళ చలమాజీగారి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశ ప్రారంభంలో పనాయకార్యదర్శి లక్కరాజు వెంకటరావుగారు అధ్యక్షునిపై ఫిర్యాదుల చర్చకు ఏర్పరచబడిన ఈ సమావేశానికి, వారే అధ్యక్షతవహించటం సమంజసంకాదని పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చారు. డి. పి. శాస్త్రిగారు సమావేశం ఎందుకు ఏర్పరచాలని ప్రశ్నించారు. అధ్యక్షులు ఫిర్యాదులను చదివి వినిపించారు. అధ్యక్షులవారు ఎన్నిక అయిన దగ్గరనుంచి తిగినంత ఉత్సాహంగా కాంగ్రెసు ప్రచారం చేయటం లేదనీ, మరికొన్ని స్వల్పవిషయాలు ప్రస్తావించబడ్డాయి. పురపాలక సంఘాధ్యక్షులు డా. బి. వి. సంజీవరావు, వాణిజ్యమండలి అధ్యక్షులు పెమ్మరాజు వెంకటరావు, బి. రామసింగుగారలు ప్రసంగిస్తూ ఎన్నికలదృష్యా ద్వేషాలు విడిచి సమైక్యం కావాలని విజ్ఞప్తిచేశారు.

సభ్యులు రకరకాల భావాలు వెలిబుచ్చినమీదట, ఏ విధమైన తీర్మానం చేయకుండానే సమావేశం ముగిసింది. (స్వ. వి.)

మంచినీటి సప్లయి స్కీముల అమలు

రాష్ట్రప్రభుత్వ సూచనలు

తిరుపతి, డిసెంబరు 28: పురపాలక సంఘాలలో అమలు జరపవలసిన నుంచి నీటి సరఫరా స్కీములు ఆర్థికంగా స్వయం పోషకం కావటానికి వీలుగా ఈ క్రింది అంశాలను పరిశీలించి తమ అభిప్రాయాలను వీలైనంత త్వరలో తెలపాలని రాష్ట్రప్రభుత్వం పురపాలక సంఘాలను కోరింది.

1. ఇండ్లకు మీటరుపద్ధతి పెట్టటం. లేదా ఒక్కొక్క కుళాయి ద్వారా వాడబడే నీటినిబట్టి పన్ను నిర్ణయించటం. ఈ పన్ను నిర్ణయంలో స్కీముల అమలుకు, నిర్వహణకుఅయే మొత్తాలతోపాటు, ఇదివరకే అమలులోఉన్న మంచినీటి, మురుగునీటి పారుదల పన్నులను కూడా దృష్టిలో నిడుకుని పరిశీలించాలి. 2. ఆస్తిపన్ను విధించబడిన ఇండ్లనిర్బంధంగా సాధ్యమైనంతవరకూ కుళాయిలు పెట్టుకో పెటటు చేయటం. 3. నీటిపన్ను, మురుగునీటిపన్ను విధించుకోకా. నిర్ణీతటారిఫ్ రేటుకు నీటి పన్నులను వసూలు చేయటానికి కూడా స్థానిక సంస్థలు హామీనివ్వాలని కూడా కోరడం జరిగింది.

మాచ్ఖండ్ రిజర్వాయర్లో ఒండ్రుమట్టి

నిరోధకచర్యల విషయం ప్రభుత్వ ఆలోచన

కర్నూలు, డిసెంబరు 25: అరకులోయ. మాచ్ఖండ్ ప్రాంతాలలోని భూమి కోతఫలితంగా మాచ్ఖండ్ రిజర్వాయర్ లో ఒండ్రుమట్టి పేరుకు పోకుండా నిరోధకచర్యల విషయంరాష్ట్రప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తోంది.

సాంప్రదాయ పద్ధతిగా గిరిజనులు 'పోడు' తెగపంటకు అలవాటు పడటం దగ్గరినుంచి ఈ సమస్య మరింతే క్లిష్టతరమైంది.

జాలాపుట్ 'డాం' రెండు, రెండు సంవత్సరాలలో పూరికొనున్నది ఒండ్రు సమస్య పరిష్కారం విషయంలో తగిన మార్గాలు అన్వేషించని పక్షంలో, రిజర్వాయర్ ఒండ్రుమట్టితో నిండిపోతుంది.

ఆ ప్రాంతాలలో 'పోడు' సాగు పద్ధతిని శాసనరీత్యా అరికట్టటం అవసరమవుతుంది. అ విధంగా మదరాసు రాష్ట్రంలో ఈ విషయంలో ఒక విధమైన దర్యాప్తు తీసుకోవటం జరిగింది. కాని, ఇంకా గట్టి చర్యా తీసుకునే విషయమై రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తోంది.

ఈ సమస్య పరిష్కారంతో, ఆ ప్రాంతాలలో నివసించే గిరిజనులకు మరోచోట ఏర్పాట్లు, మరోరకం సాగుకు మార్గాలు రూపొందించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

రాష్ట్ర భూసార సంరక్షణ బోర్డు ఈ విషయాన్ని పరిశీలించింది. గత నెలాఖరున, ఒక సంఘం ఆ ప్రాంతాన్ని స్వయంగా చూచివచ్చింది. ఈ విషయంలో ఆంధ్ర ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజినీర్ కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఆ ప్రతిపాదనలు రెవిన్యూబోర్డు పరిశీలనలో ఉన్నాయి. ఏ దర్యాప్తీసుకొన్నా, రాష్ట్రానికి ఖర్చు తప్పదందున, అన్ని దృక్పథాలనుంచి రెవిన్యూబోరు ఈ సమస్యను పరిశీలిస్తోంది. రెవిన్యూబోరు సూచనలను, రాష్ట్ర భూసారసంరక్షణ బోర్డు ఒక నెలలో జరిగే తన సమావేశంలో పరిశీలిస్తుంది.

రాష్ట్ర భూసార సంరక్షణ బోర్డువారు, ఈ విషయాన్ని కేంద్ర భూసార సంరక్షణ బోర్డువారికి తెలపటం, కేంద్ర ఆర్థిక సహాయాన్ని కోరటం విషయాలను కూడా పరిశీలిస్తుందని తెలుస్తున్నది.

ఫీల్ ఇంజనీర్ (విద్యుచ్ఛక్తి శాఖ) నుంచి నివేదిక రాగానే, రాష్ట్ర భూసార సంరక్షణ బోర్డువారు మాచ్ఖండ్ ప్రాంతంలోనే కొనుండా, రాష్ట్రంలోని ఇతరత్రా భూసార సంరక్షణకు సంబంధించినవూ రిని వేదికకు కోరారు.

పైన వివరించిన విధంగా రిజర్వాయర్ లో ఒండ్రుమట్టిని నిరోధించే చర్యల విషయంలో మార్పులు అన్వేషించబడని పక్షంలో, రిజర్వాయర్ పూర్తిగా ఒండ్రుతో నిండిపోగలదని తెలుస్తున్నది. గిరిజనులకు పునరావాస, పునర్వాసాలు కలిగించటంతో పాటు, వారికి ఆధునిక వ్యవసాయ విధానాలలో శిక్షణకూడా ఇవ్వవలసి ఉంటుంది.

ఈ రిజర్వాయర్ లోకి మాచ్ఖండ్ నది, ఆ ప్రాంతంలోని మరో నది ప్రవహిస్తాయి.

భూమిశిస్తు తగ్గింపు రద్దుచేస్తూ వుత్తర్వు

కర్నూలు, డిసెంబరు 24. గన్నవరం తాలూకాలోని వెంకటాపురం, చిత్తూరుజిల్లాలోని చిట్టత్తూరకలపల్లి, చీపురుపల్లి తాలూకాలోని గిరివారిపాలెం, భీమునిపట్నం తాలూకాలోని నారాయణరాజుపేట గ్రామాలలో జమీందారీ రద్దునుంచి రైత్వారీ రద్దుకు భూమిశిస్తు తగ్గిస్తూ యిదివరలో చేసిన వుత్తర్వులను ప్రభుత్వం రద్దుచేసింది.

కర్నూలు పట్టణ సరిహద్దులు

కర్నూలు, డిసెంబరు 24: మద్దికొడు, కల్లూరు, జోహరాపురం గ్రామాలు 1955 ఏప్రిల్ 1 నుంచి కర్నూలు మున్సిపాలిటీలో కలిపివేయబడగలవని ప్రభుత్వం ప్రకటించింది.

కర్నూలు లోకల్ బోర్డు జిల్లా అధీనంనుంచి యీ ప్రాంతాలు ఆకేదీ నుంచి మినహాయించబడగలవు.

నాటకాల బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

మదరాసు, డిశంబరు 24: మదరాసు కౌన్సిలులో యీ దినం నాటకాల ప్రదర్శనాలబిల్లు అసెంబ్లీ ఆమోదించిన రీతిని ఆమోదింపబడి సభ ఫిబ్రవరి 8 వ తేదీనాటికి వాయిదా వేయబడింది.

నర్సింగు వృత్తి ప్రాధాన్యత

అడ్వకేట్ జనరల్ అభిభాషణ

గుంటూరు, డిసెంబరు 24: గుంటూరు కోటరీ క్లబ్బు ఆధ్వర్యాన 'నర్సుల దినోత్సవం' యిద్దరు వైభవంగా జరిగింది. కోటరీక్లబ్బు అధ్యక్షులు శ్రీ పువ్వాడ వ్యుత్యంజయ రావుగారు అధ్యక్షతవహించారు. ఈ ఉత్సవం కుగ్గిరు ఆసుపత్రిలో జరిగింది. ఆంధ్ర అడ్వకేటు జనరల్ శ్రీ దువ్వూరి వర్మ రాజుగారు ప్రసంగించారు. కోటరీ క్లబ్బు ఆదర్శములకు, నర్సింగు వృత్తికిన్ని, ఎంతో అవినాభావ సంబంధమున్నదన్నారు. భారతరాజ్యాంగ చట్టములో వివిధ భాగ్యతులు, విధులు, ధర్మములను నెరవేర్చు స్త్రీలకు పురుషులకు సమానహక్కులు అవకాశములు యివ్వబడినవని అంగుమూలంగా దేశంలో ఎంతో పున్నతమైన ఉద్యోగానికైనా పురుషులతో పాటు స్త్రీలుకూడ అర్హులే నన్నారు.

మన దేశంలో నర్సింగు కేవలం ఆసుపత్రులలో ఒక అంగంగా మాత్రమే యున్నదని, విదేశాలలో నర్సుల కితర బాధ్యతలుకూడ గలవన్నారు. నర్సులకు వైద్యశాస్త్రములుకూడ బాగ తెలిసి వుండాలి అన్నారు. 'సేవ' అనే పదం అందరు వాడటం పరిపాటి అయిందని, అయితే యితరుల సుఖంకోసం తమ సుఖాన్ని త్యాగం చేయటమే సేవయొక్క పరమార్థమని అందువల్ల నర్సులు తమ విధ్యుక్త ధర్మం గా యెంచి నిష్కళంకతతో పవిత్రమైన పేరుతో తమ పదవుల నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఉత్సవానికి సుమారు 300 మంది నర్సులు హాజరయినారు. కోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శ్రీ హెచ్. బ్రుహైలరు, కోటరీ గవర్నరు శ్రీ జింపడ్ కోత్ వాలా, ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పుల్లారెడ్డిగారి వద్దనుండి వచ్చిన శుభ సందేశాలను శ్రీ ఉమామహేశ్వర రావుగారు చదివారు.

శ్రీ పి. యస్. టి. కాయిగారు నర్సులకృషిని ప్రశంసించారు. నర్సుల తరపున న్యూ డెర్బ్ధు గారు కృతజ్ఞత తెల్పారు. డా॥ విశల్ రావుగారు వందనములు సమర్పించారు.

భారతీయ జనసంఘం

న్యూఢిల్లీ, డిశంబరు 25: భారతీయ జనసంఘపు వార్షిక మహాసభ జోధ్పూర్ లో డిశంబరు 30 నుంచి జనవరి 1 దాకా పండిట్ ప్రేమనాథ్ డోగ్రా అధ్యక్షతన క్రింద జరుగుతుంది.

దేశము కాలము

...ఇనుపదారులలో

సరిగా కాలము గమనించుట అత్యావశ్యకము.

ప్రతి సంవత్సరము మన రైలు బండ్లు వేయి లక్షల టన్నుల సరకులను, దానికి పదింతలు ప్రయాణీకులను కొనిపోవుచున్నవి. ఈ ప్రాణముల కసాయములేకుండుట, దేశమందెల్ల వేలకొలది సంకేత కేబినులలో పనిచేయు మనుష్యులపై ఆధారపడియున్నది. సరిగాకాలము గమనించుట వారికి ప్రాణాధారము. రయిలుబండ్లు సరిగా బయలు దేరుట, చేరుట, వీటితో సంబంధపడిన రయిల్వే నిబ్బందులకు అతి ముఖ్యము. అది లేకున్న ప్రతి దినము నూర్ల కొలది ప్రాణములు అపాయ పాత్ర మగును. దేశకృత్య నిర్వాహకము, సరకులు, పనిసామానులు, అలశ్య పడుటవల్ల విలువలేని నష్టము పొందును.



స్విస్సు జివెల్డు-టీవర్ గడియారమే మీరు ఖర్చుచేయు డబ్బుకు ఉత్తమ విలువ నిచ్చునది

SWISS FEDERATION WATCH MANUFACTURERS

స్విట్జరులాండు గడియారము తయారించువారు

FHI - 10 - TEL.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 1, Thambu Chetty St., Madras.